ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కర్నూలు fb.com/vaartha

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

29-11-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 301 పేజీలు: 10+4 వెల: 6.50

ఇస్కాన్‌పై నిషేధానికి బంగ్లా హైకోర్టు తిరస్కృతి

అమెరికా ఉద్యోగుల్లో ఎలాన్ మస్క్ గుబులు

5లో

# బిసిల అభ్యున్నతే లక్ష్యం

## జ్యోతిరావు పూలేకు ఘనంగా నివాళులర్పించిన సిఎం చంద్రబాబు

## ఇసుక రవాణాలో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



**విజయవాడ, నవంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో బిసిల అభ్యున్నతికి పూర్తి స్థాయి కార్యచరణను చేపట్టినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. మహాత్మా జ్యోతీరావు పూలే స్ఫూర్తితో తమ ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది.మహాత్మాజ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఎక్స్‌వేదికగా ఆయన నివాళులు అర్పించారు. బలహీనవర్గాల అభ్యున్నతే లక్ష్యంగా సంక్షేమ పథకాల అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఎపి చరిత్రలో ఎన్నడూలేని విధంగా రూ.39వేలకోట్లు కేటాయింపు కేటాయించామన్నారు. విద్యతో పాటు స్వయం ఉపాధి పథకాలకు ప్రాధాన్యత పోటీ పరీక్షల్లో పాల్గొనే అభ్యర్థులకు ఉచిత శిక్షణలును ఇస్తున్నామన్నారు.

2014-19లో టిడిపి ప్రభుత్వం ఎంజెపి స్కూళ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసిందన్నారు. ఆ తరవాత వచ్చిన ప్రభుత్వం అన్నింటిని నిర్వీర్యం చేసిందన్నారు.తమ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావడంతో బిసిలకు మంచి రోజులు ప్రారంభమయ్యాయని తెలిపారు. అధికారంలోకి వచ్చిన 5 నెలలకాలంలోనే బిసిల సంక్షేమానికి ఎన్నో పథకాలను అమలు చేశారన్నారు. ఎపి చరిత్రలోనే ఎన్నడూ లేనివిధంగా ఇటీవల ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో రూ.39 వేల కోట్లను కేటాయించామన్నారు. గతప్రభుత్వం బిసిబిడ్డలకు బకాయిపడిన డైట్, కాస్మోటిక్ బిల్లులు చెల్లించామన్నారు. అసంపూర్తిగా నిలిచిపోయిన ఎంజెపి స్కూళ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయించి, పనులు ప్రారంభించామన్నారు. నూతనంగా ఎంజెపి స్కూళ్ల నిర్మాణాలకు నిధులు కూడా మంజూరు చేశారన్నారు. మెగా డిఎస్సీకి సిద్ధమవుతున్న బిసి అభ్యర్థుల కోసం బిసి స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో అన్ని జిల్లాలోనూ ఉచిత డిఎస్సీ కోచింగ్ సెంటర్లు ప్రారంభించామన్నారు. త్వరలో >>2



## ప్రియాంక గాంధీ వాద్రా అనునేను..

### లోక్‌సభలో ప్రమాణంచేసిన వయనాడ్ ఎంపి

**న్యూఢిల్లీ, నవంబరు 24:** గాంధీకుటుంబం నుంచి మూడో వ్యక్తిగా వాయనాడు ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా గురువారం లోక్ సభలో ప్రమాణం చేసారు. తొలిసారి ప్రత్యక్ష రాజకీయాల్లో అరంగేట్రంచేసిన ప్రియాంక తన సోదరుడు గతంలో సాధించిన మెజార్టీనిసైతం అధిగమించి వాయనాడు ఎంపిగా గెలిచారు. 4.11 లక్షల ఓట్ల మెజార్టీతో ఆమె తన సమీప సిపిఐ అభ్యర్థి సత్యన్‌మోకేరిపై గెలిచి వయనాడ్ ఎంపిగా తొలిసారి లోక్ >>2



## ప్రపంచ వ్యాప్తంగా 15 లక్షల మంది మృత్యువాత

### భారత్‌లో వాయు కాలుష్యం తీవ్రరూపం

### ది లాన్సెట్ జర్నల్ అధ్యయనంలో వెల్లడి

**న్యూఢిల్లీ, నవంబరు 28:** వాయు కాలుష్యం ప్రపంచానికి పెను ముప్పుగా పరిణమించింది. వేగంగా పుంజుకుంటున్న పారిశ్రామికీకరణతో పాటు కార్చిచ్చు కూడా గాలి కాలుష్యానికి కారణమవుతుందని అధికారులు హెచ్చరిస్తున్నారు. వందల ఎకరాల్లో అడవులు దహనం అవుతుండటంతోపాటు పంటవ్యర్థాలను తగులబెట్టడంతో గాలి నాణ్యత క్షీణిస్తుంది. దీనికారణంగా ఏటా 15 లక్షల మంది మృత్యువాత పడుతున్నట్లు తాజా అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలలోనే ఇది ఎక్కువగా జరుగుతున్నట్లు తెలుస్తోంది. ది లాన్సెట్ జర్నల్ చేసిన తాజా అధ్యయనంలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. అంతర్జాతీయ పరిశోధకులబృందం తెలిపిన వివరాల ప్రకారం అడవిలో చెలరేగే మంటలతో పాటు వ్యవసాయ భూమిలో >>2

# హోదా బాధ్యత కేంద్ర, రాష్ట్రాలదే

## దానిపై కోర్టు ద్వారా ఏమీ చేయలేం: హైకోర్టు

**విజయవాడ నవరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపికి ప్రత్యేక హోదా అంశం కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వ్యవహారమని ఆ నిర్ణయాన్ని ప్రభుత్వాలకే వదిలేయాలని రాష్ట్ర హైకోర్టు వ్యాఖ్యానించింది. ఫలానా విధంగా నిర్ణయాలుతీసుకోవాలని ప్రభుత్వాలను తామెలా ఆదేశించగలమని పిటిషనర్‌ను ప్రశ్నించింది. రాష్ట్రానికి ఏ నిర్ణయం ఉత్తమమే విషయాన్ని పాలకులకే వదిలేయాలని పేర్కొంది. ప్రత్యేక హోదా ఇవ్వకపోవడం వల్ల ఎవరికి నష్టం? ఇస్తే ఎవరు, ఎలా లాభపడతారో వివరిస్తూ అఫిడవిట్ వేయాలని పిటిషనరైన కెఎ పాల్‌ను ఆదేశించింది. విచారణను డిసెంబరు 11కు వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జి.నరేందర్ జస్టిస్ టిసిడి శేఖర్‌తో కూడిన ధర్మాసం బుధవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. ఎపికి ప్రత్యేక హోదా ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలి అని కోరుతూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కెఎ పాల్ హైకోర్టులో పిల్ వేసిన విషయం తెలిసిందే. బుధవారం విచారణలో పాల్ వాదనలు వినిపిస్తూ ఎపికి ప్రత్యే హోదా ఇస్తామని పార్లమెంట్ సాక్షిగా హామీ ఇచ్చారు. హోదా ఇస్తే పెట్టుబడులు వచ్చి ప్రజలకు ఉపాధి, ఉద్యోగాలు లభిస్తాయి. ప్రస్తుత సిఎం రాష్ట్రం లక్షల కోట్ల అప్పుల్లో ఉందని, ఖజానా ఖాళీ అయిందని పలుమార్లు ప్రకటనలు చేశారు. ఈ పిల్‌పై కౌంటర్ వేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హైకోర్టు ఆదేశించినా ఇప్పటికీ దాఖలు చేయలేదు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక హోదా కోరుకుంటుందా? కేంద్ర ప్రభుత్వం హోదా ఇవ్వడానికి సుముఖంగా ఉందా? లేదా? అనే విషయాలపై కౌంటర్ వేసేలా ఆదేశించండి అని కోరారు. ధర్మాసనం స్పందిస్తూ వ్యాజ్యాల్లో కౌంటర్ వేయాలా లేదా అనేది ప్రభుత్వాల విశేషాధికారం అని తెలిపింది. ప్రత్యేక హోదా విషయంలో రాతపూర్వక హామీ ఏమైనా ఉందా అని కేంద్ర ప్రభుత్వాన్ని ధర్మాసనం ప్రశ్నించింది. కేంద్ర ప్రభుత్వం తరపున డిప్యూటీ జనరల్ పసల పొన్నారావు స్పందిస్తూ రాతపూర్వక హామీ ఏమీ లేదన్నారు. కేవలం పార్లమెంట్‌లో ప్రకటన మాత్రమే చేశారన్నారు.

**ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో అగ్నిమాపక పరికరాల ఏర్పాటుపై కౌంటర్ వేయండి**

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో అగ్నిమాపక పరికరాల ఏర్పాటుపై పూర్తి వివరాలతో కౌంటర్ వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం బుధవారం ఈ ఉత్తర్వులు జారీచేసింది. విద్యాసంస్థల్లో అగ్నిమాపక పరికరాలు ఏర్పాటు చేసేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ హెల్ప్ ది పీపుల్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ అఖిల గురుతేజ పిల్ దాఖలు చేశారు.



గురువారం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఫిర్యాదు పత్రం అందజేచేస్తున్న షర్మిల

## 'సోలార్ డీల్'లో జగన్‌కు 1750 కోట్ల లంచం

### పిసిసి చీఫ్ షర్మిల ఆరోపణ

### గవర్నర్‌కు ఫిర్యాదు పత్రం అందజేత

**విజయవాడ నవంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అదానీ రాష్ట్రంగా మార్చారని, సంతకం చేసి ఖాళీ చెక్కు ఇచ్చినట్లు అదానీకి దోచిపెట్టే యత్నం చేశారని ఎపిసిసి అధ్యక్షురాలు షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క సోలార్ పవర్ డీల్‌లోనే జగన్‌కు రూ.1750 కోట్ల లంచం వెళ్లిందని, వేల కోట్ల విలువైన గంగవరం పోర్టులో 10% ప్రభుత్వ వాటాను రూ.640కోట్లకే అమ్మేశారు. ఇందులో ఎంత అవినీతి ఉందోనని అనుమానం వ్యక్తం చేశారు. ఈ అవినీతిపై ఎపి గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌కు ఫిర్యాదు చేసామన్నారు. తాము, కాంగ్రెస్‌నేతలతో కలిసి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను >>2

రాజ్యసభ రేసులో నాగబాబు, టిడిపి నుంచి పలువురు ప్రముఖులు 2లో



గురువారం గొండు మురళి ఇంటిలో సోదాలు జరుపుతున్న దృశ్యం

## ఎసిబి వలలో భారీ తిమింగలం

### మాజీ డిప్యూటీ సిఎం కృష్ణదాస్ పిఎ ఇంటిలో అధికారుల సోదాలు

### ఆదాయానికి మించిన ఆస్తులు రూ.50కోట్లు పైనే

**కోటబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా), నవంబర్ 28 ప్రభాతవార్త:** మాజీ డిప్యూటీ సిఎం ధర్మాన కృష్ణదాస్ పిఎ అయిన శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం దంత గ్రామానికి చెందిన గొండు మురళి ఇంటిలో గురువారం ఎసిబి అదికారులు ఆకస్మికంగా సోదాలు నిర్వహించారు. ఎసిబి డిజి అతుల్‌సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు ఎసిబి ఎస్పీ రజని పర్యవేక్షణలో ఎసిబి డిఎస్పీ డిబిఎస్ఎస్ రమణమూర్తి, సీఐ భాస్కరరావు నేతృత్వంలో ఉదయం 7 గంటలకే అధికారులు దంత గ్రామానికి చేరుకున్నారు. అయితే దంతతోపాటు జలుమూరు మండలం లింగనాయుడుపేట, బుడితి, శ్రీకాకుళం, విశాఖ >>2

# యధేచ్ఛగా రాజ్యాంగ ఉల్లంఘన

## రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన సాగుతోంది

## అదానీతో నాకు సంబంధం ఉందనడం దారుణం

## పరువునష్టం దావా వేస్తా: మాజీ సిఎం జగన్



**విజయవాడ,నవంబరు 28, ప్రభాతవార్త ప్రతినిధి:** వైయస్సార్సీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంపై పలు ఆరోపణలు చేసారు. అమలు కాని పథకాలు. సెకీతో ప్రభుత్వ ఒప్పందంపై చేస్తున్న ఆరోపణలు, విమర్శలకు వైయస్ జగన్ తీవ్రస్థాయిలో బదులు ఇచ్చారు.కూటమి ప్రభుత్వం యథేచ్ఛగా రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతుందన్నారు. సూపర్‌సిక్స్, సూపర్‌సెవెన్ లేదు. యథేచ్ఛగా రాజ్యాంగ ఉల్లంఘన. రెడ్‌బుక్ పాలన కొనసాగుతోంది. ప్రతి చోటా దోపిడి. ఒక మాఫియా సామ్రాజ్యం. పైస్థాయి నుంచి కింది వరకు ఎక్కడిక్కడ కమిషన్లు. దోపిడి. ఈరోజు మళ్లీ జన్మభూమి కమిటీలు వచ్చాయి. పథకాల కోత మొదలైంది. ఏ పని కావాలన్నా టిడిపి నాయకుల ఇళ్లు తిరగాల్సిందే. విద్యా రంగంలో బదులు పూర్తిగా మార్చాం.ప్రైవేటుకు ధీటుగా వాటిని అభివృద్ధి చేశాం. తమ హయంలో 2021 డిసెంబర్ 1 వ తేదిన సేకీ, ఏపీ ప్రభుత్వం మధ్య విద్యుత్ కొనుగోలు ఒప్పందం జరిగింది. విద్యుత్ కొనుగోళ్లలోభాగంగా గతంలో చంద్రబాబుప్రభుత్వం యూనిట్ రూ. 6.49 చొప్పున 2014లో ఒప్పందం చేసుకున్నారు. చంద్రబాబు విద్యుత్ కొనుగోలు సగటు ధర రూ. 5.4 కాగా వైఎస్సార్ సిపి ప్రభుత్వం కేవలం రూ. 2.49కే యూనిట్ విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకుంది. కొన్ని మీడియా సంస్థలు తెలుగుదేశం >>7

## జార్ఖండ్ సిఎంగా సోరెన్ ప్రమాణం



### అట్టహాసంగా జరిగినసభకు ఖర్గే, రాహుల్, మమత సహా పలువురు 'ఇండి' కూటమి నేతలు హాజరు

**రాంచి, నవంబరు 28:** జార్ఖండ్ 14వ ముఖ్యమంత్రిగా నాలుగోసారి హేమంత్ సోరెన్ గురువారం ప్రమాణంచేసారు. రాష్ట్రగవర్నర్ సంతోష్ గాంగ్వార్ ముఖ్యమంత్రిగా సోరెన్‌చేత ప్రమాణం చేయించారు. రాంచిలోని మొరాబాది గ్రౌండ్‌లో అట్టహాసంగా జరిగిన ఈకార్యక్రమంలో ఇండియా కూటమి నేత లందరూ హాజరయ్యారు. ప్రమాణ స్వీకారానికి ముందు జార్ఖండ్‌ముక్తి మోర్చా >>2

## ఆర్జీవి ముందస్తు బెయిలుపై విచారణ డిసెంబరు 1కి వాయిదా



**విజయవాడ, నవంబరు28, ప్రభాత వార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌పై సామాజిక మాధ్యమాలలో అనుచిత, అసభ్యకర పోస్టర్లు పోస్ట్ చేసిన వ్యవహారంలో ఇకపై ఎలాంటి కేసులు నమోదు చేయకుండా ఆదేశించాలని కోరుతూ రాంగోపాల్ వర్మ దాఖలుచేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. తదుపరి విచారణను హైకోర్ట్ సోమవారానికి వాయిదా వేసింది. ఈ కేసులో అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపిస్తారని, విచారణను వాయిదా వేయాలని ప్రభుత్వ న్యాయవాది కోరారు. అభ్యర్థనను అంగీకరించిన న్యాయమూర్తి విచారణ సోమవారానికి వాయిదా వేశారు. ఒకే అంశంపై పలుచోట్ల కేసులు పెడుతున్నారంటూ ఆర్జీవీ తరఫు న్యాయవాదుల వాదనలు వినిపించారు. అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నెల రోజుల క్రితం ప్రకాశం జిల్లా మద్దిపాడు పోలీసు స్టేషన్‌లో ఆర్జీవీపై కేసు నమోదైంది. ఆ కేసుకు సంబంధించి విచారణకు హాజరు కావాలంటూ ఒంగోలు గ్రామీణ పోలీసులు తొలుత హైదరాబాద్‌లోని ఆర్జీవీ కార్యాలయంలో నోటీసులు అందజేశారు. ఆ తరువాత ఈ నెల 19వ తేదీన ఒంగోలు గ్రామీణ సీఐ శ్రీకాంత్‌బాబు ఎదుట విచారణకు హాజరు కావాల్సి ఉండగా హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు >>7

# కోర్టు తీర్పు వచ్చినా అమలు చేయరా?



- చేయని తప్పునకు శిక్షలెందుకు!
- ప్రతిపక్షంలో ఉండగా ఇచ్చిన హామీ నిలబెట్టుకోండి
- గ్రూప్-1 నోటిఫికేషన్‌లో అవకతవకలపై కోర్టుకు వెళ్లిన బాధితులు
- ఎంపికైనవారు ప్రభుత్వంలో ఉంటూ అన్యాయం చేస్తున్నారు: బాధితులు

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో 2018లో జారీ చేసిన గ్రూప్-1 నోటిఫికేషన్‌పై వివాదాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. 167 పోస్టుల కోసం జారీ చేసిన గ్రూప్-1 నోటిఫికేషన్‌లో అవకతవకలు చోటు చేసుకోవడంతో బాధితులు కోర్టును ఆశ్రయించాల్సి వచ్చింది. కోర్టులో బాధితులకి అనుకూలంగా తీర్పు వచ్చినప్పటికీ 8 నెలలుగా కోర్టు తీర్పు అమలుకు నోచుకోవడం లేదు. నియామకాల్లో జరిగిన అవకతవకల మూలంగా నష్టపోయిన బాధితులు గత 28 నెలలుగా తమకు న్యాయం జరుగుతుందని ఎదురు చూస్తున్నారు. ప్రస్తుత సిఎం నారా చంద్రబాబు నాయుడు గ్రూప్-1 నియామకాలపై హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ హర్షంప్రకటించి.. మెయిన్స్ పరీక్షలను రద్దు చేసి తిరిగి తాము నిర్వహిస్తామని పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ కూడా చేశారని.. కానీ చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చి 6 నెలలు పూర్తవుతున్న ఇప్పటి వరకు తమకు న్యాయం చేయడం కోసం చర్యలు తీసుకోలేదని.. ప్రతిపక్షంలో ఉండగా ఇచ్చిన హామీని.. అలాగే అధికారంలోకి వచ్చిన తరువాతకూడా సాక్షాత్తు అసెంబ్లీలో సైతం గ్రూప్-1 మెయిన్స్ రీ-ఎగ్జామ్‌పై టిడిపి సభ్యులే ప్రశ్నించగా.. గ్రూప్-1 అక్రమాలపై కమిటీ వేస్తామని ఆగస్టు నాటికి నివేదికను కోరుతామని.. కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని మంత్రి సభలో ప్రకటించారు. కానీ ఇప్పటి వరకు కమిటీ సభ్యులనే ప్రకటించలేదు. కాబట్టి ప్రభుత్వం వెంటనే గ్రూప్-1 >>2



వయనాడ్ నుంచి గెలిచి లోక్‌సభలో మొదటిసారి అడుగుపెట్టిన ప్రియాంక గాంధి తన అన్న రాహుల్‌తో కలిసి వెలుపలికి వస్తున్న దృశ్యం

# బిసిల అభ్యున్నతే లక్ష్యం

>> ఆన్ లైన్ లోనూ ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. సివిల్ సర్వీస్ పరీక్షలకు సిద్ధమయ్యే బిసి అభ్యర్థుల కోసం త్వరలో శిక్షణ తరగతులు ప్రారంభించబోతున్నామన్నారు. బిసి యువ తను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఎంఎస్ఎంఇ, ఏపీ ఖాదీ గ్రామీణ బోర్డు ద్వారా యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీంతో పాటు బిసి కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి కోసం సబ్సిడీ రుణాలు కూడా అందించనున్నట్లు తెలిపారు. బిసి అభ్యున్నతి కోసం ఒక వైపు విద్యకు, మరోవైపు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేవారికి శిక్షణ, ఇంకో వైపు ఆర్థిక చేయూత కలిగేలా స్వయం ఉపాధి పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఇటీవల ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో వెనుకబడిన తరగతుల వారికి రూ.39 వేల కోట్లపైగా నిధులు కేటాయించడమే ఇందుకు ఉదాహరణ అని, ఎన్డీఏ ప్రభుత్వం రాకతో బీసీలకు మంచిరోజులు వచ్చాయని వెల్లడించారు. దేశం గర్వించదగ్గ సంఘ సంస్కర్తల్లో మహాత్మా జ్యోతిరావు పూలే ముందు వరుసలో ఉంటారన్నారు. అణగారిన వర్గాలు, స్త్రీల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. మహారాష్ట్రలోని పూణేలో జన్మించిన జ్యోతిరావు పూలే అంటరాని తనం, కుల వ్యవస్థ నిర్మూలనతో మహిళోద్ధరణకు చివరి వరకూ రాజీలేని పోరాటం చేసిన మహనీయుడన్నారు. ఆయన స్ఫూర్తితోనే అన్న ఎన్టీఆర్...టీడీపీని స్థాపించి బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వాములు చేశారన్నారు. బీసీలకు రాజకీయంగా, సామాజికంగా గుర్తింపు తీసుకొచ్చారన్నారు. బీసీలు ఆర్థికంగా బలపేతమయ్యేలా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల వారిని జగన్ తీవ్రంగా, అన్ని రకాలుగా అణగదొక్కా రన్నారు.. బీసీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారిపట్టించడమే కాకుండా బీసీ బిడ్డల చదువుకు విఘాతం కలిగేలా నిర్ణయాలు తీసుకున్నారన్నారు. రాష్ట్రంలో ఇసుక తవ్వకాలు, రవాణాపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు కీలక సూచనలు జారీ చేశారు. ఎక్స్‌వేదికగా ఆయన తన పోస్టులో తెలిపిన వివరాలను అనుసరించి రాష్ట్రంలో ఇసుక తవ్వకాలు, రవాణాపై గనులశాఖ అధికారులు కఠినంగా వ్యవహరించాలి. ఇసుక రవాణాలో నిబంధనలను ఉల్లంఘించే వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదే శించారు. ఇసుక రీచ్‌లలో వినియోగదారుల నుంచి ప్రభుత్వం నిర్దేశించిన తవ్వకాల ఖర్చు మాత్రమే తీసుకోవాలి. దానికి అదనంగా ఎటువంటి వసూళ్లు ఉండకూడదని పునరుద్ఘాటించారు. ఇసుక తవ్వకాలు, రవాణాను అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఇసుక దొరకడం లేదన్న మాట ఎవరి నోటా వినిపించకూడదని సీఎం స్పష్టం చేశారు. రీచ్ నుంచి ఇసుక తీసుకెళ్లిన ప్రతి వినియోగదారుడితో మాట్లాడి వారి అభిప్రాయాలను తీసుకోవాలని ఆదేశించారు. ఇందు కోసం వినియోగ దారులకు ఫోన్లు చేసే ఐవీఆర్ఎస్ రియల్ టైమ్ గవర్నెన్స్ సిస్టమ్ (ఆర్టీజీఎస్) తో అనుసంధానించాలని చంద్రబాబు ఆదేశించారు. ఇసుకకు పెరుగుతున్న డిమాండ్ కు అనుగుణంగా మరిన్ని రీచ్‌లు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. మాన్యువల్, సెమీ మెకనైజ్డ్‌గా తవ్వకాలకు అవసరమైన అనుమతులు అన్నీ తీసుకోవాలన్నారు. ఇసుక రవాణా ఖర్చులు మరింత తగ్గించేలా చూడాలని సూచించారు. రవాణా ఖర్చు తగ్గించేందుకు ఏమి చేయాలో సమీక్షించి తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. వ్యక్తిగత వినియోగానికి ఇసుక అవసరమైన వారికి ఎటువంటి ఆంక్షలు, జాప్యం లేకుండా ఇసుక లభించేలా చూడాలన్నారు. పొరుగు రాష్ట్రాలకు ఇసుక అక్రమంగా తరలించకుండా అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టుల వద్ద నిఘా కోసం తగిన సిబ్బందిని నియమించాలని ఆదేశించారు.



గురువారం న్యూఢిల్లీలో పార్టీ నేత సిసోఓడియాతో కలిసి మీడియాతో మాట్లాడుతున్న ఆప్ అధినేత కేజ్రీవాల్

# రాజ్యసభ రేసులో నాగబాబు, టిడిపి నుంచి పలువురు ప్రముఖులు



**విజయవాడ,నవంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ నుంచి ఖాళీగా ఉన్న మూడు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ మూడు సీట్లు కూటమికుంచి ఎవ్వరు పోటీలో ఉంటారనే అంశంపై స్పష్టత రావాల్సి ఉంది. ఏపీలో అధికారంలో ఉన్న టీడీపీకి రాజ్యసభలో ప్రస్తుతం ప్రాతినిధ్యం లేదు. ముగ్గురు వైఎస్సార్సీపీ ఎంపీలు మోపిదేవి వెంకట రమణ, బీదమస్తాన్‌రావు, ఆర్.కృష్ణయ్య రాజీనామాతో రాజ్యసభలో మూడు స్థానాలు ఖాళీ అయ్యాయి. ఈ క్రమంలో ఖాళీగా ఉన్న 3 రాజ్యసభ స్థానాలకు డిసెంబర్ 20వ తేదీన ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఏపీ సహా 4 రాష్ట్రాల్లో రాజ్యసభ ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదలైంది. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 3 రాజ్యసభ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. రాజ్యసభ ఉపఎన్నికలకు డిసెంబరు 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్ల స్వీకరణకు డిసెంబర్ 10వ తేదీ తుదిగడువుగా ఎలక్షన్ కమిషన్ నిర్దేశించింది. డిసెంబర్ 11న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబర్ 13 తుదిగడువుగా తెలిపారు. డిసెంబర్ 20వ తేదీన ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని ఎన్నికల సంఘం షెడ్యూల్‌లో పేర్కొంది. అదేరోజు ఓట్లను లెక్కిస్తారు. ప్రస్తుతం కూటమిగా ఉన్న టీడీపీ, బీజేపీ, జనసేన రాజ్యసభ సభ్యుల విషయంలో పంపకాలు ఏ విధంగా జరుగుతాయని రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. శాసనసభ, లోక్‌సభలో అధిక బలం ఉన్న టీడీపీకి, అలాగే మిత్రపక్షమైన జనసేనకి రాజ్యసభలో ప్రాతినిధ్యం లేదు. దీంతో ఈ ఉప ఎన్నికల్లో రాజ్యసభలో మరోసారి అడుగు పెట్టాలని టీడీపీ, మొదటి సారి ఎంట్రీ ఇవ్వాలని జనసేన ఆలోచన చేస్తుంది. బీజేపీ కూడా ఏపి నుంచి ఒకర్ని పెద్దల సభకు పంపించాలని అనుకుంటుందని సమాచారం. 3 రాజ్యసభ స్థానాల్లో 2 టీడీపీకి, ఒకటి జనసేనకు ఇస్తారా లేక మూడు పార్టీలు ఒక్కొక్క సీటును పంచుకుంటారా అని అంశంపై అస్పష్టత ఉంది.. ఈ పరిణామాల నడుమ ఎన్డీయే నుంచి ఆశావహులు పోటీ పడుతున్నారు. వైఎస్సార్సీపీకి కేవలం 11 మంది ఎమ్మెల్యేలు ఉండటం వల్ల ఈ ఎన్నికల్లో పోటీ చేసే ఆలోచనలో లేనట్లు తెలుస్తోంది. టిడిపి నుంచి ఆశావహుల జాబితా చాలా పెద్దదే ఉంది. ఈ జాబితాలో వైఎస్సార్సీపీ రాజ్యసభ ఎంపీకి, ఆ పార్టీకి రాజీనామా చేసిన బీద మస్తాన్‌రావు టీడీపీలో చేశారు. ఒక స్థానం ఆయనకు కన్ఫామ్ చేసినట్లు సమాచారం. టిడిపి నుంచి కిలారు రాజేష్, సానా సతీష్, టీడీ జనార్దన్, దేవినేని ఉమా, వంగవీటి రాధా, భాష్యం రామకృష్ణ, గల్లా జయదేవ్, కంభంపాటి రామ్మోహన్, కనకమేడల రవీంద్ర కుమార్, రెడ్డప్పగారి శ్రీనివాస్ రెడ్డి, వర్ల రామయ్య, అశోక్ గజపతిరాజు, యనమల రామకృష్ణుడు ఇలా చాలా మంది నేతలు పోటీలో ఉన్నారు. జనసేన నుంచి పవన్ కల్యాణ్ అన్న నాగబాబు, లింగమనేని రమేష్ పరిశీలనలో ఉన్నట్లు సమాచారం.

**వంగవీటి రాధాకు భంగపాటు తప్పదా?:**

జనసేన నుంచి నాగబాబు ఒకే అంటున్నారు.అదే జరిగితే కుల ప్రాతిపదికన టిడిపి నుంచి రేసులో ఉన్న సానా సతీష్, వంగవీటి రాధ సీటు దక్కకపోవచ్చు! జనసేన పిఎసి, కార్పొరేషన్ చైర్మన్ కూడా కాపుకే ఇచ్చారు. ఈ కోణంలో అన్నీ ఒకే సామాజిక వర్గం ఇబ్బంది అనుకుంటే లింగమనేని రమేష్‌కి ఇచ్చి, నాగబాబుకి తరువాత వచ్చే ఫుల్ టైమ్ రాజ్యసభ ఇచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం రాజ్యసభ సభ్యుడికి 20 నెలలు పదవి మాత్రమే. మూడింటిలో ఒకటి బీదా మస్తాన్‌కి రెన్యువల్ కన్ఫామ్ అయినట్లు సమాచారం. మిగిలిన రెండులో ఒకటి జనసేన ఒకటి టిడిపి లేక ఒకటి బిజెపి ఇంకోటి టిడిపి తేలాల్సి ఉంది. ఒకవేళ జనసేన, బిజెపి చెరొకటి తీసుకుంటే టిడిపి నుంచి ఇక బీదా మస్తాన్ ఒక్కరే.

# ఎసిబి వలలో భారీ తిమింగలం

>> పట్నంలలో ఏక కాలంలో ఈ సోదాలు నిర్వహించారు. అయితే మొత్తం ఐదు చోట్ల మురళికి సంబంధించిన ఇంటిలో నిర్వహించిన సోదాలలో 43 రకాల ఆదాయానికి మించి ఆస్తులను గుర్తించామని 2019 నుంచి 2022 సంవత్సరాల మధ్యలో మురళీ సంపాదించింది 35 ఎకరాల భూమి, ఐదు ఇళ్లు, రెండు కార్లు, 400 గ్రాముల బంగారం, సుమారు 30 కేజీల వెండితో పాటు విలువైన డాక్యుమెంట్లు, మరికొన్ని రకాల ఆస్తి పత్రాలను గుర్తించడం జరిగిందని అధికారులు వెల్లడించారు. దీని విలువ రూ.50 కోట్లు పైనే ఉంటుందని అంచనా వేశామని అయితే ఇంకా సోదాలు కొనసాగుతున్నాయని బ్యాంకు పత్రాలు, బ్యాంక్ లాకర్‌లలో దాచి పెట్టిన బంగారాన్ని ఇంకా స్వాధీనం చేసుకోవల్సి ఉందని వారు వెల్లడించారు. కాగా మురళి సొంత గ్రామం జలుమూరు మండలం లింగనాయుడుపేట గ్రామం కాగా గత కొన్నేళ్ల క్రితం తన అత్తవారు ఊరు అయిన దంత గ్రామంలో ఆయన స్థిరపడ్డారు. ఈయన గతంలో బుడితి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నిషియన్‌గా పని చేస్తూ వైసీపీ ప్రభుత్వంలో మాజీ మంత్రి, మాజీ డిప్యూటీ సిఎం ధర్మాన కృష్ణదాస్‌కు ప్రభుత్వ పిఎగా కొనసాగారు. అయితే గత కొంతంగా మురళిపై అవినీతి ఆరోపణలు తరచూ వస్తుండేవి. అయితే అప్పటి ప్రభుత్వం గొడుగు నీడలో మురళి వాటన్నింటిని తోసిపుచ్చి నెట్టుకొచ్చారు. ఇదిలా ఉండగా ఇంకా దర్యాప్తు కొనసాగుతుండడంలో ఇంకా మరెన్ని వివరాలు తెలియాల్సి ఉందని వారు తెలిపారు.

# 1750 కోట్ల లంచం

>> కలిసి సౌర విద్యుత్తు కొనుగోళ్లలో అదానీతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని కోరారు. జగన్ అవినీతిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. పోర్టులు 30 ఏళ్ల తర్వాత ప్రభుత్వానికి రావాలని రాజశేఖరరెడ్డి కోరుకుంటే ఆ వీలే లేకుండా జగన్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ముడుపులు తీసుకున్నారనడానికి, అదానీతో నేరుగా లంచాల గురించి మాట్లాడారు అనడానికి ఆధారాలు ఉన్నాయన్నారు. లంచాల కోసమే జగన్ ఈ ఒప్పందాలపై సంతకాలు పెట్టారని, అవినీతిపరుడు కాకపోతే ఆయన బిడ్డలపై ప్రమాణం చేయాలని డిమాండు చేశారు. అదానీ, జగన్ అంతర్జాతీయ స్థాయిలో దేశ పరువు తీశారని ఆవేదన వ్యక్తం చేశారు అదానీ, మోడీకి సిఎం చంద్రబాబు భయపడుతున్నారని అందుకే ఒక్క చర్య కూడా తీసుకోవడం లేదని విమర్శించారు. అదానీతో ఒప్పందం అక్రమం కాదా? అని ప్రశ్నించారు. అదానీ అవినీతిపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండు చేస్తోం దన్నారు. సెకితో ఒప్పందంలో అదానీఉన్నారనే ఎవరూ నోరుమెదపడంలేదని షర్మిల వ్యాఖ్యానించారు.

# ప్రియాంక గాంధీ వాద్రా అనునేను..

>> సభలోకి అడుగుపెట్టారు. లోక్‌సభ ఖాళీ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో గెలిచిన ఎంపిలచేత స్పీకర్ఓం బిర్లా గురువారం ప్రమాణం చేయించారు. కేరళ సాంప్రదాయబద్ధం అయిన ధవళవర్ణంతెల్ల చీరెను ధరించి ప్రియాక ప్రమాణంచేసారు. ప్రమాణం చేస్తున్న సమయంలో ఒకచేత్తో రాజ్యాంగం పుస్తకాన్ని చేతపట్టుకుని మరీ ప్రమాణ పత్రం చదివారు. అనంతరం స్పీకర్‌కు నమస్కరించి లోక్‌సభ సెక్రటరీ జనరల్‌వద్దకువెళ్లి ప్రమాణపత్రంపై సంతకంచేసి కాపీతీసుకుని తన సీటువద్దకువెళ్లారు. వెళుతూనే అక్కడ ఉన్న పెద్దలందరి అభినందనలకు ప్రతినమస్కారంచేస్తూ తన సీటువద్దకు వెళ్లారు. అలాగే మహారాష్ట్ర నాందేడ్ స్థానంలో గెలిచిన కాంగ్రెస్ ఎంపి రవీంద్రచావన్‌చేత కూడా స్పీకర్ ప్రమాణం చేయించారు. ఆయన మరాఠిలో భగవంతునిపేరిట ప్రమాణంచేసారు. తన తండ్రి వసంతరావు చవాన్ మృతితో ఏర్పడిన ఖాళీని రవీంద్ర చవాన్ భర్తీచేసారు. కాగా ప్రియాంక ప్రత్యక్షరాజకీయాల్లోకి 2019లో వచ్చినప్పటికీ చట్టసభలకుపోటీచేయలేదు. కాంగ్రెస్ పార్టీప్రధాన కార్యదర్శిగా నియమితులయిన ఐదేళ్ల తర్వాత ప్రియాంక ప్రజలప్రతినిధిగా లోక్‌సభలోప్రవేశించారు. పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో ప్రియాంక వయనాడ్ ఎంపిగా ఎన్నికయ్యారు. మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన ఓటమి నుంచి తేరుకోలేని కాంగ్రెస్‌కు ప్రియాంక విజయం కొంత ధీమా ఇచ్చింది. ఇపుడు గాంధీకుటుంబంలో క్రియాశీలకంగా ఉన్న ఈ ముగ్గురు ఆధ్వర్యంలో పార్టీ మళ్లీట్రాక్‌పైకి వస్తుందని అందరూ విశ్వసిస్తున్నారు. తననాయనమ్మ ఇందిరాగాంధీని పోలికలు అచ్చుగుద్దినట్లు ఉన్న ప్రియాంక పార్టీ విజయంకోసం నిరంతరం పనిచేస్తూనే ఉన్నారు. తన తల్లి, సోదరుడు రాహుల్‌లకోసం ఎన్నికల్లో విస్తృత ప్రచారంచేసారు. అంతకుముందురోజే వయనాడ్ ఎన్నికల అధికారులు ఆమెకు ఎంపిగా ఎన్నికైన ధృవపత్రం అందచేసారు.

# సోరెన్ ప్రమాణం

>> వ్యవస్థాపకుడు మాజీ సిఎం తన తండ్రి అయిన శిబుసోరెన్ ఆశీస్సులు తీసుకున్నారు. బర్హెయిత్‌స్థానంనుంచి తన సమీప ప్రత్యర్థి గామ్లియేల్ హెంబ్రోమ్‌పై 39,791 ఓట్ల మెజారిటతో ఆయన గెలిచిన సంగతి తెలిసిందే. ఇటీవల రెండు విడతలుగా ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో జెఎంఎం కూటమి భారీ విజయం సాధించింది. 81 స్థానాలున్న అసెంబ్లీలో 56 స్థానాలను గెలుచుకుని ప్రభుత్వం ఏర్పాటుచేసింది. బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమి 24 నియోజకవర్గాల్లో మాత్రమే విజయం సాధించింది. ఇదిలా ఉంటే గురువారం కేవలం హేమంత్‌సోరెన్ ఒక్కరే ప్రమాణంచేసారు. అసెంబ్లీలో బల నిరూపణ తర్వాత కేబినెట్‌కూర్పు ఉంటుందని వెల్లడి అయింది. ఆవిధంగా గాంగ్వార్ సీఎం సోరెన్‌తో ప్రమాణంచేయించి వెళ్లిపోయారు. కాగా ఈ కార్యక్రమానికి ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఇండియాకూటమి నాయకుడు రాహుల్ గాంధీ, పశ్చిమబెంగాల్‌సీఎం మమతా బెనర్జీ, మాజీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్ ఆయనసతీమణి సునీతా కేజ్రీవాల్, పంజాబ్‌సీఎం భగవంత్‌మాన్, ఆర్జేడి అధినేత తేజస్వియాదవ్, సమాజ్‌వాది అధ్యక్షుడు అఖిలేష్‌యాదవ్, సోరెన్ సతీమణి కల్పనా సోరెన్‌ఇతర ఇండియాకూటమి నాయకు లందరూ హాజరయ్యారు.

# 15 లక్షల మంది మృత్యువాత

>> పంట కోతలను తగులబెట్టడంతో గాలి కాలుష్యం ఎక్కువగా సంభవిస్తుంది. ఈ వాయు కాలుష్యం కారణంతో ప్రపంచవ్యాప్తంగా ఏటా 15 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. 2000, 2019 మధ్య ఈ కార్చిచ్చు గాలి కాలుష్యంతో ఏటా 4,50,000 మంది గుండెజబ్బులతో, శ్వాస సంబంధిత సమస్యలతో మరో 2,20,000 మంది మృత్యువాతపడ్డారు. అయితే ఈ మరణాల్లో 90 శాతం పేద, మధ్యతరహా ఆదాయంఉండే దేశాల్లోనే చోటుచేసుకుంటున్నాయి. ఒక్క ఆఫ్రికాలోనే 40 శాతం మరణాలు నమోద య్యాయి. చైనా, కాంగో, భారత్, ఇండోనేషియా, నైజీరియాలలో అత్యధిక మరణాలు సంభవించిన దేశాలు. రానున్న రోజుల్లో ఈ మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# కోర్టు తీర్పు వచ్చినా అమలు చేయరా?

>> నియామకాల కోసం రీ-మెయిన్స్‌ను నిర్వహించాలని 2018 గ్రూప్-1 పరీక్ష అవకతవక బాధితులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. తాము చేయని తప్పుకు ఎందుకు శిక్ష అనుభవించాలని నిరుద్యోగులు ప్రశ్నిస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అక్రమాల మూలంగా ప్రతిభ ఉన్న ఎంతో మంది నిరుద్యోగులం నష్టపోతున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమాలు, అవకతవకల మూలంగా లబ్ధి పొందిన అభ్యర్థులు గత 28 నెలలుగా దర్జాగా ప్రభుత్వ ఉద్యోగాల్లో కొనసాగుతున్నారని ఆవేదన వ్యక్త పరుస్తున్నారు. పైగా వారిలో కొందరు .. కొందరు మంత్రుల దగ్గర ఓఎస్‌డీలుగా కూడా కొనసాగుతున్నారని బాధితులు చెబుతున్నారు. మంత్రుల దగ్గర ఓఎస్‌డీలుగా ఉంటున్నవారు.. తాము ప్రతిభ మూలంగానే గ్రూప్-1కి ఎంపిక అయ్యాయమని.. ఎటువంటి అవకతవకలు జరగలేదని.. వారి ఉద్యోగాలను కాపాడుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంపికైన వారిలో ఐఐటీల్లో చదివిన వారు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల నుంచి వచ్చిన వారు ఉన్నారని.. కానీ కేవలం ప్రభుత్వ ఉద్యోగాల కోసమే ఎదురుచూస్తూ.. కోచింగ్ తీసుకుని మరీ సిద్ధమైనట్టు బాధితులు చెబుతున్నారు. ప్రతిపక్షంలో ఉండగా తమకు న్యాయం చేస్తామని చెప్పిన ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేరుగా జోక్యం చేసుకొని మెయిన్స్ పరీక్షలను తిరిగి నిర్వహించేలాగా చూడాలని కోరుతున్నారు. ప్రక్రియ మొత్తం సవ్యంగా జరిగితే మొదటి సారి నిర్వహించిన ఎవల్యుయేషన్‌లో అర్హత సాధించిన వారిలో రెండోసారి ఎవల్యుయేషన్ చేసినప్పుడు 202 మంది అభ్యర్థులు ఎలా మారిపోయారని బాధితులు ప్రశ్నిస్తున్నారు. అందుకే ప్రభుత్వం వెంటనే మెయిన్స్ పరీక్షలను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**గ్రూప్-1 నోటిఫికేషన్ జరిగిన తీరు..**

రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో 169 గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం 2018 డిసెంబర్ 31న నోటిఫికేషన్ నంబర్ 27-2018ను ఎపిపిఎస్సీ జారీ చేసింది. తరువాత పోస్టులను 167కి కుదించారు. గ్రూప్-1 పోస్టుల కోసం రాష్ట్రంలో 1,14,473 మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. వారికి మే 26, 2019లో ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించగా దరఖాస్తు చేసుకున్న వారిలో 59,205 మంది పరీక్షకి హాజరయ్యారు. నవంబర్ 1, 2019లో ప్రిలిమ్స్ ఫలితాలను ప్రకటించగా.. 8351 మంది మెయిన్స్‌కి అర్హత సాధించినట్టు ఎపిపిఎస్సీ ప్రకటించింది. కీలో తప్పులను ఉన్నాయని అభ్యర్థులు కోర్టుకి వెళ్లడంతో మొదట అర్హత సాధించిన వారితోపాటు మరో 1327 మందికి అవకాశం కల్పించారు. దీంతో మెయిన్స్‌కి 9678 మంది అర్హత సాధించారు. వారిలో మెయిన్స్ పరీక్షలకి 6807 మంది హాజరయ్యారు. వారికి డిజిటల్ ఎవల్యూషన్ నిర్వహించి ఓరల్ ఇంటర్వ్యూలకి 326 మంది ఎంపికైనట్టు ఏప్రిల్ 28, 2021న ఎపిపిఎస్సీ ప్రకటించింది. వారికి జూన్ 17 నుంచి జులై 9 వరకు ఇంటర్వ్యూలను నిర్వహించనున్నట్టు జూన్ 2న కమిషన్ ప్రకటించింది. అయితే ఎపిపిఎస్సీ నోటిఫికేషన్‌లో డిజిటల్ ఎవల్యూయేషన్ చేస్తామని చెప్పలేదని.. మాన్యువల్‌గానే ఎవల్యూయేషన్ చేయాలని అభ్యర్థులు కోర్టుకెళ్లడంతో ఇంటర్వ్యూలను 4 వారాలపాటు నిలుపుదల చేయాలని ఏపీ హైకోర్టు జూన్ 16, 2021న మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఆ తరువాత డిజిటల్ ఎవల్యూషన్ కరెక్టుగా లేదని.. 3 నెలల్లో మాన్యువల్ ఎవల్యూయేషన్ చేయాలని అక్టోబరు 1, 2021న హైకోర్టు తీర్పునిచ్చింది. ఇదే సమయంలో ఇంటర్వ్యూల్లో ఎంపికైన అభ్యర్థులకి ఫైనల్ తీర్పుకి అనుగుణంగా అపాయింట్‌మెంట్లను ఇవ్వాలని కోర్టు సూచించింది. దీంతో 2021 డిసెంబరు నుంచి 2022 ఫిబ్రవరి మధ్యలో ఒకసారి మాన్యువల్ ఎవల్యూషన్ చేసి.. మార్చి, ఏప్రిల్ 2022లో మరోసారి మాన్యువల్ ఎవల్యూషన్ చేసి మే 26, 2022న 325 మంది ఇంటర్వ్యూలకి ఎంపికైనట్టు కమిషన్ ప్రకటించింది. అయితే ఇందులో డిజిటల్ ఎవల్యూషన్‌లో ఇంటర్వ్యూలకి సెలెక్ట్ అయిన అభ్యర్థుల్లో 62 శాతం మంది అంటే 202 మంది మాన్యువల్ ఎవల్యూషన్‌లో ఇంటర్వ్యూలకి సెలెక్ట్ కాలేదు. 325 మందికి జూన్ 15 నుంచి 29 వరకు ఓరల్ ఇంటర్వ్యూలను నిర్వహించి జులై 5, 2022న 163 పోస్టులకి తుది ఫలితాలను ప్రకటించారు. అనంతరం జులై 28, 2022న 30 మందికి డిప్యూటీ కలెక్టర్లుగా అపాయింట్ మెంట్స్ ఇస్తూ ప్రభుత్వం జీవో ఎంఎస్ నంబర్ 558ని జారీ చేసింది. అనంతరం ఈ ఏడాది మార్చి 13న హైకోర్టు .. ఎపిపిఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ ఎవల్యూషన్‌లో అవకతవకలు జరిగాయని, రూల్ 3(9)ను వయలేట్ చేశారని కాబట్టి తిరిగి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను తిరిగి నిర్వహించాలని.. అభ్యర్థులకి చదువుకోవడానికి కనీసం 2 నెలల సమయం ఇవ్వాలని సూచిస్తూ.. మొత్తం ప్రక్రియను 6 నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించింది. సింగిల్ జడ్జి తీర్పుపై అప్పటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం డివిజన్ బెంచ్‌లో పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు తీర్పు వెలువడి 8 నెలలు పూర్తయిన నేపథ్యంలో తిరిగి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను నిర్వహించాలని అభ్యర్థులు ప్రస్తుత ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 29-11-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
త్రయోదశి ఉ.8.40
స్వాతి ఉ.10.17
వర్జ్యం సా.4.25-6.10
దు.ఉ.8.42-9.27, 2) మ.12.26-1.11
శుభసమయం: ఉ.9.30-10.15, సా.6.20-7.30
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** ఉద్యోగస్తులకు అనుకూలంగా ఉంటుంది. రాజకీయ నాయకులతో స్నేహాలు మరింతగా బలపడతాయి.

**వృషభం :** దేవాలయ సందర్శనం చేసుకుంటారు. చెవి, ముక్కు, గొంతు సంబంధిత ఇబ్బందులు చోటుచేసుకుంటాయి.

**మిథునం:** గృహం లేక గృహోపకరణాల మరమ్మత్తులను సాగిస్తారు. సకుటుంబంగా శుభకార్యాలలో పాల్గొంటారు.

**కర్కాటకం:** మీ మాటను అందరూ గౌరవిస్తారు. అయితే ఒక వర్గంతో అభిప్రాయ భేదాలు చోటు చేసుకుంటాయి.

**సింహం:** న్యాయనిపుణులతో సలహాలను, సంప్రదింపులను సాగిస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది.

**కన్య :** వాహనం కొనుగోలు సూచన. కొత్త విషయాలను తెలుసుకోవాలనే జిజ్ఞాసను కనబరుస్తారు.

**తుల :** డాక్యుమెంట్స్‌లో జరిగే మార్పులు మీకు అనుకూలంగా పరిణమిస్తాయి. బంధువుల కలయిక.

**వృశ్చికం:** గతంలో ఆగిన నిర్మాణపు పనులు ప్రారంభిస్తారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా వలన లబ్ధిపొందుతారు.

**ధనుస్సు:** తనఖాలు, మొండిబాకీలు వంటి ఆర్థిక అంశాలపైన దృష్టిని సారిస్తారు. శుభవార్తలు వింటారు.

**మకరం:** కొంతపురోభివృద్ధిని కనబరుస్తారు. సంతానంలో వచ్చే మంచి మార్పులు మానసిక సంతోషానికి కారణం అవుతాయి.

**కుంభం :** వరవతిని, వలుకుబడి ఉపయోగించి పనులు చక్కదిద్దుకుంటారు. వ్యాపారాలు లాభిస్తాయి.

**మీనం :** నడుపుతున్న వ్యాపారాలకు అనుబంధ సంస్థలను స్థాపించాలనే ఉన్నతమైన ఆలోచనలు చోటుచేసుకుంటాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 28/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:22
1st Prize Rs.100000/- 756727
2nd Prize Rs.7000/- 38939
3rd Prize Rs.3500/-
01280 07588 10743 11167 16799
22426 36112 45009 56348 82591
4th Prize Rs.200/-
0812 1087 4002 5253 6220
6307 7409 8745 8844 9157
5th Prize Rs.100/-
0023 0385 0537 0664 2719
5474 5980 6121 6850 7995
6th Prize Rs.50/-
0014 1897 3406 5734 7484 8471
0172 2053 3599 5757 7503 8695
0333 2202 3652 5842 7695 8750
0519 2276 3726 6012 7714 8858
0578 2491 3883 6113 7783 9023
0771 2505 4021 6215 7894 9150
0860 2506 4209 6228 7911 9221
1101 2535 4278 6303 7933 9229
1356 2553 4380 6320 8051 9277
1378 2572 4526 6410 8133 9439
1380 2649 4533 6748 8157 9500
1400 2687 4546 6859 8183 9535
1462 2689 4682 6965 8251 9554
1696 2795 4695 7139 8323 9744
1701 2919 4946 7218 8405 9947
1740 3243 5661 7275 8454
1755 3287 5663 7305 8463

SINGAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 160709
2nd Prize Rs.7000/- 13981
3rd Prize Rs.3500/-
05213 05401 20727 30044 41311
54560 68887 84058 94078 97935
4th Prize Rs.200/-
2029 3144 4216 4704 6143
6363 7087 7979 8809 9290
5th Prize Rs.100/-
0153 0343 1388 1706 2861
3987 4438 7372 8145 8723
6th Prize Rs.50/-
0117 2503 4254 5745 7477 8951
0165 2555 4388 5931 7488 8952
0207 2937 4464 6083 7549 9246
0357 2972 4651 6157 7624 9252
0387 2998 4658 6355 7649 9256
0401 3127 4664 6385 7662 9264
0586 3252 4767 6691 7783 9269
0712 3413 4782 6761 7798 9271
0736 3468 5085 6781 7863 9382
0830 3746 5125 6916 7893 9478
0952 3835 5269 7073 8069 9482
1421 3929 5305 7179 8193 9553
1702 3959 5552 7185 8218 9570
2168 4045 5586 7202 8236 9997
2204 4108 5635 7239 8669 9999
2256 4196 5647 7279 8696
2286 4225 5714 7344 8761

ABBLE SERIES Dr No:22
1st Prize Rs.100000/- 185291
2nd Prize Rs.7000/- 18792
3rd Prize Rs.3500/-
02543 04474 05637 26255 31309
38518 42056 75623 86498 89759
4th Prize Rs.200/-
1332 1956 2562 3325 3701
5471 5928 7589 8437 9891
5th Prize Rs.100/-
1394 1988 2667 3183 3842
4311 5497 6679 6718 9285
6th Prize Rs.50/-
0083 1606 3164 4477 6485 8771
0122 1826 3206 4506 6554 9260
0216 1922 3331 4515 6592 9382
0257 2237 3519 5117 6673 9399
0558 2274 3741 5144 6685 9446
0560 2468 3793 5326 6818 9473
0676 2533 3827 5463 7283 9489
0719 2550 3914 5538 7437 9547
0831 2570 3942 5543 7451 9578
0870 2638 3943 5788 7563 9705
0911 2733 4056 5932 7708 9745
0934 2758 4126 6033 7891 9825
1048 2774 4256 6037 7918 9892
1106 2963 4313 6081 8292 9954
1137 2970 4366 6168 8476 9994
1379 2985 4371 6278 8542
1474 3032 4406 6287 8689

NALLANERAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 234876
2nd Prize Rs.7000/- 71626
3rd Prize Rs.3500/-
04148 05718 18178 45662 63287
73598 75884 84361 88865 99228
4th Prize Rs.200/-
0116 0162 2905 2948 4154
7007 7027 7241 7295 8983
5th Prize Rs.100/-
2783 5090 5850 6596 7223
8418 8814 9079 9124 9331
6th Prize Rs.50/-
0068 2289 4151 5635 6970 9159
0174 2443 4174 5651 7019 9172
0302 2536 4205 5712 7129 9282
0527 2545 4254 5783 7168 9293
0560 2567 4514 5883 7271 9340
0703 2616 4528 5956 7297 9341
1066 2674 4796 6139 7543 9408
1248 2884 4834 6155 7775 9471
1283 3073 4854 6242 7806 9483
1285 3103 4866 6246 7936 9488
1384 3345 4995 6357 8055 9579
1389 3411 5293 6469 8073 9640
1491 3858 5296 6533 8670 9658
1749 3862 5346 6725 8703 9741
1893 3898 5374 6770 8754 9955
2098 3980 5472 6938 8771
2162 4091 5542 6941 9076

KUIL SERIES Dr No:22
1st Prize Rs.100000/- 372304
2nd Prize Rs.7000/- 71371
3rd Prize Rs.3500/-
13009 46398 52184 54023 59868
61205 66103 83844 95605 96406
4th Prize Rs.200/-
1949 2441 2853 2857 4755
5271 6016 6959 9225 9961
5th Prize Rs.100/-
0280 2249 2891 2939 3277
4299 5588 6748 8090 9769
6th Prize Rs.50/-
0415 1965 3409 5164 6869 8912
0429 2004 3479 5332 7045 9024
0462 2048 3507 5435 7089 9058
0564 2087 3511 5529 7215 9265
0755 2174 3768 5549 7274 9375
0930 2193 3782 5557 7322 9376
1022 2266 3853 5574 8075 9398
1081 2367 3910 5868 8087 9418
1143 2370 3919 6110 8115 9438
1206 2417 4088 6207 8281 9498
1386 2633 4097 6287 8319 9759
1500 2852 4266 6480 8591 9797
1549 2874 4467 6489 8643 9858
1686 2988 4627 6608 8683 9915
1756 3219 4631 6646 8696 9942
1793 3276 4670 6692 8794
1867 3345 5061 6719 8857

ROSA SERIES Dr No:22
1st Prize Rs.100000/- 891228
2nd Prize Rs.7000/- 11740
3rd Prize Rs.3500/-
00533 07002 07969 25632 37159
42494 57281 59746 62817 80439
4th Prize Rs.200/-
0491 0518 2177 4490 5668
6485 6499 7780 7856 8476
5th Prize Rs.100/-
0457 2835 4140 4389 4409
5782 6240 7277 7460 8594
6th Prize Rs.50/-
0068 1688 3169 4776 6273 8165
0187 1705 3242 4777 6286 8306
0238 1720 3396 4863 6446 8418
0297 1812 3689 4878 6885 8422
0298 1866 3883 4925 7018 8645
0477 1964 4111 5055 7205 8664
0599 2019 4148 5397 7389 8766
0616 2064 4169 5534 7395 8988
0710 2084 4199 5598 7456 9211
0747 2186 4287 5730 7598 9388
0765 2251 4299 5741 7720 9556
0783 2413 4385 5744 7752 9603
0828 2430 4479 5952 7928 9640
1235 2541 4530 6107 7975 9806
1630 2595 4611 6114 7993 9930
1643 2819 4633 6153 8145
1647 2842 4676 6233 8156

KUMARAN SERIES Dr No:22
1st Prize Rs.100000/- 739788
2nd Prize Rs.7000/- 82950
3rd Prize Rs.3500/-
01061 04160 04351 11846 32768
41938 44879 46338 64200 94681
4th Prize Rs.200/-
0701 1749 3050 4923 5638
5808 6175 7286 7518 8602
5th Prize Rs.100/-
1348 2059 2099 3754 4116
4611 6015 8526 8937 9516
6th Prize Rs.50/-
0135 2228 3894 5262 6728 8599
0377 2255 3937 5266 6844 8686
0668 2771 4003 5280 6967 8720
0711 2805 4183 5446 6988 8782
0868 2816 4296 5745 7037 8868
0957 2984 4385 5828 7109 9019
1172 2995 4525 5855 7226 9021
1312 3001 4530 5866 7305 9256
1386 3294 4843 5888 7318 9292
1440 3359 4856 6077 7424 9324
1494 3367 5014 6097 7570 9487
1551 3520 5021 6132 7638 9546
1673 3692 5026 6228 7940 9616
1755 3749 5103 6329 8075 9708
1799 3791 5109 6392 8187 9973
1818 3817 5128 6397 8264
1887 3869 5134 6506 8486

VISHNU SERIES Dr No:22
1st Prize Rs.100000/- 532722
2nd Prize Rs.7000/- 63307
3rd Prize Rs.3500/-
00091 32450 48236 52398 52602
69995 81964 84637 88485 92653
4th Prize Rs.200/-
0165 0289 1527 1880 2328
2908 3329 3332 7558 7994
5th Prize Rs.100/-
0188 3104 3388 5881 6628
7273 8863 9041 9282 9746
6th Prize Rs.50/-
0123 1711 3185 5078 6564 8319
0302 1820 3347 5080 6719 8346
0394 1915 3532 5163 6737 8471
0728 1992 3582 5205 6796 8720
0810 2064 3770 5260 6816 8750
0875 2162 3900 5364 6996 8765
0975 2170 3941 5405 7353 8793
1061 2171 4002 5477 7360 8887
1082 2320 4173 5520 7544 9010
1114 2536 4220 5568 7548 9044
1214 2583 4459 5680 7644 9091
1232 2680 4500 5964 7755 9260
1438 2828 4665 5970 7763 9420
1457 2941 4762 5995 7789 9729
1484 3023 4842 6119 7835 9857
1581 3088 4999 6161 7877
1584 3178 5062 6324 7926

DEAR SERIES Dr No:22
1st Prize Rs.100000/- 434443
2nd Prize Rs.7000/- 72478
3rd Prize Rs.3500/-
08361 19294 25796 27869 33032
33714 51067 59724 70954 98456
4th Prize Rs.200/-
0185 4079 4324 6714 7014
8179 8366 8415 8893 9083
5th Prize Rs.100/-
1952 3547 4965 5696 5791
7854 7995 8647 9689 9797
6th Prize Rs.50/-
0089 1126 2763 4534 6564 8631
0104 1204 3014 4586 6691 8702
0225 1351 3037 4784 6809 8760
0234 1436 3116 4831 6987 9080
0337 1484 3129 4974 7118 9096
0572 1520 3188 4989 7145 9155
0592 1556 3387 5250 7456 9233
0626 1608 3528 5496 7479 9441
0636 1867 3687 5550 7855 9668
0706 1883 3744 5590 7894 9700
0712 2065 3748 5619 8112 9748
0837 2210 3815 5874 8140 9836
0877 2389 3871 5930 8165 9891
0911 2433 3970 6010 8236 9920
0974 2618 4131 6070 8247 9935
1007 2661 4139 6146 8569
1117 2758 4158 6222 8570

THANGAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 576559
2nd Prize Rs.7000/- 73584
3rd Prize Rs.3500/-
04722 08641 28804 31990 34134
35053 59265 77810 92933 99323
4th Prize Rs.200/-
0096 0124 4002 5236 5948
6160 7897 8106 8685 9212
5th Prize Rs.100/-
0533 0585 0668 2856 5090
5388 5690 5954 6522 8409
6th Prize Rs.50/-
0104 2847 4589 5876 7444 8301
0206 3182 4662 5890 7445 8371
0594 3204 4663 5956 7472 8547
0663 3251 4704 5979 7510 8550
1255 3537 4809 6190 7643 8696
1557 3590 4845 6282 7671 8803
1588 3697 4858 6286 7723 9058
1843 3711 4915 6375 7856 9078
1922 3813 5129 6405 7886 9111
1937 4021 5189 6438 7971 9285
2085 4066 5411 6541 8018 9287
2203 4157 5521 6635 8069 9427
2388 4243 5547 6794 8150 9858
2479 4257 5602 6836 8177 9887
2558 4277 5677 6947 8207 9938
2665 4332 5792 7173 8258
2684 4509 5846 7274 8275

SWARNALAXMI SERIES Dr No:22
1st Prize Rs.100000/- 657590
2nd Prize Rs.7000/- 79693
3rd Prize Rs.3500/-
13262 24226 35310 46253 46763
57892 79205 79727 81708 92863
4th Prize Rs.200/-
1336 2271 3550 5219 6293
7432 8017 8311 9210 9585
5th Prize Rs.100/-
0947 1466 2082 2626 3040
5035 7347 7392 8383 9413
6th Prize Rs.50/-
0050 2024 3680 5408 6509 8263
0075 2053 3751 5420 6594 8291
0579 2103 3768 5451 6601 8382
0632 2214 3897 5456 6628 8437
0715 2550 3919 5477 6937 8451
0992 2815 4114 5603 7044 8455
1119 3015 4152 5686 7067 8511
1216 3017 4384 5745 7108 8829
1375 3107 4421 5790 7209 8907
1390 3209 4441 5791 7275 9139
1571 3277 4483 6007 7369 9238
1652 3298 4800 6079 7877 9308
1744 3376 4829 6155 8014 9416
1798 3449 4953 6156 8047 9680
1855 3572 5297 6260 8109 9948
1887 3630 5359 6342 8195
2015 3660 5400 6408 8208

LION SERIES Dr No:22
1st Prize Rs.100000/- 523719
2nd Prize Rs.7000/- 45808
3rd Prize Rs.3500/-
12798 23275 34655 45629 56406
67337 78512 78978 89481 91807
4th Prize Rs.200/-
1895 2870 3894 4269 6056
7053 7291 8283 8483 8830
5th Prize Rs.100/-
0752 1548 2539 3964 5436
5555 5825 7214 7666 8732
6th Prize Rs.50/-
0006 1110 3467 5060 6972 8587
0008 1358 3480 5197 7034 8633
0022 1431 3577 5487 7105 8653
0108 1565 3653 5736 7213 8850
0126 1655 3781 5993 7259 8855
0136 1901 3809 6036 7263 8929
0169 1960 3864 6040 7501 9027
0229 2068 4041 6049 7655 9223
0248 2155 4281 6093 7659 9342
0352 2216 4541 6124 7796 9413
0367 2460 4619 6546 7950 9535
0431 2854 4665 6596 7965 9641
0650 2859 4713 6762 8001 9749
0675 3047 4804 6863 8043 9752
0688 3059 4809 6883 8134 9787
0695 3357 5009 6889 8163
0868 3390 5042 6944 8428

# 'కల్తీ' నెయ్యి సూత్రధారులెవరు?

## - లోతుగా దర్యాప్తుచేస్తున్నా పాత్రధారులకే చిక్కులు!

## - టిటిడి మార్కెటింగ్ విభాగంలో లోపాలు




**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమల తిరుపతి దేవస్థానానికి లడ్డూల తయారీకి అవసరమైన స్వచ్ఛమైన ఆవునెయ్యిసరఫరా చేయడానికి గత రెండున్నరేళ్ళలో టెండర్లు దక్కించుకున్న సంస్థలు,కాంట్రాక్టర్‌లకు వత్తాసుపలికిన టిటిడి పెద్దలు ఎవరు, అధికారులెవరు?అనే కోణంలో ఇప్పుడు సిబిఐ సిట్ దర్యాప్తు మొదలైంది. రోజువారీగా తిరుమలకు నాలుగు ట్యాంకర్లు నెయ్యి సరఫరా జరుగుతుంది. ఏటా 500టన్నుల నెయ్యి వినియోగం అవసరమవుతుంది. 2018 జులై నెలనుండి 2024 మేనెల వరకు టిటిడికి నెయ్యిసరఫరాకు కర్నాటక నందిని డైరీతో బాటు ఒరిస్సా,గుజరాత్‌లోని డైరీ నుండి నెయ్యి ట్యాంకర్లు సరఫరా జరిగాయి. 2022వ సంవత్సరం నుండి నెయ్యిసరఫరాకు కర్నాటక నందిని డైరీని అప్పటి టిటిడి ధర్మకర్తలమండలి మినహాయించింది. స్వచ్ఛమైన ఏగ్రేడ్ నెయ్యిసరఫరా చేయలేకపోతోందనే కారణంతో టిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు, అధికారులు ఏకంగా తమిళనాడు దిండిగల్‌లోని ఏఆర్ డైరీ,నెల్లూరుజిల్లా నాయుడుపేటలోని వైష్ణవి డైరీల తోబాటు మరో ముగ్గురు కాంట్రాక్టర్లు రోజువారీగా టిటిడికి అవసరమైన నెయ్యిసరఫరాకు టెండర్లు దక్కించుకున్నారు. ఇలా నెయ్యిసరఫరా చేసే కాంట్రాక్టర్లు పంపిన ట్యాంకర్లను తొలుత తిరుమలలోని మార్కెటింగ్ గోడౌన్ ప్రాంగణంలో ఉన్న ల్యాబ్‌లో తనిఖీ చేస్తారు. ఇందులో ఆరోగ్యఅధికారితోబాటు అనాలసిస్ట్ కీలకం. అయితే నెయ్యినాణ్యత లేదని గతంలోనే పోటుకార్మికులు అనేక దఫాలుగా టిటిడి అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదనే విమర్శలు ఇప్పుడు గుప్పుమంటోంది. ఏకంగా 2021వ సంవత్సరం నుండి 2024 మేనెల వరకు నాణ్యతలేని కల్తీనెయ్యి సరఫరా జరిగినా ఎందుకు ప్రశ్నించలేకపోవడం. పైగా వచ్చిన ట్యాంకర్ల నెయ్యిని తిరుమలలోని నెయ్యిట్యాంకర్లలో నిల్వచేయడం జరిగిపోయింది. గతంలోనే లడ్డూల నాణ్యతలేదని భక్తులు ఫిర్యాదులు కోకొల్లలు. కనీసం స్పందన లేని అధికారులు గత మూడునెలలుగా కల్తీనెయ్యి బాగోతం వెలుగుచూడటంతో కల్తీనెయ్యి పాపానికి అసలు కారకులు,సూత్రధారులు ఎవరనేది ఇప్పుడు సి బి ఐ సి ట్ అధికారులు తేల్చాల్సి వుంది. కార్మికులుగా పనిచేసిన నెయ్యిట్యాంకర్ల డ్రైవర్లను విచారణ చేయడం, పోటు కార్మికుల నుండి సమాచారం రాబట్టడం కాదని, అసలు ఆ సంస్థలకు టెండర్‌లు అప్పగించింది ఎవరు?కాంట్రాక్టు తీసుకున్న వ్యక్తులెవరనేది ఇప్పుడు సిట్ అధికారులు వెల్లడించాల్సిన ప్రధాన అంశం. సూత్రధారులను వదలి పాత్రధారులను విచారణ చేయడం ఎంతవరకు కల్తీ వెలుగుచూస్తుందనేది టిటిడిలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఏకంగా వడ్డీకాసుల వెంకన్న ఖజానాకు గండికొట్టిన పెద్దలను పట్టుకోగలరా?అనే సంశయం వ్యక్తమవుతోంది. దేవుని ప్రసాదాల తయారీకి అనాదికాలంనుండి వినియోగిస్తున్న ఆవునెయ్యిలో కొంతకాలంగా పందికొవ్వు, గొడ్డుకొవ్వునూనెలతోబాటు శాఖాహారపదార్థాలతో తయారుచేసిన నూనెలు కల్తీచేసి పంపిన కాంట్రాక్టర్లు, ఇక్కడ పరీక్షించి వెనక్కుపంపాల్సిన టిటిడి అధికారులు, ల్యాబ్, మార్కెటింగ్, విజిలెన్స్ ఉద్యోగులు ఏం చెబుతారనేది ఉత్కంఠగా మారింది. తిరుమలకు వచ్చిన ప్రతి భక్తుడు ఎంతో విశ్వాసంతో దేవుని దర్శనం చేసుకుంటారని, తిరిగి వెళ్ళేటపుడు అంతే పవిత్రంగా స్వామివారి లడ్డూప్రసాదాలను తీసుకెళతారనేది భక్తుల నమ్మకం. అంతటి పవిత్రంగా లడ్డూలను కలుషితంచేసిన పాపం పై మరీ ఎవరి పాత్ర ఏంటనేది, కల్తీనెయ్యి సరఫరా వ్యవహారంతో ఎంతమందిని దోషులుగా తేల్చి శిక్ష వేయనున్నారనేది మాత్రం ఆసక్తికర విషయంగా మారింది.

కల్తీనెయ్యి వస్తున్నా మార్కెటింగ్ విభాగం అధికారులుగానీ, తిరుమ లలో పోటు అధికారులు, కార్మికులుగానీ చివరకు తిరుమలేశుని నైవేద్యప్రసాదాల తయారీని ముందుగానే పరీక్షించే ల్యాబ్ అధికారులుగానీ ఎందుకు గుర్తించలేకపోయారనేది ఇప్పుడు సందేహాలకు తావిస్తోంది.

కల్తీనెయ్యి ఉదంతంలో టిటిడి అధికారులు పోలీసు కేసుల వరకు వెళ్ళకపోవడం కొసమెరుపు.

# మహాత్మా జ్యోతిబా పూలే సమాజానికి అందించిన సేవలు ఎనలేనివి

## - సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్



**విజయవాడ,,నవంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** సమాజంలో కుల వ్యవస్థ నిర్మూలన,స్త్రీ విద్యను ప్రోత్సహించడం వంటి పలు సామాజిక అంశాల్లో మహాత్మా జ్యోతి బా పూలే అందించిన సేవలు ఎనలేనివని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ పేర్కొన్నారు.జ్యోతిబా పూలే వర్ధంతిని పురస్కరించుకుని గురువారం రాష్ట్ర సచివాలయం మొదటి భవనంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ అంటరానితనం మరియు కుల వ్యవస్థ నిర్మూలన, మహిళలు,అణగారిన కులాల ప్రజలకు విద్యను అందించడంలో జ్యోతిబా పూలే చేసిన కృషి ఎనలేనిదని అన్నారు.పూలే బాల్య వివాహాలను వ్యతిరేకించారని వితంతు పునర్వివాహాలు చేసుకునే హక్కును సమర్థించారని పేర్కొన్నారు.ఆనాడు సమాజంలో సాంఘిక సమానత్వాన్ని ప్రోత్సహించేందుకు,అట్టడుగు వర్గాలను ఐక్యం చేసేందుకు మరియు కుల వ్యవస్థ కారణంగా ఏర్పడిన సామాజిక ఆర్థిక అసమానతలను తిప్పికొట్టేందుకు 1873లో"సత్యశోధక్ సమాజ్"(సత్యం అన్వేషకుల సంఘం") అనే సంస్కరణ సమాజాన్ని మహాత్మా జ్యోతిబా పూలే స్థాపించారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఈసందర్భంగా గుర్తు చేశారు. అదే విధంగా మత విద్వేశాలు ద్వారా ఎంత మోసానికి గురవుతున్నారో బడుగు వర్గాలకు తెలియజేసేందుకు "తృతీయరత్న"వంటి నాటకాలు,పలు కవితలను జ్యోతిబా పూలే వ్రాసారని అన్నారు.అంతేగాక ఆయన వ్రాసిన"గులాంగిరి" వంటి గ్రంథాలు ఆనాటి సమకాలీన సమాజపు పోకడలకు అద్దం పట్టాయని పేర్కొన్నారు.వితంతువులు,అనాధ మహిళలు, శిశువులకు జ్యోతిబా పూలే ప్రత్యేకంగా శరణాలయాలు స్థాపించారని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ పేర్కొన్నారు.

# విజయబాబుకు రూ.50 వేల జరిమానా విధించిన హైకోర్టు

## సోషల్ మీడియా కేసులపై ఆయన పిల్‌ను కొట్టివేసిన న్యాయస్థానం




ఎపి హైకోర్టు, ఇన్‌సెట్ పి.విజయబాబు

**విజయవాడ,.నవంబరు 28, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అధికారభాషాసంఘం మాజీ అధ్యక్షుడు,న్యాయవాది.ఎ ాత్రికే యుడు పి. విజయబాబుపై ఏపీ హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది.రూ. 50వేలు జరిమానా విధించింది హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వం సామాజిక మాధ్యమాల్లో అభిప్రాయాలను వెల్లడించిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటుందంటూ విజయబాబు ఏపీ హైకోర్టులో పిటిషన్‌ను దాఖలు చేసారు. తప్పుడు అభియోగాలతో సామాజిక కార్యకర్తలను అరెస్టు చేస్తున్నారని ఆరోపించారు.ఈ కేసు విచారణ సందర్భంలో ఇటీవల ఏపీ హైకోర్టు ఆయనపై మండిపడింది.ఇతరులపై అనుచిత వ్యాఖ్యలు చేసేవారిపై కేసులు నమోదు చేస్తే తప్పేమిటంటూ ప్రశ్నించింది.ఇటువంటి పిటిషన్‌లు వేస్తే తీవ్ర చర్యలు ఉంటాయని హెచ్చరించింది.గురువారం ఈ పిల్‌ను హైకోర్టు విచారించింది. విజయబాబు పిటిషన్ రాజకీయ ఉద్దేశంతో విజయబాబు పిటిషన్ వేశారని హైకోర్టు ఆగ్రహం. నెల రోజుల్లో రూ. 50వేలు చెల్లించాలని హైకోర్టు ఆదేశాలు లీగల్ సర్వీస్ అథారిటీలో రూ.50వేలు చెల్లించాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది.ఈ సందర్భంగా ప్రజాప్రయోజన వ్యాజ్యం ఉద్దేశాలను విజయబాబు విస్మరించారని పిటిషనర్‌ను న్యాయస్థానం హెచ్చరించింది. కిరాయి మూకలుగా పనిచేస్తూ సోషల్ మీడియాను దుర్వినియోగపరుస్తున్నవారిపై చర్యలు తీసుకోవల్సిందేనని కోర్టు స్పష్టం చేసింది.

# దివంగత నారా రామ్మూర్తి నాయుడుకు ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు నివాళి



**చంద్రగిరి, నవంబర్ 28 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ్ముడు దివంగత మాజీ ఎంఎల్‌ఏ నారా రామ్మూర్తి నాయుడు సంతాప సభలో ముఖ్యమంత్రి సహా మంత్రులు, ఎంఎల్‌ఏలు, ఎంఎల్‌సిలు, నాయకులు, బంధుమిత్రులు పెద్దఎత్తున హాజరై పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, నారావారిపల్లిలో గురువారం దివంగత మాజీ ఎంఎల్‌ఏ నారా రామ్మూర్తి నాయుడు కర్మక్రియలను కుమారులు నారా రోహిత్, నారా గిరీష్ హైందవ సంప్రదాయాలతో పూర్తి చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సంతాప సభలో రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన వారిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, నారా రోహిత్, నారా గిరీష్, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణమ రాజు, హోం మంత్రి వంగలపూడి అనిత, వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర, ఇతర మంత్రులు అనగాని సత్యప్రసాద్, జనార్ధన్ రెడ్డి, నిమ్మల రామానాయుడు, మండిపల్లి రామ్‌ప్రసాద్ రెడ్డి, ఎస్.సవిత, వాసంశెటి సుభాష్, మాజీ కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురం దరేశ్వరీ, ఎంఎల్‌సిలు సిపాయి సుబ్రమణ్యం, కంచర్ల శ్రీకాంత్, ఎంఎల్‌ఏలు పులివర్తి నాని, అమర్‌నాద్ రెడ్డి, నల్లారి కిషోర్‌కుమార్ రెడ్డి, కె.మురళీమోహన్, ఆదిమూలం, భానుప్రకాష్, గురజాల జగన్మోహన్ రెడ్డి, వి.ఎం.థామస్, బొజ్జల సుధీర్ రెడ్డి, షాజన్ భాషా, దూళిపాళ్ళ నరేంద్ర, నెలవల విజయశ్రీ, కె.శ్రీనివాసులు, శాప్ రాష్ట్ర చైర్మన్ ఎ.రవి నాయుడు, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, మాజీ మంత్రివర్యులు నిమ్మ కాయల చిన్నరాజప్ప, ఉమా మహేశ్వరావు, మాజీ ఎంఎల్‌సి బుద్దా వెంకన్న, రాజసింహులు (దొరబాబు), మాజీ ఎంఎల్‌ఏలు సి.కె. జయ చంద్ర రెడ్డి (సి.కె.బాబు), ఏఎస్ మనోహర్, సుగుణమ్మ, నెలవల సుబ్రమణ్యం, టిడిపి కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి, టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి, యాదవ కార్పోరేషన్ రాష్ట్ర చైర్మన్ నరశింహా యాదవ్, టిడిపి చంద్రగిరి మండల అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, మీడియా కోఆర్డినేటర్ శ్రీదర్‌వర్మ, టిడిపి మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు సింగు సుధ, మొక్కల కుమార్ రాజా రెడ్డి, ఏజి పల్లి బాల, హేమాంబరధరావు, వీరంగారి రమేష్ రెడ్డి, డాలర్స్ దివాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ వాసు, టిడిపి నాయకురాలు పుష్పావతి, బిజెపి శాంతారెడ్డి, జనసేన, బిజెపి నాయకులు తదితరులు నివాళులర్పించారు.

# ఎంపి పిఎ రాఘవరెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టివేత


**పులివెందుల, నవంబరు 28, ప్రభాతవార్త :** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పీఏ రాఘవరెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కడప కోర్టు కొట్టివేసింది. వర్రా రవీంద్రనాథ్‌రెడ్డి, అర్జున్‌రెడ్డి, భార్గవ్‌రెడ్డి, తదితరులు అసభ్య పదజాలంతో తిట్టడంతో పాటు చంపుతామని బెదిరించారని, సింహాద్రిపురానికి చెందిన హరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈనెల 8న పులివెందుల పోలీసుస్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. అలాగే అసభ్య పోస్టుల వ్యవహారానికి సంబంధించి వివిధ ప్రాంతాల్లో నమోదైన కేసులను కూడా ఈ కేసుకు అనుసంధానం చేశారు. ఈ కేసులో అరెస్టైన వైఎస్ఆర్‌సీపీ సోషియల్ మీడియా కార్యకర్త వర్రా రవీంద్రారెడ్డి ఇచ్చిన వాంగ్మూలం మేరకు రాఘవరెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వైఎస్ షర్మిళ, వైఎస్ సునీత, వైఎస్ విజయమ్మలపై సామాజిక మాధ్యమాలలో అసభ్యకరమైన పోస్టులు తనతో రాఘవరెడ్డి పెట్టించాడని, వర్రా అరెస్టు సందర్భంగా తెలపడంతో ఈనెల 16న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పీఏ రాఘవరెడ్డికి పులివెందుల డీఎస్పీ మురళినాయక్ సెర్చ్ వారెంట్ జారీ చేశారు. అయితే గత 16 రోజులుగా రాఘవరెడ్డి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. అజ్ఞాతంలో ఉన్న రాఘవరెడ్డి తన తరపున న్యాయవాదిచే కడప కోర్టులో ముందస్తు బెయిల్‌కోసం పిటిషన్ దాఖలు చేశారు. శుక్రవారం విచారణకు వచ్చిన ఈ పిటిషన్‌ను కడప కోర్టు కొట్టివేసింది. ఇప్పటికీ రాఘవరెడ్డి అజ్ఞాతంలో ఉన్నారు. కడప కోర్టు పిటిషన్ కొట్టి వేయడంతో హైకోర్టులో ముందస్తు బెయిల్ దాఖలు చేసే అవకాశం ఉంది.

## మొండితోక సోదరులపై కేసులో పూర్తి వివరాలు సమర్పించండి: హైకోర్టు

**విజయవాడ నవంబర్ 28 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ అధినేత , నాటి ప్రతిపక్ష నేత చంద్రబాబును అంతమొందించేందుకు కుట్రపన్ని వాహనంపై రాళ్ల దాడి చేసిన ఘటనలో వైకాంగ్రెస్‌పార్టీకి చెందిన నందిగామ మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు, ఆయన తమ్ముడు ,ఎంఎల్సీ అరుణ్‌కుమార్ వారి అనుచరుడు చిరుమామిళ్ల శ్రీనివాసరావుపై నమోదు చేసిక కేసులో పూర్తి వివరాలు సమర్పించాలని నందిగామ పోలీసులను హైకోర్టు ఆదేశించింది.

విచారణను డిసెంబరు 4 కు వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వీఆర్‌కే కృపాసాగర్ ఈ ఉత్తర్వులిచ్చారు. 2022 నవంబరు 4న ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు నందిగామలో పర్యటించగా ఆయన వాహనంపై రాళ్లదాడి జరిగింది. ఈ వ్యవహారంపై పోలీసులు అప్పట్లో కేసు నమోదు చేశారు. ఈ కేసులో ముందస్తు బెయిలు కోసం మొండితోక సోదరులు తాజాగా హైకోర్టులో పిటిషన్ వేశారు.

# పర్యాటక కేంద్రంగా నిడదవోలు: మంత్రి కందుల దుర్గేష్



**సచివాలయం,నవంబర్ 28,ప్రభాతవార్త :** అందమైన నిడదవోలు కు పర్యాటక సోగసును అద్ది అద్భుతమైన పర్యాటక కేంద్రంగా తీరి ్చదిద్ది తనదైన ముద్ర వేయాలని రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక,సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.ఒకవైపు రాష్ట్రాన్ని పర్యాటకుల గమ్యస్థానంగా మారుస్తూ మరోవైపు తనను ఎమ్మెల్యేగా గెలిపించి,మంత్రినిచేసిన నిడదవోలు ప్రజల కోసం జీవితాంతం గురు ్తుండేలా అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచిస్తున్నారు.నూతన పర్యాటక పాలసీ పురుగుపోసుకున్న నేపథ్యంలో కేంద్రప్రభుత్వ పథకాల నిధుల సహకారంతో ప్రముఖ మహిమాన్విత అధ్యాత్మిక క్షేత్రం శ్రీకోట సత్తెమ్మ దేవాలయం,స్థానికంగా ఉన్న గోదావరి కాల్వ,చారిత్రాత్మక హేవలాక్ బ్రిడ్జి,కడియం నర్సరీ ప్రాంతాలను సర్క్యూట్ గా చేసి నిడదవోలు కేంద్రంగా టెంపుల్,ఏకో,కెనాల్ టూరిజం అభివృద్ధి చేయాలని మంత్రి కందుల దుర్గేష్ ప్రతే ్యకదృష్టి సారించారు.మండల పరిధిలోని తిమ్మరాజుపాలెంలో అలరారుతున్న ప్రముఖ మహిమాన్విత ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీకోట సత్తెమ్మ దేవాలయాన్ని టెంపుల్ టూరిజంలో భాగంగా అభివృద్ధి చేసేందుకు మంత్రి దుర్గేష్ చర్యలు తీసుకుంటున్నారు.లక్షలాది భక్తుల పాలిట కొంగు బంగారంగా నిలిచి శంఖుచక్ర గథ అభయహస ్త యజ్ఞోపవీతధారిణిగా ఏకశిలా స్వయంభూవిగ్రహంతో అలరారుతున్న త్రిశక్తి స్వరూపిణి కోట సత్తెమ్మ తల్లి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని భావిస్తున్నారు.విజ్జేశ్వరం గుండా గోదావరి నుంచి వచ్చే ప్రధాన కాల్వను ఆకర్షణీయంగా తీర్చిదిద్ది అందమైన టూరిజం స్పాట్‌గా చేసేందుకు మంత్రి నిర్ణయించారు.కాల్వలో బోటు షికారు చేయనున్నారు.తద్వారా ప్రజలు కాల్వ ఒడ్డున ఆహ్లాదంగా గడిపేలా,సేదతీరేలా తీరి ్చదిద్దనున్నారు.

# తిరుపతి సమాచారం

## నేత్రదర్శనంలో వెంకన్న ఆశీస్సులు

### - తిరుమల సంస్కరణలతో భక్తులకు మెరుగైన సేవలు

### - మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**తిరుమల,నవంబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని గురు వారం ఉదయం నేత్రదర్శనంలో దర్శించుకోవడం జీవితంలో మరచిపోలేని అనుభూతి అని, స్వామివారి ఆశీస్సులు లభించాయని రాష్ట్రదేవాదాయశాఖమంత్రి ఆనంరామనారాయణరెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే తిరుమలలో సంస్కరణలు అమలుకావడంతో భక్తులకు సంతృప్తికరమైన, మెరుగైన సేవలందుతున్నాయన్నారు. రోజువారీగా 80వేలమంది భక్తులు దర్శనం చేసుకుని సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. తమ అభిప్రాయాలను కూడా భక్తులు ఫిర్యాదుల పుస్తకంలో అన్నీ బావున్నాయని రాస్తున్నారన్నారు. టిటిడి అధికారులు భక్తులందరికీ అభిప్రాయాలు పరిగణనలోనికి తీసుకుని మరింత మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. తిరుమలలో మఠాలు అక్రమాలపై, అవినీతిపై టిటిడి ధర్మకర్తలమండలి చర్యలు తీసుకుందని, మఠాలపై ఖచ్చితంగా యాక్షన్‌ప్లాన్ అమలుచేస్తామన్నారు. స్వామివారి లడ్డూప్రసాదాలతోబాటు అన్నప్రసాదాల నాణ్యత పెరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయాలకనుగుణంగా తిరుమలలో మరిన్ని మెరుగైన సేవలందనున్నాయన్నారు. గురువారం ఉదయం రాష్ట్రమంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, వాసంశెట్టి సుభాష్ తిరుమలేశుని ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు. వేదాశీర్వచనం అనంతరం దేవుని తీర్థప్రసాదాలు అందజేశారు.

## వెంకన్న ఆశీస్సులతో ప్రజలకు మంచి జరగాలి

### - శ్రీవారి సేవలో ప్రముఖులు



**తిరుమల,నవంబర్ 28ప్రభాత వార్తప్రతినిధి:** కలి యుగప్రత్యక్ష దైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు ఆనందంగా ఉండాలని, అందరికీ మంచిజరగాలని స్వామివారిని ప్రార్థించినట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. గురువారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి సినీనటుడు అజయ్‌రత్నం, మాజీమంత్రి పీతల సుజాత, కన్నడనటి రచితారామ్, తెలంగాణా ఎంఎల్ఎ గడ్డం వినోద్ విఐపి బ్రేక్‌లో శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వేదపండితులువేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## దేవాలయాల్లో మెరుగైన మార్పులు

### - పద్మావతి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించడం పూర్వజన్మ సుకృతం : మంత్రి ఆనం

**తిరుపతి,నవంబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని దేవాలయాల్లో మెరుగైన మార్పులు చేపడుతున్నామని, భక్తులకు సంతృప్తికర సేవలు, దర్శనం కల్పించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్రదేవాదాయమంత్రి ఆనంరామనారాయాణరెడ్డి అన్నారు. తిరుచానూరులో కొలువైన పద్మావతిఅమ్మవారికి రాష్ట్రప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించే అవకాశం కలగడం తన తల్లిదండ్రులిచ్చిన పూర్వజన్మసుకృతమని తెలిపారు. ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అమ్మవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల కోసం టిటిడి తిరుచానూరులో అన్ని వసతులు కల్పించిందన్నారు. రాష్ట్రప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ,సస్యశ్యామలంగా అభివృద్ధిచెందాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. పట్టువస్త్రాలతో అమ్మవారి ఆలయం వద్దకు చేరుకున్న మంత్రి ఆనంకు. టిటిడి ఇఒ జె.శ్యామలరావు, జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలుఅందుకున్నారు.

## నేడు దత్తాత్రేయ బృందావనం శుద్ధి

**తిరుపతి,నవంబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసంలో నెల్లూరుజిల్లా లింగసముద్రం మండలం మొగలిచెర్లలో కొలువైన దత్తాత్రేయస్వామి మందిరంలో నేడు బృందావనార్చన సేవ జరుగుతుంది. ఉదయం 9.30గంటలకు భక్తులు పాల్గొని మందిరం శుద్ధిచేసే మహాయజ్ఞంలో పాల్గొనాలని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవనినాగేంద్రప్రసాద్ కోరారు.

భక్తులు దత్తాత్రేయస్వామి బృందావనం దర్శించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. వివరాలకు 9908973699 నంబర్‌కు సంప్రదించాలని ప్రసాద్ కోరారు.

## గోవిందుని ఆలయం ముందు వైఎస్సార్సీ నేత ఫోటోషూట్ - భక్తుల ఆగ్రహం



**తిరుమల,నవంబర్ 28ప్రభాత వార్తప్రతినిధి:** పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమలలో గోవిందనామస్మరణ తప్ప మరొక పదం వినిపించకూడదని పదేపదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హితవు చేస్తున్నా అందుకు భిన్నంగా తిరుమలలో నిబంధనలు అతిక్రమించి ఆలయం ముందు ఫోటో షూట్ చేయడం వివాదాస్పదంగా మారింది, ఏకంగా వైసిపి నేత వంశీధర్‌రెడ్డి ఈ ఫోటోషూట్‌ను నలుగురు ఫోటోగ్రాఫర్లతో ఆలయం ముందే జరిపించడం పెద్ద దుమారం రేగుతోంది. కడప ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి అనుచరుడు అయిన వంశీధర్‌రెడ్డి తమ వారితో కలసి గురువారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వెలుపలకు వచ్చిన ఆయన ఏకంగా ఆలయం మహద్వారంగేటు ముందు, గొల్లమండపం సమీపంలో తనకు నచ్చినట్లు ఫోటోషూట్ తీయించుకున్నాడు. ఆయన కోసం నలుగురు ఫోటోగ్రాఫర్లు ఆలయం ముందే నిలుచుకుని ఇష్టానురీతిలో ఫోజులతో ఫోటోలు తీయడం మరీ భక్తుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా టిటిడి విజిలెన్స్ అధికారులు కనీసం పట్టించుకోకపోవడం,పైగా మీడియా ప్రతినిదులు, ఫోటోగ్రాఫర్లను ఆలయం ముందు ఫోటోలు తీయొద్దని దురుసుగా వ్యవహరించే విజిలెన్స్ సిబ్బంది, శ్రీవారిసేవకులు ఈ సంఘటన చూస్తూ ప్రేక్షకపాత్ర వహించడం భక్తులను ఆగ్రహానికి గురిచేసింది. మరీ గురువారం ఉదయం ఆలయం ముందు ఫోటోషూట్‌పై రాత్రి వరకు పోలీసులకు టిటిడి నుండి ఎలాంటి ఫిర్యాదు అందకపోవడం విశేషం. మరీ దీనిపై జిల్లాలో తిరుపతికి సమీపంలోనే ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, టిటిడి అదికారులకు ఎలాంటి ఆదేశాలిస్తారనేది భక్తులు ఆసక్తిగా చూస్తున్నారు.

# రైల్వే వాణిజ్య విభాగంలో పదోన్నతులు! - ఇద్దరి ఎంపిక

**గుంతకల్లు రైల్వే,నవంబరు 28,ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే వాణిజ్య విభాగంలో ఖాళీగా ఉన్న గ్రూప్-బి క్యాడర్ సహాయ వాణిజ్య మేనేజర్(ఏసిఎం) పోస్టుల భర్తీకి 30శాతం ఎల్‌డిసిఇ డిపార్ట్‌మెంటల్ కోటాలో నిర్వహించిన పరీక్షల్లో ఇద్దరు అభ్యర్థులు ఎంపికయ్యారు. సికింద్రాబాద్‌లోని మౌలాలి సీనియర్ జోనల్ శిక్షణ కేంద్రంలో సీనియర్ ఇన్స్‌ట్రక్టర్‌గా పనిచేస్తున్న బి.వి.ఎన్.ఎస్. రవిప్రసాద్,


విజయవాడ సీనియర్. డిసిఎం కార్యాలయంలో సీనియర్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న పి శివప్రసాద్‌లు ఎంపికయ్యారు.

నీవు కావాలన్నది సాధించుకోవాలనుకుంటే నీలో ఉన్న శక్తిని నీవు విశ్వసించాలి.

-రాబర్ట్ ఆంథోనీ

# సూత్రధారులే మూలం

ఎన్ని చట్టాలు చేసినా, ఎంతమంది అధికారులను నియమించినా మరెన్నిసార్లు హెచ్చరించినా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఎర్రచందనం కదిలిపోతూనే ఉన్నది. పట్టుబడిన స్మగ్లర్లపై కేసులు నమోదు చేస్తున్నారు. జైళ్లకు పంపుతున్నారు. కొన్ని సందర్భాల్లో కాల్పులకు కూడా వెనుకాడడం లేదు. అయినా ఇవేమీ స్మగ్లింగ్‌ను ఆపలేకపోతున్నాయి. ప్రపంచంలో మరెక్కడా దొరకని అరుదైన ఎర్రచందనం వృక్షసంపదను కాపాడేందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను కూడా ఏర్పాటు చేశారు. అవసరమైన హంగులు కల్పించారు. ప్రాణాలకు తెగించి ఆ సిబ్బంది రాత్రింబవళ్లు శక్తిమేరకు కృషి చేస్తున్నారు. ఏకంగా పదుల సంఖ్యలో స్మగ్లర్లు టాస్క్‌ఫోర్స్ సిబ్బంది చేతిలో మరణించినా ఏమాత్రం వెరవడం లేదు. కొన్ని సందర్భాల్లో సిబ్బందిపై దాడులకు చివరకు చంపడానికి కూడా స్మగ్లర్లు వెనుకంజ వేయడంలేదు. ఇందుకు వారు వాడుతున్న మారణాయుధాల విషయంలో వారి వద్ద నుండి గతంలో స్వాధీనం చేసుకున్న అత్యాధునిక ఆయుధాలే సజీవసాక్ష్యం. ఇటీవల కాలంలో ఎర్రచందనం దుంగలను తరలించుకుపోవడం భారీగా పెరిగినట్లు వార్తలు అందుతున్నాయి. ఈ యేడాది ఫిబ్రవరిలో ఎర్రచందనం తరలించుకుపోతున్న ఒక కారును కానిస్టేబుల్ ఆపే ప్రయత్నంచేయడంతో ఆయనను తొక్కించుకుంటూస్మగ్లర్లు వెళ్లిపోయారు. తీవ్రంగా గాయపడిన కానిస్టేబుల్‌ను ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేస్తుండగా మరణించాడు. అయితే తమ సహచర ఉద్యోగిని ఢీకొట్టి పారిపోతున్న వాహనాన్ని మిగిలిన సిబ్బంది వెంబడించి కొంతదూరం చేజ్ చేసిన తర్వాత అతికష్టంపై పట్టుకోగలిగారు. దొరికిన ఇద్దరు స్మగ్లర్లు తమిళనాడుకు చెందినవారిగా గుర్తించి కేసు నమోదుచేసి అరెస్టు చేశారు. అప్పుడేకాదు అంతకు ముందు కూడా ఇలా పట్టుబడినవారిపై ఎన్నో కేసులు పెట్టారు. అయితే ఆ కేసులు ఏమయ్యాయి. కోర్టుల్లో ఏమేరకు వారికిశిక్షలు వేయించగలిగారనేది ప్రశ్నలే. అధిక శాతం కేసులు వీగిపోతున్నాయి. ఈకేసుల్లో కూడా శిక్షలు పడినవారు తిరిగివచ్చి అదే స్మగ్లింగ్‌లో పాల్గొంటున్నారు. ప్రతిసారి కూలి కోసం వచ్చి ఎర్రచందనం చెట్లను కూలగొడుతున్న కూలీలే పట్టుబడుతున్నారు తప్ప దీనివెనుక ఉన్న పెద్దలగూర్చి తెలుస్తున్నా కూడా పట్టుకోలేకపోతున్నారు. ఆ ప్రాంతంలో ఎవరిని అడిగినా ఎర్రచందనం స్మగ్లింగ్ వెనుక పాత్ర ఎవరెవరిది ఉందో కథలు కథలుగా చెప్తారు. అయినా పాలకపెద్దలు ఆ వైపు దృష్టి సారించకుండా మూలాల్లోకి వెళ్లకుండా అక్రమ స్మగ్లింగ్‌ను నిరోధించడానికి ప్రయత్నాలు చేయడం ప్రయోజనం లేకుండా పోతున్నది. ఈ స్మగ్లింగ్ ఇప్పటికిప్పుడు ప్రారంభమైంది కాదు. వాస్తవంగా ఆంధ్రప్రదేశ్‌లో కడప, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో మాత్రమే ఈ ఎర్రచందనం వృక్షాలు విస్తరించి ఉన్నాయి. వీటిని 1973లో అరుదైన వృక్షజాతుల జాబితా సైడ్స్(కన్వెన్షన్ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడింగ్ ఎన్‌డేంజర్డ్ స్పెయిస్)లోకి చేర్చారు. ఎర్రచందనం దుంగల ఎగుమతి నిషేధం అమలులోకి వచ్చింది. వాస్తవంగా పరిశీలిస్తే ఈ ఎర్రచందనానికి మనదేశంలో గిరాకీ లేదు. మార్కెట్ కూడా లేదని చెప్పొచ్చు. జపాన్, చైనా దేశాలలో ఊహించని రీతిలో డిమాండ్ ఉంది. అది అంతకంతకు పెరుగుతుండడంతో కోట్లాది రూపాయలు ఆదాయం వస్తుండడం ఎర్రచందనం దుంగలను స్మగ్లర్లు అక్రమంగా విదేశాలకు తరలించి అమ్ముకుంటున్నారు. సముద్ర మార్గాలద్వారా దేశ సరిహద్దులు దాటించేందుకు ఎప్పటికప్పుడు కొత్త వ్యూహాలను అనుసరిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో అయితే వ్యవసాయోత్పత్తుల పేరుతో బోగస్ అనుమతులను కూడా పొందుతున్నారు. చెన్నై, ముంబాయి, కొచ్చి, తదితర రేవుల నుండి కూడా సరుకు రవాణా ఓడల ద్వారా తరలిపోతున్నది. రోడ్డుమార్గాలను వదిలి పెట్టడం లేదు. ఆ చెట్లు కేవలం వెలుగొండ, శేషాచలం అడవుల్లో మాత్రమే పెరగడానికి కారణమేమిటి? ఇప్పటికీ మన శాస్త్రవేత్తలుకనుక్కోలేకపోతున్నారు. 17వందల సంవత్సరంలో బ్రిటిష్ శాస్త్రవేత్తలు ఎర్రచందనం చెట్లను దేశంలోని వివిధ ప్రాంతాలతోపాటు తమ దేశానికి కూడా తీసుకువెళ్లి పరీక్షలు జరిపారు. పెరిగినా అవసరమైన నాణ్యత రాకపోవడం ప్రయోజనం లేకుండాపోయింది. ఈ చెట్లకు ఇంత విలువ ఎందుకు వస్తున్నది? ఎందుకు ఉపయోగిస్తున్నారు అనే విషయంలో ఇప్పటికీ స్పష్టత లేదు. సంగీత పరికరాల్లో, ఆటంబాంబుల కోసం జపాన్ వీటిని కొంటున్నదని ప్రచారం జరిగినా ఆ తర్వాత అది తప్పని తేలిపోయింది. అణుఇంధనంలోనూ, శృంగార సామర్థ్యంపెంచే మందుల్లోనూ వీటిని వాడుతున్నట్లు ఊహాగానాలు వెలువడుతున్నాయి. మరొకపక్క అటు జపాన్ కానీ, ఇటు చైనా కానీ తాము ఎందుకు కొంటున్నారో ఎలా ఉపయోగిస్తున్నామనే విషయం ఏమాత్రం బయటపడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నాయి. అంతర్జాతీయ బయోడైవర్సిటీ సంస్థ అధ్యయనం ప్రకారం ఒక టన్ను ఎర్రచందనానికి చివరకు చేరేసరికి ఆరేడు కోట్ల రూపాయల వరకు పలుకుతుందని చెప్తున్నారు. అందుకే రాయలసీమలోని కొన్ని మాఫియా ముఠాలు, కొందరు ఫ్రాక్షన్ నేతలు, మరికొందరు రాజకీయ నాయకులు ఎర్రచందనం స్మగ్లింగ్‌ను వ్యాపకంగా మార్చుకున్నారు. దీనికితోడు అటవీశాఖ సిబ్బంది కొందరు వారితో చేతులు కలుపుతున్నట్లు ఆరోపణలున్నాయి. చట్టాల్లోని లొసుగులు కూడా స్మగ్లర్లపాలిట వరాలుగా మారుతున్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర పాలకులు కళ్లుతెరవాలి. కడుపు కూటి కోసం ఎర్ర చందనం చెట్లను కూలగొడుతున్న కూలీలు పాత్రధారులే. వీరి వెనుక ఉన్న సూత్రధారులను బయటకు తీసి మూలాలపై చర్యలు తీసుకుంటేనే ఈ స్మగ్లింగ్ కొంతవరకైనా ఆగుతుంది.



దేనినైనా ఆశించబోయే ముందు అందుకు కావలసిన అర్హతను సంపాదించుకో.

బర్ట్రండ్ రస్సెల్



తెలిసినవాడు సత్యం కోసం వాడిగా వేడిగా వాదిస్తాడు. తెలియనివాడు తన అభిప్రాయం కోసం వాదిస్తాడు.

టాల్‌స్టాయ్

## ప్రజావాక్కు



### అఖిలపక్ష సమావేశం జరపాలి!

అదానిజగన్ ముడుపుల వ్యవహారంలో న్యాయ విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని పలు రాజకీయ పక్షాలు, మేధావులు ముక్త కంఠంతో కోరుతున్నారు. పత్రికల్లో వస్తున్న కథనాలు పరిశీలిస్తే వైకాపా అయిదు సంవత్సరాలపాలనలో అనేక కుంభకోణాలు జరిగినట్లు స్పష్టంగా తెలుస్తుంది. ఆధారాలతో సహా కేంద్ర పెద్దలకు, నేర దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదులు చేసినా చర్యలు మృగ్యం! మరి ఈ చీకటి బాగోతాల్లో ఎవరి పాత్ర ఏమిటో అర్థం కాకుండా ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఓ సిట్టింగ్‌జడ్జిచేత గత అయిదుసంవత్సరాల్లో అదానీ సంస్థలతోనేరుగా, పరోక్షంగా జరిగిన ఒప్పందాలు, నిర్ణయాలపై న్యాయ విచారణ జరిపించి వాస్తవాలు నిగ్గు తీయాలి. రాజకీయాధికారంతో ప్రజాధనం కొల్లగొట్టడం వ్యవస్థల ఉనికికే ప్రమాదకరం!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### ట్రాఫిక్ సమస్యలను అధిగమించాలి

చాలా ఏళ్లకిందట ప్రభుత్వం ఎన్నోకోట్ల రూపాయలు వెచ్చించి తార్నాక కూడలి వద్ద ఒక సన్న ఫ్లైఓవర్ కట్టింది. ఇది మెట్టుగూడా నుండి హబ్సిగూడ వెళ్లే బళ్లు కూడలి దగ్గర ఆగకుండా వెళ్లడానికి అవకాశంవుంది. దీనివల్ల ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి లాలాపేటవెళ్లే బళ్లు ఫ్లైఓవర్ కింద నుంచి నేరుగావెళ్లవచ్చు. కానీఈబళ్ళనితిన్నగా వెళ్లనివ్వట్లేదు. ఉస్మానియా నుంచి లలాపేట వెళ్ళే బళ్లు మెట్టిగూడ వెపు వెళ్లి మెట్రోస్టేషన్ తరువాత గీటర్న్ తీసుకుని తిరిగి కూడలి వద్దకు వచ్చి లాలపేట వెళ్ళాలి. దీనితో టర్నింగ్ పాయింట్ వద్ద ట్రాఫిక్ జామ్ ఎంతో అమూల్యమైన పెట్రోల్ వృధా.

-నరసింహా, లాలాపేట

### వృద్ధ నేతలు తప్పుకోవాలి

వర్తమాన రాజకీయాలను వృద్ధనేతలే నడిపిస్తున్నారు. పార్టీ వ్యవహారాలన్నీ వీరి కనుసన్నలలోనే సాగుతున్నాయి. ఎన్నికల సమయంలో బహిరంగ సభలు, రోడ్‌షోలలో పాల్గొంటు ప్రచారం కూడా వీరే చేస్తున్నారు. పార్టీని గెలిపించే బాధ్యతను తామే భుజాలపై వేసుకుంటున్నారు. ఒకవయసు వచ్చాక ఎటువంటి పదవుల్లోను ఉండకూడదనే నియమంపెట్టుకుని కూడా వీరుఇలాంటి పనులు చేస్తున్నారు. పదవులను పట్టుకుని వేలాడుతున్నారు.

-ఎమ్.ఎస్ శర్మ, హైదరాబాద్

### రైలు ప్రయాణం సులభతరం

కొవ్వూరు రాజమండ్రిల మధ్య గోదావరి నదిపైదాదాపు మూడు కిలోమీటర్లు పొడవు కలిగిన రైల్ కమ్ రోడ్ బ్రిడ్జిని 1974 లో అప్పటి రాష్ట్రపతి ఫక్రుద్దీన్‌ఆలీ అహ్మద్ ప్రారంభోత్సవం చేసి ఈ నవంబరుకు యాభై ఏళ్లు పూర్తి అయింది. దీని వల్ల రైళ్ల రాకపోకలు క్రమబద్ధీకరణ జరిగింది. అంతకు ముందు బ్రిటిష్‌వారుదాదాపు 150ఏళ్లక్రితం కొవ్వూరు గోదావరి స్టేషన్ల మధ్య నిర్మించిన హావలాక్ బ్రిడ్జిని మూసివేసిన తరువాత బాణం ఆకారంలో కట్టిన బ్రిడ్జ్‌వల్ల రైలు ప్రయాణం మాత్రమే చేయవలసి వచ్చేది. రైల్ కమ్ రోడ్డు బ్రిడ్జివల్ల ప్రయాణాలు ఇంకా సులభతరం అయింది. ఇంతకు ముందు రావులపాలెం ద్వారా రాజమండ్రి వైపు వెళ్లవలసి వచ్చేది. ప్రతీఏటా వీటి నిర్వహణ తప్పక చేయాలి. లేకపోతే గోదావరి మీద నీటి ప్రయాణం చేయాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### ఉపాధ్యాయులు జాతి నిర్మాతలు

భావి భారతం రూపుదిద్దుకునేది తరగతి గది నాలుగు గోడల మధ్యే. ఇప్పటికీ లక్షలమంది పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలపై ఆధారపడుతున్నారు. పోటీ పరీక్షలను జయించి వచ్చిన ప్రభుత్వ ఉపాధ్యాయుల నైపుణ్యాలపై ఎవ్వరికీ సందేహాలు లేవు. కానీ తరచుగా ప్రభుత్వం సర్వేలు, జనగణన, ఎన్నికలు లాంటి విద్యేతర కార్యక్రమాలకు ప్రభుత్వ ఉపాధ్యాయులను వాడుకోవడం వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. అలాగే ప్రభుత్వ విద్యా వ్యవస్థలో కూడా అనేక ఉపాధ్యాయ కేంద్రీకృత సమావేశాలను తగ్గించి బోధనకే ఉపాధ్యాయుల సేవలను వినియోగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-ఎం.ముత్యంరెడ్డి ,అందె ,సిద్ధిపేట జిల్లా

### కొత్త టీచర్లతో ప్రభుత్వ బడులకు ఊరట

పదకొండువేల అరవై రెండు టీచర్ పోస్టులకు పరీక్షలు నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా కేవలం 70 రోజుల్లోనే నియామక ప్రక్రియ పూర్తి చేసి అటు నిరుద్యోగుల కుటుంబాల్లో ఇటు ప్రభుత్వ బడుల్లో అభ్యసించే విద్యార్థుల భవిష్యత్‌కి కొత్త వెలుగులు తీసుకువచ్చారు. కొత్త టీచర్లతో కలిపి రాష్ట్రంలో 1.20 లక్షల మంది ఉపాధ్యాయులు ఉన్నారు. ఇటీవల టీచర్ల ప్రమోషన్స్ ద్వారా ఏర్పడిన ఖాళీలు, పదవి విరమణ ద్వారా ఏర్పడిన ఖాళీలు కలిపి మరొక 15వేల ఖాళీలున్నాయి. టీచర్లుంటేనే బడులు సక్రమంగా నడుస్తాయి.

-ఆర్.మోహన్‌రావు, హైదరాబాద్

మనవి: ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# అల్పసంఖ్యాక వర్గాలపై వివక్ష ఇంకెన్నాళ్లు?

**అల్పసంఖ్యాక వర్గాల కోసం ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలి. విద్యాసంస్థలలో,వసతి గృహాలలో అధిక సం ఖ్యాక వర్గాలకు కల్పించినట్లే అల్పసంఖ్యాక వర్గాల వారికి కూడా ప్రార్థన చేయడానికి, పూజచేయడానికి వసతి కల్పించాలి, హిందూ, బౌద్ధ, క్రైస్తవ సంక్షేమ ధార్మిక సంస్థలకు ఆస్తి బదిలీ చట్టం అమలు చేయాలి. ప్రాచీన భాషలైన పాలీ సంస్కృత విద్యా మండలిని ఆధునీకరించి సరైన నిధులు కేటాయించాలి. ఏ దేశంలో నైనా మతసహనం ఉన్నప్పుడే ప్రజలందరూ సుఖశాంతులతో ఉండగలరు. లేనియెడల అశాంతికి గురయితే ఆ దేశమునుగడే ప్రశ్నార్థకమవుతుంది. మతం ఎప్పుడూ చెడ్డది కాదు అన్ని మతాలు సమానమే కానీ వాటిని ఆచరించే వారి మదిలో అసమానతలు ప్రజ్వరిల్లినప్పుడు విపరీత ధోరణులు మనిషిని పతనం చేస్తాయి.**

డా. కావలి చెన్నయ్య

క్యూబా మాజీ అధ్యక్షుడు ఫిడేల్ క్యాస్ట్రో నేను హిమాలయాలను చూడలేదు కానీ షేక్ ముజిబుర్ రెహమాన్‌ను చూశాను. వ్యక్తిత్వంలో, ధైర్యంలో అతను హిమాలయాలంతటివాడు. ఆ విధంగా హిమాలయాలను చూసిన అనుభవం నాకు ఉన్నది' అన్నాడు అలాంటి నేత జాతిపితగా ఉన్న దేశం బంగ్లాదేశ్. ఇలాంటి దేశంలో ఒక అల్పసంఖ్యాక వర్గం ప్రజలను, వారి హక్కులను హరించి వేయాలని చూస్తున్న ప్రస్తుత బంగ్లాదేశ్ కొందరు అతివాద ప్రజలు బాధ్యతాయుతమైన ప్రభుత్వం ఎందుకిలా ప్రవర్తిస్తున్నాయి. విదేశీ శక్తుల హస్తమా? లేక ఆ దేశంలోనే ఆ మతం వారు తప్ప ఇతర మతాలు ఉండకూడదు అనే అతివాద ధోరణా? ఈ రకమైన ఆలోచనా ధోరణి ఎక్కడికి దారితీస్తుంది? ప్రపంచ శాంతి నెలకొంటుందా? బంగ్లాదేశ్ ఇస్లామిక్ దేశమా? లేక ప్రజాస్వామ్యమా? గమనించాల్సిన విషయం బంగ్లాదేశ్ రాజ్యాంగంలో లౌకికవాదం ప్రస్తావన ఉన్నప్పటికీ 1980 లో ఇస్లామిక్ దేశంగా ప్రకటించారు. కానీ 2010 బంగ్లాదేశ్ అత్యున్నత న్యాయస్థానం ఈ విధంగా తెలిపింది 'మనం 1972లో రాసుకున్న రాజ్యాంగంలో లౌకిక వాదం భావన ఇప్పటికీ అలాగే ఉన్నది'. కానీ లౌకిక వాదంపై ప్రభుత్వ భావన, నిబద్ధత ప్రశ్నార్థకంగా ఉంది అని పేర్కొన్నది. బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను బట్టి అల్పసంఖ్యాకుల నిర్మూలణకు గట్టి ప్రయత్నాలు జరుగుతున్నట్లు అనిపిస్తున్నది. కారణం షేక్‌హసీనా ప్రభుత్వం పతనమైన నాటినుండి ఇప్పటివరకు అల్పసంఖ్యాకులపై అనేకమైన దాడులు జరిగాయి. ఆస్తులు కొల్లగొట్టబడ్డాయి. మానప్రాణాలు దోచుకోబడ్డాయి. హత్యలకు అంతులేకుండా పోయింది. 'కలలో సైతం శత్రువుకు హాని చేయవద్దని చెప్పిన గొప్ప ధర్మం ఇస్లాం' అలాంటి ధర్మాచరణ కలిగిన దేశంలో కేవలం కొందరివల్ల అందరివల్ల కాదు అపఖ్యాతి మూట గట్టుకుంటున్నది. నాటి తూర్పు పాకిస్థాన్ ప్రస్తుత బంగ్లాదేశ్‌లో బెంగాలీ భాష స్వాభిమానంగా నాటి పశ్చిమ పాకిస్థాన్ నేటి పాకిస్థాన్ పాలకుల సైనిక అణిచివేతల నియంతృత్వానికి వ్యతిరేకంగా ప్రత్యేక బంగ్లాదేశ్ కోసం అంతర్యుద్ధం జరుగుతున్న సమయంలో ఆకలితో అలమటిస్తున్న ఎందరో బంగ్లాదేశీయులకు అన్నంపెట్టి ఆకలి తీర్చి అక్కున చేర్చుకున్నది ఇస్కాన్ సంస్థ. ఆ సంస్థ మూలాలు కూడా బంగ్లాదేశ్‌లోనే ఉండడం శోచనీయం. 18.2.1486 పాల్గుణ పౌర్ణమి సంధ్యా సమయాన సచిదేవి జగన్నాథ మిశ్రా పుణ్య దంపతులకు 8 మంది పిల్లలు పుట్టి వెనువెంటనే చనిపోయారు. కాని ఆఖరు 9వ సంతానంగా జన్మించిన విశ్వంబర మిశ్రా/నిమాయి (వేప చెట్టు కింద జన్మించినందున తోటి పిల్లలు పిలిచిన పేరు) గౌరాంగుడు. (తెల్లగా నిగనిగలాడుతూ అందంగా ఉన్నవాడు) శ్రీ కృష్ణ చైతన్య మహాప్రభు నాటి శ్రీహత్త లేదా నేటి సిల్హెట్ నగరం బంగ్లాదేశ్‌లో జన్మించి, స్వామిఈశ్వర పూరిచేత మంత్రోపదేశం స్వామి కేశవ భారతి చేత సన్యాసోపదేశం పొంది, గౌడియా వైష్ణవము స్థాపించి, భక్తి యోగం, అచింత్య భేదఅభేదా తత్వాలను బోధించి 14.6.1534లో 48వ ఏటా నేటి ఒరిస్సాలోని పూరీలో కృష్ణైక్యం చెందాడు. కొందరు ఇతడి జన్మస్థానం నవద్వీప్ నగరం, నదియా జిల్లా పశ్చిమ బెంగాల్‌అని కూడా నమ్ముతారు. ఆ కృష్ణచైతన్యుని తత్వము నుండి పుట్టినదే ఇస్కాన్ (ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణ కాన్షియస్నెస్)ను తిదిభక్తి వేదాంత స్వామి ప్రభుపాద స్థాపించాడు. బంగ్లాదేశ్‌సనాతన జాగరణ్ మంచ్ అధికార ప్రతినిధిగా ఉన్న చిన్మయి కృష్ణ దాస్ బ్రహ్మచారి ప్రభు కూడా ఇస్కాన్ ప్రతినిధి. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ, తాత్కాలిక ప్రభుత్వ సారథి మహమ్మద్ యూనస్‌ప్రభుత్వం అల్పసంఖ్యాక ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ ఎన్నో ర్యాలీలు నిర్వహించాడు. హిందూ ఇతర అల్పసంఖ్యాక



వర్గాలు శాంతియుతంగా ప్రజాస్వామ్యపద్ధతిలో నిర్వహిస్తున్న నిరసనలో భాగంగా అక్టోబర్25వ తారీఖున లాల్దిఘిలో జరిగిన ర్యాలీలో బంగ్లాదేశ్ జాతీయ జెండా కంటే ఇస్కాన్ జెండాఎత్తుగా ఎగురుతుండడాన్ని చూపిస్తూ 30.10.2024 నాడు చిన్మయ కృష్ణ దాసు బ్రహ్మచారి సహా 19 మందిపై చిట్టా గాంగ్ నగరంలోని కోత్వాలి పోలీస్‌స్టేషన్లో దేశద్రోహం కేసు నమోదయింది. అంటే చిన్నచిన్న పొరపాట్లను సైతం భూతద్దంలో చూపిస్తూ హిందూ ఇతర అల్పసంఖ్యాక ప్రజలను, సంఘాలను ఉక్కుపాదం కింద నలిపి వేస్తున్నారని ఇట్టే అర్థమవుతుంది. సోమవారం చిట్టాగాంగ్ వెళ్లేందుకు దేశ రాజధాని ఢాకాలోని హజ్రత్ షా జలాల్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న కృష్ణ దాసును నిర్బంధంలోకి తీసుకున్నారు. ఫలితంగా దేశ రాజధానిలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఖైదీలను తీసుకెళ్లే వాహనంలో కృష్ణ దాస్‌ను ఎక్కించగానే అక్కడ పెద్దసంఖ్యలో గుమగుడిన కృష్ణదాస్ అభిమానులు వెంటనే ఆయనను విడుదల చేయాలని వాహనానికి అడ్డుతగులుతూ ప్రతిఘటించడం మొదలుపెట్టారు. బంగ్లాదేశ్ పోలీసులు నిరసనకారులపై భాష్పవాయు గోళాలు ప్రయోగిస్తూ లాఠీచార్జ్ చేస్తూ చదరగొట్టారు. ఈ ఘర్షణల్లో ఎంతోమందికి గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన చిట్టా గాంగ్ బార్‌అసోసియేషన్‌కు చెందిన 32ఏళ్ల సైఫుల్ ఇస్లాంను ఆసుపత్రికి తరలిస్తుండగా మరణించాడు. కానీ చిట్టా గాంగ్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు నజీమ్ ఉద్దీన్ చౌదరి, కృష్ణ దాస్ అనుచరులే సైఫుల్‌ను కొట్టిచంపారని ఆరోపించాడు. ఈ వార్త విని అతివాద అధిసంఖ్యాకులు అల్పసంఖ్యాకులపై మళ్లీ దాడులకు పాల్పడేటట్లు చేయడానికి కొందరు ప్రయత్నిస్తున్నారని తెలుస్తుంది. పోలీసులు, నిరసనకారుల తోపులాటలో గాయపడిన కొందరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలుస్తున్నది. గమనించాల్సిన విషయం ఏంటంటే బంగ్లాదేశ్‌లోకానీ ఏ ఇతర ముస్లిం దేశాలలోని ముస్లింలపై ముస్లిమే తరులు దాడిచేసే పరిస్థితుల్లో లేరు. దాడి చేసిన ఘటనలు కూడా జరిగినట్లు ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకుమచ్చుకైనా తెలియదు. బంగ్లాదేశ్‌లో ఎన్నో తీవ్రవాద సంస్థలు జాతి వ్యతిరేక కార్యకలాపాలు సాగిస్తున్న మహమ్మద్ యూనస్ ప్రభుత్వం చూసిచూడనట్లు ఉంటుంది. కారణం వారు అధిక సంఖ్యాకులు. ఇస్కాన్ సంస్థకు ప్రపంచంలోని ఏ ఇతర తీవ్రవాద లేదా ఉగ్రవాద సంస్థతో కానీ సంబంధాలు ఉన్నట్లు గాని ప్రపంచంలో ఎవరునమ్మరు. ఎన్నో మానవ ప్రయోజన కార్యక్రమాలు నిర్వహిస్తూ బంగ్లాదేశ్ అభివృద్ధికి తోడ్పడుతున్న సంస్థ ప్రతినిధిపై దేశద్రోహం కేసుమోపడంఅన్యాయం. బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన షేక్ హసీనా ప్రభుత్వాన్ని కూలదోసి అక్రమంగా అధికారాన్ని చేతబట్టిన ప్రస్తుత ప్రభుత్వం అల్పసంఖ్యాక హిందూ వర్గాలపై ఎన్నో ఆకృత్యాలకు పాల్పడుతుందనడానికి ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు నిదర్శనం. దేశద్రోహారోపణలపై నిర్బంధానికి గురైన కృష్ణదాస్ ప్రభుకు మంగళవారం చట్టోగ్రాం స్థానిక న్యాయస్థానం పెండింగ్లో ఉన్న కేసులను విచారించాల్సి ఉన్నందున బెయిల్ నిరాకరించడం జరిగిందనిన్యాయస్థానం తెలియజేసింది. దీనిపై మన దేశం ఆందోళన వెలిబుచ్చింది. తక్షణమే కృష్ణదాసును విడుదలచేయించాలని, అల్పసంఖ్యాక హిందువులకు రక్షణ కల్పించాలని కోరింది. అల్పసంఖ్యాకులు కృష్ణదాస్ మైనార్టీల రక్షణకై చేస్తున్న న్యాయమైన 8 ప్రతిపాదనలు అధికార బంగ్లాదేశ్ ప్రభుత్వానికి కంటగింపుగా ఉన్నాయి. ఆ ప్రతిపాదనలను ఒకసారి పరిశీలిస్తే దేశంలోని మైనార్టీలపై దాడులు, నేరాలకు పాల్పడేవారిని విచారించేందుకు ప్రత్యేక న్యాయస్థానాన్ని ఏర్పాటుచేయాలి. ఈ ఘటనల్లోనీ బాధితులకు పునరావాసం పరిహారం తప్పకుండా కల్పించాలి. అల్పసంఖ్యాకుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలి. అల్పసంఖ్యాక వర్గాల కోసం ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలి. విద్యాసంస్థలలో, వసతి గృహాలలో అధిక సంఖ్యాక వర్గాలకు కల్పించినట్లే అల్పసంఖ్యాక వర్గాల వారికి కూడా ప్రార్థన చేయడానికి, పూజచేయడానికి వసతి కల్పించాలి, హిందూ, బౌద్ధ, క్రైస్తవ సంక్షేమ ధార్మిక సంస్థలకు ఆస్తి బదిలీ చట్టం అమలుచేయాలి. ప్రాచీన భాషలైన పాలీ సంస్కృత విద్యా మండలిని ఆధునీకరించి సరైన నిధులు కేటాయించాలి. ఏ దేశంలో నైనా మతసహనం ఉన్నప్పుడే ప్రజలందరూ సుఖశాంతులతో ఉండగలరు. లేనియెడల అశాంతికి గురయితే ఆ దేశమునుగడే ప్రశ్నార్థకమవుతుంది. మతం ఎప్పుడూ చెడ్డది కాదు అన్ని మతాలు సమానమే కానీ వాటిని ఆచరించే వారి మదిలో అసమానతలు ప్రజ్వరిల్లినప్పుడు విపరీత ధోరణులు మనిషిని పతనం చేస్తాయి. ●

# ఉపాధ్యాయులకు బోధనేతర పనులెందుకు!


వాసిలి సురేష్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయులు ప్రతీరోజూ స్కూలు మొదలైనప్పటి నుంచి స్టూడెంట్ అటెండెన్స్, ఐఎంఎంఎస్ యాప్‌లో మధ్యాహ్న భోజన పథకం అమలు ఫోటోలు అప్లోడ్, టాయిలెట్స్ ఇన్స్పెక్షన్, ఉపాధ్యాయులకు ఫేషియల్ అటెండెన్స్ ఇలాంటివి రోజూ పాఠశాల సమయంలో చేయవలసి ఉంటుంది. దీంతో ఎక్కువగా బోధనా సమయం వృధా అవుతుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ఇంటర్నెట్ సిగ్నల్ సరిగా లేనిచోట ఉపాధ్యాయులు మొబైల్‌ఫోన్ ద్వారా డేటాయాప్స్‌లో అప్లోడ్ చేయడానికి అధిక సమయం పడుతోంది. దీంతో ఎక్కువ సమయం వృధా అవుతోంది. పాఠశాల స్థాయిలో బోధనకు ఆటంకం కలిగిస్తున్న వివిధ రకాల యాపులను, ఆన్లైన్ పనులను రద్దుచేయాలని ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. పాఠశాలలో నిత్యం ఉపాధ్యాయులు బోధనేతర పనులతో సతమతమవుతూ బోధనకు దూరమవుతున్న సంగతి అందరికి తెలిసిందే. గత ప్రభుత్వంలో ఉపయోగించిన అన్నిరకాల యాప్స్ ప్రస్తుతం కూడా వినియోగంలో ఉన్నాయి. ప్రస్తుత ప్రభుత్వం ఉపాధ్యాయులపై ఉన్న యాప్స్ భారం తగ్గించి ఉపాధ్యాయులను కేవలం బోధనకే పరిమితం చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ, యాప్స్‌భారం తగ్గించడానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదు. రకరకాల యాపులు డిజిటల్ పనుల వలన బోధన కుంటుపడుతున్నది. ఉపాధ్యాయుడు పాఠశాలలోకి వచ్చిన వెంటనే ఫేషియల్ అటెండెన్స్, విద్యార్థుల హాజరుకు సంబంధించి వివరాలుయాప్లో నమోదు చేయాలి. విద్యార్థుల హాజరును ఉదయం 9గంటల 30నిమిషాలు లోపు యాప్లో నమోదు చేయాల్సి ఉంది. ఇది ముగిసిన తర్వాత పది గంటల ముప్పై నిమిషాల తర్వాత మరుగుదొడ్ల ఇన్స్పెక్షన్ ఫామ్ పూర్తి చేసి సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. మరుగుదొడ్లకు సంబంధించి ఫోటోలను సమీప సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్, స్కూలు అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రత్యేక యాప్లో అప్లోడ్ చేయాల్సిఉన్నా, అధిక శాతం పాఠశాలల్లో ఆ పనికూడా ఉపాధ్యాయులే చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. బియ్యం, చిక్కీలు, గుడ్లు ,రాగి జావ సంబంధించిన వివరాలు యాప్‌లో అప్లోడ్ చేయడం, విద్యార్థుల అసెస్మెంట్ టెస్ట్‌మార్కులను ప్రతి తరగతి ఉపాధ్యాయుడు ఫేషియల్ అటెండెన్స్‌యాప్లో ఎంటర్ చేయాలి. మధ్యాహ్న భోజనానికి సంబంధించి ఐఎంఎంఎస్ యాప్లో గుడ్లు, చిక్కీస్, భోజనం వడ్డింపు తదితర వివరాలను అప్లోడ్ చేయాలి. ఇలాంటి బోధనేతర పనులతో ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురౌతున్నారు. డిజిటల్ అసిస్టెంట్ చేయాల్సిన పనులన్నీ ఉపాధ్యాయులతోచేయించడం జరుగుతోంది. మరోవైపు విద్యాశాఖాధికారులు వంద శాతం అపార్ ఐడీలు సృష్టించమని ఉపాధ్యాయులపై ఒత్తిడి తెస్తున్నారు. ఆపార్‌కార్డు జారీప్రక్రియలో ఆధార్‌వివరాలు, స్కూలు రికార్డులలో ఉన్న వివరాలు సరిపోకపోవడంతో ఉపాధ్యాయులకు తలనొప్పిగా మారింది. ఆధార్ వివరాలు అప్డేట్ కోసంతల్లిదండ్రులు, పిల్లలు ఆధార్‌సవరణ కేంద్రాలు, అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ●

# స్త్రీ, పురుష వేతన వ్యత్యాసం తగ్గేదెప్పటికి?

డి. జయరాం

ప్రపంచంలో అన్ని ప్రాంతాలలో మహిళలు పురుషుల కంటే తక్కువ వేతనం పొందుతున్నారు. లింగపరంగా సమానపనికి సమాన వేతనం పొందలేకపోవడాన్ని లింగ వేతన వ్యత్యాసం అంటారు. సరళంగా చెప్పాలంటే ఒకే ఉద్యోగాలు చేసే స్త్రీ, పురుషుల మధ్య సంపాదనలో సగటు వ్యత్యాసం. ఒకే రకమైన ఉద్యోగానికి పురుషుల కంటే మహిళలు తక్కువ సంపాదించడం వల్ల మాత్రమే లింగవేతన వ్యత్యాసం ఏర్పడదు. ఒక్కోసారి మహిళలు తక్కువ సంఖ్య లో సీనియర్ ఉద్యోగాల్లో ఉండడం వలన లింగవేతన వ్యత్యాసం ఉండొచ్చు. వేతన సమానత్వం ప్రతి ఒక్కరికీ ప్రయోజనం చేకూరుస్తుంది. లింగవేతన వ్యత్యాసం మొత్తం ఆర్థిక వ్యవస్థలను ప్రభావితం చేస్తుంది. మహిళలకు సమానమైన వేతనం ఇచ్చినప్పుడు, వారి పెరిగిన ఆర్థిక భద్రత అధిక ఖర్చు శక్తికి దారితీసి స్థానిక ఆర్థిక వ్యవస్థలను పెంచి జాతీయ వృద్ధికి దోహదంచేస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా లింగ వేతన వ్యత్యాసం సుమారు 20శాతంగా ఉంటుందని అంతర్జాతీయ అధ్యయనాల అంచనాలు తెలుపుతున్నాయి. పూర్తి సమయం పనిచేసే మహిళలు ఇప్పటికీ పురుషుల కంటే 15శాతం తక్కువ సంపాదిస్తున్నారు. లింగవేతన వ్యత్యాసంపై లింగ అసమానతల ప్రభావం ఉంటుంది. వరల్డ్ ఎకనామిక్ ఫోరం జెండర్ గ్యాప్ ఇండెక్స్ రిపోర్ట్ 2024 ప్రకారం లింగ అంతరం 68.5శాతానికి తగ్గింది. మనుగడలో లింగవ్యత్యాసం 96శాతం, ఆర్థిక ప్రమేయం అంతరం 60.5శాతం తగ్గింది. ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగం చేస్తున్న మహిళల్లో కేవలం 28శాతం మంది మాత్రమే వేతనంతో కూడిన ప్రసూతి సెలవులను అనుభవిస్తున్నారని అంచనా. 1981లో ఎయిర్ ఇండియా వర్సెస్ నర్గేష్ మీర్జా కేసులో భారత సుప్రీం కోర్ట్ ఇచ్చిన కీలకమైన తీర్పు కార్యాలయాల్లో లింగ ఆధారిత వివక్షతను గుర్తించి సరిదిద్దడానికి తొలి అడుగని చెప్పవచ్చు. ఎయిర్ ఇండియా మహిళా క్యాబిన్ సిబ్బంది ఉద్యోగులలో ఎవరైనా గర్భం దాల్చినచో వారు తప్పనిసరిగా పదవీ విరమణ చేయాలనే నిబంధనను సవాల్‌చేస్తూ నెర్గేస్ మీర్జా సుప్రీంకోర్టు తలుపు తట్టారు. సుప్రీం తన తీర్పులో నిబంధన రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, ఆర్టికల్ 21 ప్రకారం ప్రాథమిక హక్కుల ఉల్లంఘనగా భావించి నిబంధనను కోర్టు కొట్టివేసింది. ఇది మన దేశంలో ఉపాధి చట్టం, లింగ సమానత్వం, రాజ్యాంగ సూత్రాల అన్వయంపై చర్చలకు ఈ కేసు కీలకమైన సూచనగా మిగిలిపోయింది. లింగవేతన వ్యత్యాసానికి లింగ అసమానతలు ఒక కారణం. అసంఘటిత రంగంలో వలసమహిళలు వారికుండే పరిస్థితులవల్ల తక్కువ వేతనానికే పనిచేస్తున్నారు. గృహ బాధ్యతలు ఎక్కువగా ఉండే మహిళలు పార్ట్ టైమ్ ఉపాధికే పరిమితం కావడం వలన తక్కువ వేతనం పొందుతున్నారు. పిల్లలున్న మహిళలు ఈ అసమానతలకు



ఎక్కువగా గురవుతారు. దీనిని మాతృత్వ శిక్ష అని కూడా పిలుస్తారు. సబ్ సహారా ఆఫ్రికా, దక్షిణాసియాలో పిల్లలు ఉన్న మహిళలకు లింగ వేతన వ్యత్యాసం వరుసగా 31 శాతం, 35 శాతంగా ఉండగా పిల్లలు లేని మహిళలకు 4 శాతం, 14శాతంగా ఉంది. జెండర్ స్టీరియోటైప్స్ (అనాదిగా వస్తున్న ఆచారాలు), వివక్షతో కూడిన నియామకపద్ధతులు, ప్రమోషన్ నిర్ణయాలు కూడా వేతన అసమానతలకు దోహదం చేస్తున్నాయి. 2023-24లో యుఎన్డిపి విడుదల చేసిన లింగ అసమానత సూచిక (జిఐఐ)2022లో 193దేశాల్లో భారత్ 0.437 స్కోరుతో 108వ స్థానంలో ఉంది. జూలై 2022 నుండి జూన్ 2023 మధ్య సంవత్సరంలో ఒక నెలలో భారతీయ పురుషుడు సగటు జీతం రూ.20,666 ఉండగా మహిళకు రూ.15,722.25ఉంది. ఐఐఎం అహ్మదాబాద్ అధ్యయనం ప్రకారం ఒకే విధమైన పనిలో మహిళలు, పురుషుల కంటే 2.2శాతం తక్కువ సంపాదిస్తున్నారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం నివేదిక ప్రకారం భారతీయ పురుషులురూ.100సంపాదిస్తే మహిళలుకేవలం రూ.40 మాత్రమే సంపాదిస్తున్నారు. ప్రపంచ లింగ అసమానత నివేదిక 2022అంచనాల ప్రకారం మన దేశంలో శ్రామిక ఆదాయంలో పురుషులు 82సంపాదిస్తుండగా మహిళలు 18 సంపాదిస్తున్నారు. ఇది గణనీయమైన లింగ వేతన వ్యత్యాసాన్ని ప్రతిబింబిస్తుంది. దేశంలో మహిళలు తరచుగా ఇంటి పనులు, శిశు సంరక్షణ, వృద్ధుల సంరక్షణ వంటి కంటికి కనిపించని శ్రమ వలన ఈ వేతన వ్యత్యాసం ఏర్పడుతుంది. ఇది పేదరికానికి దోహదం చేస్తుంది. లింగ వేతన వ్యత్యాసం వివిధ కారకాలచే ప్రభావితమైన సంక్లిష్ట సమస్య. సమాన వేతనం సాధించడం అనేది మానవ హక్కులు, లింగ సమానత్వానికి ఒక ముఖ్యమైన మైలురాయి లాంటిది. లింగ వేతన అంతరాన్ని తొలగించడానికి, శ్రామికశక్తిలో మహిళలు పూర్తిగా, సమానంగా పాల్గొనకుండా నిరోధించే అడ్డంకులను తొలగించే సాంస్కృతిక మార్పులు చేయాలి. ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ కార్మికసంస్థతో సహా సభ్యదేశాలు, పౌరసమాజం, మహిళా కమ్యూనిటీ ఆధారిత సంస్థలు, స్త్రీవాద సమూహాలు, వ్యాపార సంస్థల యాజమాన్యాలు సహకరించాలి. సమాన పని విధానాలకు సమాన వేతనాన్ని అమలు చేయడం, నాయకత్వస్థానాల్లో లింగ వైవిధ్యాన్ని ప్రోత్సహించడం, వేధింపులు వివక్ష లేనిపని జీవిత సమతుల్యత, సురక్షితమైన పని వాతావరణాలకు మద్దతు ఇచ్చే పనిప్రాంత విధానాలను అమలుచేయాలి. గృహ, వృత్తిపరమైన విధుల్లో ఇద్దరూ చురుకుగా పాల్గొనే వాతావరణాన్ని పెంపొందించాలి. క్రియాశీల ఉద్యోగాలలో మహిళలను నియమించాలి. వేతన నిర్ణయాలలో పారదర్శకత పాటించాలి. వివక్ష, వేధింపుల కోసం జీరోటాలరెన్స్ విధానాన్ని అమలు చేయాలి. మన దేశంలో ఈవ్యత్యాసాన్ని తగ్గించడానికికనీస వేతనాల చట్టం (1948), సమాన వేతన చట్టం (1976), వేతనాలపై 2019కోడ్ వంటి మైలురాయి చట్టాలతో లింగవేతన వ్యత్యాసాన్ని పరిష్కరించడానికి కేంద్రం చట్టబద్ధమైన చర్యలు చేపట్టింది. 2017లో పెద్ద సంస్థల్లోని మహిళలకు ప్రసూతి సెలవులను 26 వారాలకు పొడిగించేందుకు మెటర్నిటీ బెనిఫిట్ చట్టం సవరించబడింది. భారత క్రికెట్ నియంత్రణ మండలి పే ఈక్విటీ విధానాన్ని ప్రవేశపెట్టడం ద్వారా పురుష, మహిళా క్రికెటర్లకు సమాన మ్యాచ్ ఫీజులను నిర్ధారించడం ద్వారా ఒక ఉదాహరణగా నిలిచింది. మహిళా శక్తి కేంద్రం (ఎమ్మెస్కే) ఉపాధి అవకాశాల ద్వారా గ్రామీణ మహిళల సాధికారతను లక్ష్యంగా పెట్టుకుంది. నేషనల్ క్రెచ్ స్కీమ్ చిన్నపిల్లలు ఉన్న తల్లులకు మహిళలు ఉపాధిని కొనసాగించడానికి వీలు కల్పిస్తుంది. ●



# ఇస్కాన్‌పై నిషేధానికి బంగ్లా హైకోర్టు తిరస్కృతి

## హిందూ మైనార్టీల పరిరక్షణ ప్రభుత్వ బాధ్యత

**ఢాకా,నవంబరు 28:** మైనార్టీలను పరిరక్షించాల్సిన బాధ్యత అధికారంలో ఉన్న ప్రభుత్వానిదేనని మానవహక్కుల ఉల్లంఘనలపైకఠిన చర్యలు తీసుకోవాలని బంగ్లాదేశ్ హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. అంతేకాకుండా ఇస్కాన్‌ను నిషేధిత సంస్థల్లో ప్రకటించాలన్న పిటిషన్‌ను కూడా కొట్టివేస్తూ నిషేధిత జాబితాలో ప్రకటించలేమని స్పష్టంచేసింది. అలాగే దేశంలో ఇస్కాన్ కార్యకలాపాలపై కూడా ఆంక్షలు విధించలేమని వెల్లడించింది. హిందూ పూజారి చిన్మయ కృష్ణదాస్‌ను దేశద్రోహ నేరం కింద అరెస్టు చేసిన కొద్దిరోజులకు ఇస్కాన్‌ను నిషేదించాలంటూ దాఖలుచేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేసింది. ఇందుకు సంబంధించి ఇస్కాన్ ప్రకటనలున్న కొన్ని దినపత్రికల ప్రకటనలను కూడా కోర్టుకు నివేదించారు. ఇస్కాన్ ఇటీవలి కార్యకలాపాలపై తీసుకున్న చర్యలేమిటని వివరించాలని అటార్నిజనరల్‌ను కోరింది. హిందూ నాయకుడు చిన్మయ్ కృష్ణదాస్‌ను ఈవారంలోనే అరెస్టు చేయడం, ఆయన్ను బహిష్కరించడం జరిగాయి. అయితే దాస్ అరెస్టు భారీ ఎత్తున ఉద్రిక్తతలకు దారితీసింది. న్యాయవాది సైఫుల్ ఇస్లామ్‌కూడా చనిపోయారు. హైకోర్టు విచారణ గురువారం ప్రారంభించగానే అటార్నిజనరల్ కార్యాలయం కోర్టు అడిగిన సమాచారాన్ని బెంచ్ న్యాయమూర్తులు జస్టిస్ ఫరాహ్ మహబూబ్, జస్టిస్ దేబాశిష్‌రాయ్‌చౌదరిలముందుంచారు. అదనపు అటార్నిజనరల్ అనీక్ ఆర్ హక్, డిప్యూటి అటార్నిజనరల్ అసద్ ఉద్దీన్‌లు మూడు వేరు వేరు కేసులు నమోదుచేసామని న్యాయవాది సైఫుల్ ఇస్లామ్ ఆలిఫ్, ఇస్కాన్ కార్యకలా పాలపైనా కేసులున్నాయని, 33 మంది నిందితులను అరెస్టుచేసినట్లు తెలిపారు.

శాంతిభద్రతలను పరిరక్షించడంలో మరింత జాగ్రత్తగాఉండాలని, బంగ్లాప్రజల ప్రాణాలు, ఆస్తులు కూడా పరిరక్షించాలని ఆదేశించారు. ఇదిలా ఉండగాబంగ్లాదేశ్‌లో హిందూమైనార్టీలపై జరుగుతున్న దాడులు హింసపట్ల భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. బంగ్లా ప్రభుత్వం దేశంలోని హిందూమైనార్టీప్రజల ప్రాణ, ఆస్తులరక్షణకు చర్యలు తీసుకోవాలని బంగ్లా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది. అంతేకాకుండా సుప్రీంకోర్టులో ఉనన ఒక ప్రత్యేక గ్రూప్ న్యాయవాదులు బంగ్లా ప్రభుత్వానికి ముందు రోజు లీగల్‌నోటీసు పంపించారు. ఇస్కాన్‌ను విప్లవ సంస్థగా గుర్తించి నిషేధించాలంటూ ప్రభుత్వానికి నోటీసులో వివరించారు. పదిమంది న్యాయవాదుల తరపున అల్‌మమున్ రస్సెల్ ఈ నోటీసు పంపించారు. న్యాయవాది ఇస్లామ్ హత్యకు సంబంధించిన బాధ్యులను ప్రాసిక్యూట్ చేయాలని డిమాండ్‌చేసారు. ఇస్కాన్ బంగ్లాదేశ్‌లో విప్లవసంస్థగా కార్యకలాపాలు సాగిస్తోందని నోటీసులో వివరించారు. బంగ్లాదేశీ మాజీ ఇంటెలి జెన్స్ అధికారుల పుస్తకాన్ని ప్రస్తావిస్తూ ఇస్కాన్ మతపరమైన కార్యకలాపాలను ప్రోత్సహిస్తోందని, విద్వేషాలను రెచ్చగొడుతోందని న్యాయవాది తననోటీసులో వివరించారు. సాంప్రదాయ హిందూ కుటుంబాలపై విద్వేషాలను మరింత రెచ్చగొడుతోందన్నారు. దిగువ స్థాయి హిందూ కులాలను బలవంతంగా ఇస్కాన్‌లోకి చేర్చుకుంటున్నదని ఆ నోటీసులో ఆరోపించారు. 2009 యాంటి టెర్రిజమ్ చట్టంపరిధిలో తక్షణ చర్యలు తీసుకోవాలని న్యాయశాఖ, ఐజిపిలు ఆదేశాలు జారీచేసారు.



# అతివిశ్వాసమే కాంగ్రెస్‌ను దారుణంగా దెబ్బతీసింది

## శివసేన సంచలన ఆరోపణలు

**ముంబై, నవంబరు 28:** మహారాష్ట్రలో కాంగ్రెస్ అతివిశ్వాసమే అసెంబ్లీ ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీ (ఎంవిఎ) కూటమి ఓటమికి కారణమని మిత్రపక్షం శివసేన ఆరోపించింది. ఎంవిఎలో సీట్ల పంపకాలవిషయంలో కాంగ్రెస్ ప్రదర్శించిన వైఖరి.. కూటమి విజయావకాశాలను దెబ్బతీశాయని సంచలన వ్యాఖ్యలు చేసింది. ఈ మేరకు శివసేన (యుబిటి) సీనియర్ నేత, మహారాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్ ప్రతిపక్ష నేత అంబాదాస్ దాన్వే మాట్లాడుతూ.. ఉద్ధవ్‌థాకరేను ముఖ్యమంత్రి అభ్యర్థిగా పేర్కొంటూ మహా వికాస్ అఘాడీ ఎన్నికలకు వెళ్లాల్సిందని అన్నారు.

లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత హర్యానా, జమ్మూ కాశ్మీర్‌లో మాదిరిగానే మహారాష్ట్రలోనూ కాంగ్రెస్‌కు మితిమీరిన ఆత్మవిశ్వాసం ఉంది. ఇదే ఫలితాల్లో ప్రతిబింబించింది. సీట్ల పంపకాల చర్చల సమయంలో కాంగ్రెస్ వైఖరి మమ్మల్ని బాధించింది. ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఉద్ధవ్‌ను ప్రకటించాల్సి ఉండేది. అలా చేయకపోవడం మా అవకాశాలను దెబ్బతీసింది. అలా చేసి ఉంటే ఫలితాలు మరోలా ఉండేవి' అని దాన్వే పేర్కొన్నారు. కాగా, ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రకు సంబంధించిన 48 స్థానాల్లో మహా వికాష్ అఘాడి అత్యధికంగా 30 చోట్ల గెలుపొందింది. మిత్రపక్షాలతో పోలిస్తే కాంగ్రెస్ ఎక్కువగా 13 స్థానాల్లో గెలుపు సాధించింది. ఇదే జోష్ మీదున్న కాంగ్రెస్.. రాష్ట్ర ఎన్నికలకు ముందు సీట్ల భాగస్వామ్య చర్చల సమయంలో గట్టిగా బేరసారాలు చేసింది.

ఇది కూటమిలో ఘర్షణకు దారితీసింది.

చివరకు 103 స్థానాల్లో పోటీ చేసినా కేవలం 16 మాత్రమే గెలిచింది. 89 స్థానాల్లో పోటీ చేసిన శివసేన(యుబిటి) 20 స్థానాల్లో విజయం సాధించింది. మూడో మిత్రపక్షమైన శరద్‌పవార్ ఎన్సీపి 87 స్థానాల్లో పోటీచేసి 10 స్థానాల్లో గెలిచింది. మరోవైపు శనివారం వెల్లడైన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బిజెపి సారథ్యంలోని పాలక మహాయుతి కూటమి అఖండ విజయం సాధించిన విషయంవిదితమే. బిజెపి 132చోట్ల విజయకేతనం ఎగురవేసి అతిపెద్ద పార్టీగా అవతరించింది. షిండే శివసేన 57స్థానాల్లో గెలుపొందగా.. అజిత్‌పవార్ ఎన్సీపి 41 చోట్ల విజయం సాధించింది.



# రైళ్లల్లో బ్లాంకెట్ ఉతుకు నెలకు ఒక్కసారే..

## కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి

**న్యూఢిల్లీ, నవంబరు 28:** రైల్వే ఎసిబోగీల్లో ప్రయాణీకుల కోసం రైల్వేశాఖ ఇచ్చే బ్లాంకెట్లను ఒకసారి ఉపయోగించిన తర్వాత శుభ్రంచేసి ఇస్తారనుకుంటే భ్రమ మాత్రమేనని ప్రయాణీకులు ఆరోపిస్తున్నారు. బ్లాంకెట్లను నెలకు ఒకసారి మాత్రమే ఉతుకుతారని తేలింది. స్వయంగా కేంద్రరైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ పార్లమెంటులో ఈ విషయాన్నివెల్లడించారు. ఈమేరకు కాంగ్రెస్ ఎంపి కుల్దీప్ ఇందోరా అడిగిన ప్రశ్నకు మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ప్రయాణీకులకు సౌకర్యం, భద్రతలకే రైల్వేశాఖ పెద్దపీట వేస్తుందని కేంద్రమంత్రి వైష్ణవ్ వెల్లడించారు. ఏసీబోగీ ప్రయాణీకుల సౌకర్యంకోసం ప్రస్తుతం అందిస్తున్న బ్లాంకెట్లు తేలికగా సులభంగా ఉతికేందుకు వీలుగా తయారుచేసినవని మంత్రి చెప్పారు. వాడిన ప్రతిసారి వాటినిశుభ్రంచేసిమరోసారి ఉపయోగిస్తామని, కనీసం నెలకు ఒకసారి పూర్తిగా ఉతికిస్తామని వివరించారు. దీని కోసం రైల్వేశాఖ అధునాతన లాండ్రీ వ్యవస్థను అభివృద్ధిచేసిందనిమంత్రి వెల్లడించారు.

# అదానీపై ఉభయసభల్లో అదే నిరసన

## రేపటికి వాయిదా

**న్యూఢిల్లీ, నవంబరు 28:** పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో అదానీ రగడతో వరుసగా మూడో రోజు కూడా వాయిదాపడ్డాయి. అదానీ కేసు వ్యవహారంతోపాటు ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్ మసీదు సర్వేసందర్భంగా చెలరేగిన హింసపైనా చర్చలు జరగాలని విపక్షాలు పట్టుబట్టాయి. దీనితో చివరినిమిషం వరకూ ప్రయత్నించినా నిరసనలు తగ్గకపోవడంతో అటు లోక్‌సభ, ఇటు రాజ్యసభలు శుక్రవారానికి వాయిదా పడ్డాయి. నాందేడ్, వయనాడ్ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులచేత ఎంపిలుగా ప్రమాణంచేయించిన వెంటనే తిరిగి మళ్లీ రభస ప్రారంభం అయింది.

కాంగ్రెస్ పార్టీతోపాటు ఇతర విపక్షాలన్నీ అదానీ గ్రూప్‌పై వచ్చిన ఆరోపణలపై జాయింట్‌పార్లమెంటరీ కమిటీ దర్యాప్తునకు ఆదేశించాలంటూ పట్టుబట్టారు. అలాగే ముందులోక్‌సభలో చర్చించాలని ఎంపిలుచేసిన డిమాండ్, నిరసనలు ఏవీ కూడా రికార్డుల్లోకి ఎక్కలేదు. కొందరు కాంగ్రెస్, సమాజ్‌వాది సభ్యులయితే స్పీకర్ వెల్‌లోకి దూసుకురాగా మరికొందరు తమ స్థానాలనుంచి లేచి నిలబడి నినాదాలుచేసారు. స్పీకర్ ఓంబిర్లా విపక్ష సభ్యులను ప్రశ్నోత్తరాల సమయం పూర్తి చేయాలని కోరినా సభ్యులు చర్చకు పెట్టాలని డిమాండ్‌తో సభా కార్యకలాపాలు సజావుగా సాగలేదు. తొలుత 12 గంటలవరకూ వాయిదా పడి మళ్లీప్రారంభం అయినా అదేపరిస్థితి కొనసాగడంతో లోక్‌సభ శుక్రవారానికి వాయిదా పడింది. అలాగేరాజ్యసభలో కూడా సభ్యుల తీరుపై ఛైర్మన్ జగదీప్‌ధన్‌ఖడ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసారు. అదానీ గ్రూప్‌వ్యవహారంతో పాటు, మణిపూర్‌హింస, సంభాల్‌లో మసీదు సర్వే సందర్భంగా చెలరేగిన ఉద్రిక్తతలపై చర్చ జరగాలని ప్రతిపక్ష ఇండియా కూటమి పట్టుబట్టింది. ఉదయంపూట చర్చలకు అజెండా ప్రవేశపెట్టిన వెంటనే ఆయనకు 16 నోటీసులు అందాయి. వాయిదా తీర్మానాలు కింద రూల్ 267 కింద ఈ తీర్మానాలు రావడంతో ఛైర్మన్ వాటన్నింటినీ తిరస్కరించారు. ఈనోటీసుల్లో అదానీ గ్రూపు, మతపరమైన హింస, మణిపూర్‌లో హింసపై చర్చలుజరగాలని పట్టుబట్టారు.

# అమెరికా ఉద్యోగుల్లో ఎలాన్ మస్క్ గుబులు!

## మూకుమ్మడి తొలగింపులపై అందరిలో ఆందోళన



**వాషింగ్టన్, నవంబరు 28:** అధ్యక్ష ఎన్నికల ప్రచారం నుంచి డొనాల్డ్ ట్రంప్ విజయం తర్వాత అమెరికా రాజకీయాల్లో ఎలాన్ మస్క్ కీలకంగా వ్యవహరిస్తున్నారు. ట్రంప్ నేతృత్వంలోని ఎఫిషియెన్సీ శాఖ బాధ్యతలు స్వీకరించనున్న ఆయన ఇప్పటికే తన విధులు నిర్వర్తించడం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ఇటీవల ఆయన చేసిన పోస్టు ఫెడరల్ ఉద్యోగుల్లో గుబులు రేపుతోంది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్ టెస్లా అధిపతి ఎలాన్ మస్క్, భారత సంతతికి చెందిన పారిశ్రామికవేత్త వివేక్ రామస్వామిని డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డిఒజిఇ) సంయుక్త సారథులుగా నియమించిన విషయం తెలిసిందే. ప్రస్తుత అమెరికా ప్రభుత్వం దుబారా ఖర్చులు చేస్తోందని.. ప్రభుత్వ వ్యవస్థల్లో సమూల మార్పులే లక్ష్యంగా 'డోజ్' ప్రాజెక్టు రూపొందించామని అధికారులు పేర్కొన్నారు.

ఈ శాఖను సమర్థంగా ముందుకు తీసుకెళ్లి ప్రభుత్వ వ్యవస్థలో మస్క్, వివేక్ మార్పులు తెస్తారని తాను ఆశిస్తున్నట్లు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. యేటా ప్రభుత్వం ఖర్చు చేస్తున్న 6.5 ట్రిలియన్ డాలర్లలో దుబారా, అవినీతిని అరికడతామన్నారు. సమాఖ్య సంస్థలను పునర్నిర్మించి మస్క్, వివేక్ తన పాలనకు మార్గం సిద్ధం చేస్తారని ఆశిస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖల్లో వృథా ఖర్చులకు కత్తెర వేయాలని వారిరువుని ఆదేశించారు.

బాధ్యతలు స్వీకరించకముందే మస్క్ ఆ పని మొదలుపెట్టారు. ఫేక్ జాబ్స్ అంటూ వ్యాఖ్యలు చేసిన ఆయన.. మూకుమ్మడి తొలగింపులకు పిలుపు నిచ్చారు. పర్యావరణ సంబంధిత విభాగాల్లో ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్నవారి పేర్లు, వారి వివరాలతో ఉన్న పోస్టును షేర్ చేశారు. ఫెంటాసిల్ హ్యాండిల్‌లో తొలుత ఆ వివరాలు పోస్టు అయ్యాయి. దాంతో ఆ సిబ్బంది నెగెటివ్ కామెంట్లు ఎదుర్కొంటున్నారు. చివరకు ఒక తన సోషల్ మీడియా ఖాతాను డిలీట్ చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఉద్యోగులను భయపెట్టేందుకే మస్క్ ఈ తరహా వ్యూహాలను అమలు చేసేందుకు సిద్ధమతున్నారని ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ అధ్యక్షుడు ఎవెరెట్ కెల్లె ఆరోపించారు. ఇది మస్క్‌కు అలవాటైన మార్గమంటూ వ్యాఖ్యలు చేశారు. పొమ్మనలేక పొగబెట్టడం లేక నెక్ట్స్ మీరే అనే రీతిలో బెదరించడమే ఇక్కడ కనిపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.

గతంలో ఓ కార్యక్రమంలో ఎలాన్ మస్క్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం దుబారా ఖర్చులు చేస్తున్నదని దుయ్యబట్టారు. డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వస్తే దాదాపు రూ. 168 లక్షల కోట్లు ఆదా చేయొచ్చని అన్నారు. దీనికోసం ట్రంప్ ప్రభుత్వం సమర్థత విభాగం కృషి చేస్తుందని మస్క్‌పేర్కొన్నారు. ఇప్పుడు ఆయన చర్యలు కూడా అందుకు అనుగుణంగానే కనిపిస్తున్నా యనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

# సుప్రీం జడ్జిలకు విమానంలో వింత అనుభవం

## కేసు విచారణలో వెల్లడించిన జస్టిస్ విశ్వనాథన్

**న్యూఢిల్లీ, నవంబరు 28:** సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కెవి విశ్వనాథన్, జస్టిస్ సూర్యకాంత్‌లకు ఇటీవల ఒక విమానప్రయాణంలో ఊహించని అనుభవం ఎదురైంది. ఒక జడ్జికుమారుడి పెళ్లికి హాజరైన కోయంబత్తూరు నుంచి ఢిల్లీ తిరిగి వచ్చేందుకు వారు విమానం ఎక్కారు. అయితే అదే విమానంలో ఇద్దరు మందు బాబులు కూడా ఉండటం ఆ న్యాయమూర్తులను తీవ్ర అసౌకర్యానికి గురిచేసింది. వారు విమానం ఎక్కింది ఆదివారం రాత్రికాగా మరుటిరోజు సోమవారం సుప్రీంకోర్టులో విచారణకు చాలాకేసులున్నాయి. దాంతో ఆ ఇద్దరు జడ్జిలు తమ ఐప్యాడ్లలో వివిధకేసులకు సంబందించి సన్నద్ధం కావాలని భావించారు. కోయంబత్తూరు నుంచి ఢిల్లీకి మూడుగంటలప్రయాణం కాగా ఈ సమయంకేసులగురించి సన్నదమయ్యేందుకు ఉపయోగించాలని భావించారు. అయితే అదే విమానంలో ఇద్దరు మందుబాబులు మద్యం మత్తులో రచ్చచేసారు. ఒక మందుబాబు టాయిలెట్‌లోదూరితలుపేసుకున్నాడు. అరగంట నుంచి ఇతరప్రయాణీకులు తలుపులు తెరవాలని చెపుతున్నా ఆతడు లోపలే ఉండిపోయాడు. మరో మందుబాబు టాయిలెట్‌బయట వాంతి చేసుకోవడం ప్రారంభించాడు. జడ్జిలతోసహా ఆ సీన్లు చూసినవారికి వాంతి వచ్చినంత పనయింది. చివరికి ఎలాగోలా టాయిలెట్‌తలుపు తెరిస్తే మద్యం మత్తులో ఉన్న వ్యక్తి గుర్రుపెడుతూ నిద్రపోతున్నాడు. విమాన సిబ్బంది ఆ మందుబాబును టాయిలెట్‌నుంచి బయటికి తీసుకువచ్చారు. ఇదంతా సుప్రీంకోర్టు జడ్జిలు జస్టిస్ కెవివిశ్వనాథన్, జస్టిస్ సూర్యకాంత్‌ల కళ్లఎదుటే జరిగింది. ఈ అనుభవాన్ని జస్టిస్ విశ్వనాథన్ స్వయంగా సుప్రీంకోర్టులో ఒక కేసు విచారణ సందర్భంలో వెల్లడించారు. ఈ కేసు కూడా విమానంలో ఒక మందుబాబు వికృత చర్యకు సంబంధించినదే. గతంలో న్యూయార్క్ నుంచి ఢిల్లీ వస్తున్న విమానంలో ఓ ప్రయాణీకుడు వృద్ధురాలిపట్ల అనుచితంగా ప్రవర్తించాడు. మద్యం మత్తులో ఆవృద్ధురాలిపై మూత్ర విసర్జనచేసాడు. ఈ ఘటనపట్ల ఆ వృద్ధురాలు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలుచేసింది. రెండేళ్ల కిందట దాఖలయిన ఈ పిటిషన్‌పై తాజా విచారణ సందర్భంగా జస్టిస్ విశ్వనాథన్ విమానంలో తమ అనుభవాన్ని వివరించారు.

# కీవ్‌కు మరింత ఆయుధ సాయం



## జో బైడెన్ కీలక నిర్ణయం

**వాషింగ్టన్, నవంబర్ 28:** రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీస్తోంది. ఈ నేపథ్యంలోనే అమెరికా ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. కీవ్‌కు మరింత ఆయుధ సాయం అందించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మరికొన్ని రోజుల్లో అధికార పీఠం నుంచి వైదొలుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఈ మేరకు అమెరికా అధికారిక వర్గాలు అక్కడి మీడియాకు పేర్కొన్నాయి. ఉక్రెయిన్ కోసం దాదాపు 725 మిలియన్ డాలర్ల విలువ చేసే ఆయుధాలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఆ ప్యాకేజీలో ల్యాండ్ మైన్స్, డ్రోన్లు, స్టింగర్ క్షిపణులతో పాటు హై మొబిలిటీ ఆర్టిలరీ రాకెట్ సిస్టమ్స్‌ను అందించనున్నట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. అందులో క్లస్టర్ ఆయుధాలు సైతం ఉంటాయని వెల్లడించారు. అధ్యక్షుడు బైడెన్ జనవరిలో పదవీవిరమణ చేయనున్నారు. దీనికి ముందే ఉక్రెయిన్‌ను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడనున్నట్లు అక్కడి సీనియర్ అధికారి వెల్లడించారు. ఇదిలా ఉండగా ప్రెసిడెన్షియల్ డ్రాడౌన్ అథారిటీ అని పిలిచే అధికార ఆయుధ నిల్వల కేంద్రంలో ఆయుధాలను ఇటీవల కాలంలో బైడెన్ ఎక్కువగా వినియోగించినట్లు తెలుస్తోంది. అత్యవసర పరిస్థితుల్లో అమెరికా మిత్ర దేశాలకు సాయం చేసేందుకు పిడిఎలోనే ఆయుధాలను నిల్వ చేస్తారు.

మరోవైపు అమెరికా దశాబ్దాలుగా ల్యాండ్‌మైన్స్ తయారీని ఆపేసినట్లు ప్రకటిస్తూ వస్తోంది. అయితే ఉక్రెయిన్‌కు అందించేవి ఇప్పటికే తమ ఆయుధాగారాల్లో ఉన్న నిల్వలని అగ్రరాజ్యం వెల్లడిస్తుంది. సాధారణంగా యుద్ధం ముగిసిన తర్వాత మందుపాతరలు భూమిలో నుంచి తొలగించకపోతే వేల సంఖ్యలో ప్రజలు చనిపోవడమో అవయవాలు కోల్పోవడమో జరుగుతుంది.

కానీ ప్రస్తుతం అందిస్తున్న ల్యాండ్ మైన్స్ వాటంతటవే నిర్వీర్యం అయ్యేలా టైమ్ సెట్ చేసుకొనేలా తయారుచేసినట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. వీటిల్లో బ్యాటరీ ఆధారంగా నాలుగు గంటలనుంచి రెండు వారాల వరకు మాత్రమే ఇవి యాక్టివ్‌గా ఉంటాయని పేర్కొంది. ఆ తర్వాత బ్యాటరీ జీవితకాలం ముగిసి వాటంతటవే నిర్వీర్యమైపోతాయట.

# మోడీని హత్యచేస్తామంటూ మహిళ బెదరింపుకాల్

**ముంబయి,నవంబరు 28:** ప్రముఖులను చంపేస్తామంటూ ఈమధ్యకాలంలో బెదిరింపు కాల్స్ ఎక్కువవస్తున్నాయి.ప్రత్యేకించి ముంబయి ట్రాఫిక్ కంట్రోల్‌రూమ్‌కు ఈ కాల్స్ మరింత పెరిగాయి. ఈసారి ఏకంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీనే హత్యచేస్తామంటూ బెదిరింపు కాల్‌వచ్చింది. ప్రధాని హత్యకు ప్లాన్‌చేస్తున్నట్లు ఒక మహిళ ముంబయి పోలీసులకు ఫోన్‌చేసి ఈ బెదిరింపులకు పాల్పడింది. దీనితో పోలీసులు అప్రమత్తం అయ్యారు. గురువారం ఉదయం ముంబయి పోలీస్ కంట్రోల్‌రూమ్‌కు ఈఫోన్‌కాల్‌వచ్చింది. హత్యకు ఒక ఆయుధం కూడా సిద్ధంచేసుకున్నట్లు తెలిపింది. అప్రమత్తం అయిన పోలీసులు వెంటనే దర్యాప్తుచేపట్టారు. ఫోన్‌కాల్‌ను ట్రేస్‌చేయగా 34 ఏళ్లమహిళత ఈ బెదిరింపులకు పాల్పడినట్లు తేలింది. కేసు నమోదుచేసుకున్న అంబోలి పోలీసులు వెంటనే దర్యాప్తుచేపట్టారు. బెదిరింపులకు పాల్పడిన మహిళను అదుపులోకి తీసుకున్నారు.

సదరు మహిళపై గతంలో ఏం కేసులులేవని, ఆమెమానసిక అనారోగ్యంతో బాధపడుతూ ఉండవచ్చని పోలీసుల అనుమానం. ఇటీవలే బాలివుడ్ నటుడు సల్మాన్‌ఖాన్‌ను హత్య చేసామంటూ ముంబయి ట్రాఫిక్ పోలీస్ కంట్రోల్ రూమ్‌కు వరుసగా బెదిరింపుకాల్స్ వచ్చిన సంగతి తెలిసిందే.

# పరారీలో ఉన్న ఉగ్రవాది రువాండాలో అరెస్టు



## ఇంటర్‌పోల్ సాయంతో భారత్‌కు తీసుకువచ్చిన ఎన్ఐఎ

**న్యూఢిల్లీ, నవంబరు 28:** నిషేధిత ఉగ్రవాద సంస్థలో కీలక భాగస్వామిగా చెపుతున్న ఉగ్రవాది సల్మాన్ రెహమాన్‌ఖాన్‌ను రువాండాలో గురువారం పోలీసులు అరెస్టుచేసారు. ఇందుకు సంబంధించి ఎన్ఐఎ ఆధ్వర్యంలో భారత్‌కు రప్పించేందుకు కసరత్తుప్రారంభించారు. సల్మాన్ బెంగళూరు జైల్లలో ఉగ్రవాద కుట్రకేసులో నిందితుడుగా ఉన్నారు. ఉగ్రవాదులకు ఆయుధాలు సరఫరా,విద్వేషాలను రెచ్చగొట్టి యువతను ఉగ్రవాదంవైపు మళ్లించే కుట్రలుచేసాడని ఆరోపణలున్నాయి. రువాండా దేశ ఇన్వెస్టిగేషన్ బ్యూరో, ఇంటర్‌పోల్, నేషనల్ సెంట్రల్ బ్యూరోస్‌ల సంయుక్త దర్యాప్తుతో సల్మాన్‌ను రువాండా రాజధాని కిగాలిలో అరెస్టుచేసారు. గురువారమే ఆతడిని భారత్‌కు తీసుకురాగా ఎన్ఐఎ ఆతడిని అదుపులోకి తీసుకుంది. 2020తర్వాత ఎన్ఐఎ 17వసారి ఇలావిదేశాల్లో తలదాచుకుంటున్న ఉగ్రవాదు లను భారత్‌కు రప్పించగలిగింది. సల్మాన్‌ను బెంగళూరు జైలులో ఉంచారు. పోక్సో కేసులో ఆతడు జైలుశిక్ష పంపిస్తున్నాడు. 2018 నుంచి 2022 మధ్యకాలంలో జరిగిన ఈ కేసుకు సంబంధించి శిక్ష అనుభవించాలి. శిక్షపడిన మరో ఉగ్రవాది టి నసీర్‌కు చేరువయిన సల్మాన్ ఆతని పర్యవేక్షణలో ఉగ్రవాదంవైపు మళ్లాడు. జైలుగోడలమధ్యనే ఉగ్రవిభాగాన్ని స్థాపించేందుకు కుట్రలుచేసాడు. నసీర్‌ప్రేరేపణతోనే సల్మాన్ రాడికల్‌గా మారి ఉగ్రకార్యకలాపాల్లో నిమగ్నం అయినట్లు ఎన్ఐఎ తేల్చింది. సల్మాన్ కార్యకలాపాలను ఛేదిస్తున్న క్రమంలోనే ఆతడు భారత్‌నుంచి పరారయ్యాడు. రువాండాలో అరెస్టు అయ్యేంతవరకూ కూడా ఆతడు పోలీసుల కళ్లుగప్పి తిరుగుతూనే ఉన్నాడు.

బెంగళూరు ప్రిజన్స్ ఉగ్రకుట్రకేసును గతఏడాది అక్టోబరు 25న నమోదు చేసిన ఎన్ఐఎ ఉద్దేశ్యపూర్వకంగానే పరారయిన ఉగ్రవాదిగా ప్రకటించింది. యుఎపిఎ, ఆయుధ చట్టం, పేలుడు పదార్థాల నిరోధక చట్టాలను ఆతడిపై ప్రయోగించింది. ఇంటర్‌పోల్‌సాయంతో రెడ్‌కార్నర్ నోటీసులు కూడా జారీ చేయించింది. రువాండా అధికారులు ఈనోటీసుపైనే స్పందించి సల్మాన్‌ను అరెస్టుచేసిభారత అధికారులకు తెలిపారు. సల్మాన్ అరెస్టులో ఎన్ఐఎ, రువాండా నేషనల్ సెంట్రల్‌బ్యూరో, ఇంటర్‌పోల్‌లు సంయుక్తంగా పనిచేసాయి. ఈ ఏడాదిలోనే మొత్తం 26 మంది పరారీలో ఉన్న ఉగ్రవాదులను భారత్‌కు ఎన్ఐఎ తీసుకువచ్చింది. ఇంటర్‌పోల్ సాయంతోనే ఇవన్నీ సాధించింది. ఉగ్రవాదం, లైంగిక నేరాలువంటివి వీరిపై ఉన్నాయి. రైహాన్ అరబిక్కలాల్‌రిక్కల్‌ను మైనర్లపై నేరాలకు సంబంధించి సౌదీనుంచి భారత్‌కు తీసుకువచ్చారు. అదికూడా ఇంటర్‌పోల్ సాయంతోనే జరిగింది.

# చైనా సైన్యంలో అవినీతి ఆరోపణలు..

## రక్షణమంత్రి, ముఖ్య అధికారులపై కొరడా



**బీజింగ్, నవంబరు 28:** చైనాలో ఉన్నతస్థాయి మిలిటరీ అధికారిపై ప్రభుత్వం విచారణ చేస్తోంది. ఈ విషయాన్ని డ్రాగన్ రక్షణ శాఖ గురువారం వెల్లడించింది. ఈ అధికారి పేరు మియావో లి. ఆయన పొలిటికల్ వర్క్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్‌గాఉన్నారు. అత్యంత శక్తివంతమైన ఈ మిలిటరీ కమిషన్.. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పిఎల్ఎ) కార్యకలాపాలను పర్యవేక్షిస్తోంది. గత యేడాది నుంచి అవినీతి ఆరోపణలపై పిఎల్ఎలో విస్తృతస్థాయి విచారణ జరుగుతోంది. దీనిలో భాగంగా ఇటీవల రక్షణమంత్రి డాంగ్ జున్‌ను ప్రశ్నించారు. ఇప్పటివరకు దాదాపు 9 మంది జనరల్స్ కొందరు రక్షణ రంగ ఎగ్జిక్యూటివ్‌లను నేషనల్ లెజిస్లేటివ్ బాడీ నుంచి తొలగించారని అంతర్జాతీయ కథనాలు పేర్కొన్నాయి. పిఎల్ఎ నౌకాదళ మాజీ చీఫ్ డాంగ్.. 2023 డిసెంబరులో రక్షణమంత్రిగా నియమితులయ్యారు. అంతకు ముందు లీ షాంగ్‌ఫూ రక్షణమంత్రిగా ఉన్నారు. ఆయన కొన్ని నెలల పాటు కనిపించకుండా పోయారు. తర్వాత ఆయనను పదవి నుంచి తొలగించడంతో డాంగ్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. దశాబ్దం క్రితం చైనా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన జిన్‌పింగ్.. దేశంలో అవినీతి వ్యతిరేక చర్యలను ముమ్మరం చేశారు. అప్పటి నుంచి ఇప్పటివరకు అనేకమంది అవినీతి అధికారులు పట్టుబడ్డారు.

ఇదిలాఉంటే.. తన విధానాలను నిరసించే వారిపై చైనాసర్కార్ ఉక్కుపాదంమోపుతుంటుంది. జిన్‌పింగ్ అధికారపగ్గాలు చేపట్టినప్పటినుంచి పారిశ్రామికవేత్తలనుంచి మంత్రుల వరకు చాలామంది అకస్మాత్తుగా అదృశ్యమతున్నారు. కొన్ని నెలలు, యేళ్లతరబడి వారి జాడ ఉండదు. చైనా విదేశాంగమంత్రి కిన్ గాంగ్ కూడా అలాగే అదృశ్యమయ్యారు. అలీబాబా గ్రూప్‌ను స్థాపించి అపర కుబేరుడిగా ఎదిగిన జాక్‌మా.. 2020లో అక్కడి ప్రభుత్వాన్ని బహిరంగంగా విమర్శించి చిక్కుల్లో పడ్డారు.

# స్వర్ణమ్మ హారతులకు విస్తృత ఏర్పాట్లు

## - తుఫాను హెచ్చరికతో గుబులు: ఇఒ టి.బాపిరెడ్డి



స్వర్ణముఖి నది హారతులకు ముస్తాబులు

**శ్రీకాళహస్తి,నవంబర్ 28 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం అమావాస్య సందర్భంగా జీవనది స్వర్ణముఖి నదిలో 'గంగా హారతులకు' సుమూహూర్తంగా నిర్ణయించారు. వారం రోజులుగా స్థానిక శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి సూచనలతో ఇఒ బాపిరెడ్డి వారి సిబ్బందిని పరుగులు తీయిస్తు పర్యవేక్షించారు.ఏర్పాట్లు చేపట్టారు. స్వర్ణముఖి తీరాన్ని కన్నులు మిరుమిట్లు కొల్పునట్లు ముస్తాబు చేస్తున్నారు. అయితే వాతావరణ శాఖ ఫెంగల్ తుఫాను శుక్రవారం ఉదయం నుంచి తుఫాను హెచ్చరికలతో ఆందోళన చెందుతున్నారు. వేలాది మహిళలు వస్తారనే అంచనాలతో ఏర్పాట్లు చేసారు. అయితే శనివారం సాయంత్రం 7గంటలకు హారతులని విస్తృతంగా ప్రచారం చేసారు. పుణ్యక్షేత్రంలో జీవనది స్వర్ణముఖి నదిలో 2019నుంచి దేవాదాయశాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వర్ణమ్మ' హారతులు రెండు సంవత్సరాలుగా కోవిడ్ నిబంధనలతో నిర్వహించలేదు. ఈ ఏడాది ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి నదీ హారతులను భక్తుల భాగస్వామ్యంతో అంగరంగ వైభవంగా గతం కన్నా భిన్నంగా నిర్వహించుటకు పలు సూచనలు చేసారు. ఈ మేరకు మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఈ నెల 30 న నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నట్లు బాపిరెడ్డి గురువారం వివరించారు. ఈ కార్యక్రమాలు ఇఒకు కొత్త కాబట్టి పలుమార్లు వేదపండితులు, అర్చకులు, పౌరోహితులతో చర్చించిన మీదట ఇంజనీరింగ్ విభాగంతో పనులు చేయిస్తున్నారు. వచ్చిన భక్తులు ఇబ్బందులు పడకుండా ఏర్పాట్లు ఉండాలి వచ్చిన భక్తులకు భద్రత, కనీస సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దాంతో ఇఒ తన సిబ్బందిని ముచ్చెమటలు పట్టిస్తూ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే హారతుల ప్రాంతం సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వర్ణమ్మ హారతులకు' విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి తెలిపారు. ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఆలయం సారధ్యంలో ఈ నెల 30న స్వర్ణముఖి నదిలో హారతుల కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇక్కడ ధార్మిక కార్యక్రమాలకు పెద్దపీట వేయటానికి శాసనసభ్యులు సుధీర్‌రెడ్డి సూచనలతో ప్రణాళికలు రూపొందించారన్నారు. స్వర్ణమ్మ హారతులు శాసనసభ్యుని ఆకాంక్ష అన్నారు. ఈ నెల 30న అమావాస్య రోజు హారతుల కార్యక్రమాల్ని ఏర్పాటు చేసారన్నారు. వచ్చిన భక్తులు, ముఖ్యంగా మహిళా భక్తులు కార్తీక మాసంలో శివాలయంలో దీపం వెలిగించుటకు నదిలో హారతులివ్వటానికి ఎంతో ప్రాధాన్య ఇస్తారన్నారు. ఈ నేపథ్యంలో విస్తృతస్థాయి ఏర్పాట్లు చేపట్టామన్నారు. ఆలయానికి తమ అంచనాలకు మించి భక్తులు వస్తున్నారని వారికి సుదర్శనం,

సత్వర దర్శనం కల్పించుటకు పలు సంస్కరణలు చేపట్టినట్లు వివరించారు. రద్దీ రోజుల్లో అందరికి దర్శనం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సాధారణంగా నదులకు 12 సంవత్సరాల కొక మారు పుష్కరాలు నిర్వహించటం ఆనవాయితి.

అయితే జీవనది స్వర్ణముఖి నదికి ప్రతి ఏడాది పుష్కరాలే అన్నట్లు నిర్వహించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసారని 2019లో ఒకసారి నిర్వహించారన్నారు. రెండేళ్ళ పాటు కోవిడ్ నిబంధనలతో స్వర్ణమ్మ హారతులు నిర్వహించలేకపోయామని ఈ ఏడాది నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. వేలాది మంది తరలి వచ్చినా ఎలాంటి ఇబ్బంది లేకుండా హారతులివ్వటానికి తిలకించటానికి అవకాశం కల్పించబడుతుందన్నారు.

కార్తీక మాసంలో నదిలో దీపం వెలిగించాలన్న మహిళల మనోభావాలకు పెద్దపీట వేస్తున్నట్లు ఇఒ వివరించారు.



జిల్లా అభివృద్ధి సమీక్ష కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి టీజీ భరత్.. చిత్రంలో మంత్రి పయ్యావుల కేశవ్

# రాష్ట్రానికి చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్

## - అనంతపురం, కడప, కర్నూలు జిల్లాలు పరిశ్రమలు ఏర్పాటుకు అనుకూలం..
## - రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టిజి భరత్..

**అనంతపురం, నవంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బ్రాండ్ అంబాసిడర్ అని , పారిశ్రామికంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం అని జిల్లా ఇన్చార్జ్ మంత్రి అయిన రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీజీ.భరత్ వెల్లడించారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో గురువారం జిల్లా అభివృద్ధి సమీక్షా కమిటీ (డిఆర్సీ) సమావేశం జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు టీజీ.భరత్ అధ్యక్షతన నిర్వహించగా, సమావేశంలో రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ప్రభుత్వ విప్ అయిన రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.జిల్లా ఎస్పీ పి.జగదీష్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు టీజీ.భరత్ మాట్లాడుతూ మాట్లాడుతూ అనంతపురం జిల్లాకు మరిన్ని పరిశ్రమలు తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు బ్రాండ్ అంబాసిడర్ అని, ఆయన ఇమేజ్ ఆధారంగా పారిశ్రామికవేత్తలను రాష్ట్రానికి తీసుకురావడం జరుగు తుందన్నారు. జిల్లాలో భూ లభ్యత ఎక్కువగా ఉందని, తద్వారా ఇక్కడికి మరిన్ని పరిశ్రమలు తీసుకురావ చ్చున్నారు. వెయ్యి హెక్టార్ల భూమి ఉంటే చాలు.. పరిశ్రమలు ఏర్పాటు చేయొచ్చని, ఆ దిశగా పరిశ్రమల ఏర్పాటుకు తాము చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతపురం, కర్నూలు, కడప జిల్లాలలో ఎక్కువ భూమి అందుబాటులో ఉందన్నారు. తమ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన పారిశ్రామిక పాలసీ చాలా ఉత్తమంగా ఉందని, ఇది భారతదేశంలోనే అత్యుత్తమ పాలసీ అన్నారు. ఎక్కువ ఉద్యోగాలు కల్పించే పరిశ్రమలకు మరిన్ని ప్రోత్సహకాలు అందిస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కూడా పేరొందిన పరిశ్రమలతో నిత్యం సంప్రదింపులు జరుపుతూ రాష్ట్రంలో మరిన్ని పరిశ్రమల ఏర్పాటుకు విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. ఎన్ని ఎక్కువ వీలైతే అన్ని ఎక్కువ పరిశ్రమలు తెప్పించేందుకు పరిశ్రమల శాఖ మంత్రిగా తాను కృషి చేస్తామని, దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో ఎస్కో అకౌంట్ ని ప్రవేశపెట్టామన్నారు. జిల్లాలో లాజిస్టిక్ హబ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.

# భవానీ దీక్ష విరమణల పనులకు శంకుస్థాపన

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 28, ప్రభాత'వార్త' :** డిసెంబర్ 24నుండి ప్రారంభమవుతున్న భవానీ మాలధారణ దీక్ష విరమణ లకు సంబంధించిన పనులను గురువారం ప్రారంభించారు. కెనాల్‌రోడ్డులోని వినాయకుడి గుడివద్ద పూజాదికార్యక్రమాలనంతరం ఇఒకెస్ రామారావు కొబ్బరికాయలు కొట్టి క్యూలైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే ఘాట్‌రోడ్డు వద్ద ఓం టర్నింగ్‌పాయింట్లో కూడా పూజాదికాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ ఈఈ టి వైకుంఠరావు, ఇంజనీరింగ్ అధికారులు, వైదిక పండితులు, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. దుర్గమ్మ ఆలయంలోని శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ దక్షిణామూర్తి స్వామివార్లకు గురువారం సందర్భంగా ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు. దక్షిణామూర్తి స్తోత్ర పఠనాలు గావిస్తూ శ్రీసూక్తం, పురుషసూక్తం, మన్యుసూక్తం, నమకం, చమకం, రుద్ర మంత్రాలను పఠిస్తూ అభిషేకం నిర్వహించారు. అనంతరం వర్ణమయ పుష్పాలంకృతులను చేసి ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. దుర్గమ్మవారి ఆలయంలో వేదోక్తంగా గురువారం కార్తీకమాస పూజలు నిర్వహించారు. ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మిగణపతి జపములు, ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిం్వ పిాంచిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఇఒ కెఎస్ రామారావు మాట్లాడుతూ సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చన్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఒ కెఎస్ రామారావు ప్రకటించారు. దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ మల్లేశ్వర స్వామివార్లకు మాస శివరాత్రి సందర్భంగా శుక్రవారం సాయంత్రం 4 గంటలకు 25కెజిల అన్నంతో అన్నాభిషేకం నిర్వహిస్తామని ఇఒ కెఎస్ రామారావు తెలిపారు. అదేరోజు సాయంత్రం ప్రదోష హారతుల అనంతరం భక్తులకు శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ప్రాంగణంలో 500 మంది భక్తులకు అన్నదానం నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 1వ తేదీ ఉదయం 10 గంటలకు కార్తీకమాస ఉత్సవాలకు పూర్ణాహుతితో స్వస్తి పలుకుతామన్నారు. దుర్గమ్మ వారికి గురువారం



విజయవాడకు చెందిన శ్రీ కైవల్య కృతి సంగీతనృత్యాలయం ఆచార్యులు పార్వ నేతృత్వంలో అందించిన కూచిపూడి నృత్యం ఆసాంతం భక్తులను అలరించింది. వినాయకకవుతం, ఇతనికంటే మరి ధైవము కనము (అన్నమాచార్య), దశావతారాలు, భోశంభో, శివతాండవం, బాల కనకమయ, ముద్దుగారే యశోద, గరుడగమన, ఆనందతాండవ, తందనాన, భరతవేదముగా, శ్రీ శర్వాణి అంటూ సాగిన కీర్తనలకనుగుణంగా రమ్య, అంజన, సమంత, హర్షిణి, రిషిత, హర్షిత, నిఖిత, సహస్ర, సాహితి, మనస్వి, వినీషా, అభిజ్ఞ, మౌనిక, హిమశ్రీ, దివ్యశ్రీ, దివ్యలత, భార్గవి, తుసర, నాగమణిల కూచిపూడి నృత్యప్రదర్శన అలరించింది. ఇఒ కెఎస్ రామారావు, డిప్యూటి ఇఒ రత్నరాజులు కళాకారులను అభినందించారు.

# తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే ప్రత్యేక రైళ్లు డిసెంబరు వరకు పొడిగింపు

## - తిరుపతి - అకోల రైలు సర్వీసులలో మార్పులు, చేర్పులు

**గుంతకల్లు రైల్వే,నవంబరు 28,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాల మధ్య తిరిగే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని నేటి నుంచి డిసెంబరు ఆఖరు వరకు పొడిగిస్తూ సంబంధిత ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. నర్సాపూర్ నుంచి బెంగళూరు వెళ్లే నెంబర్ 07153ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబరు 27వరకు,బెంగళూరు నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07154ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 30న శనివారం నుంచి డిసెంబరు 28వరకు పొడిగించారు. అలాగే తిరుపతి-అకోల-తిరుపతిల మధ్య తిరిగే నెంబర్ 07605/06ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌లను డిసెంబరు 27/29వరకు పొడిగించారు. ఈ రైళ్లకు స్వల్ప మార్పులు,చేర్పులు చేశారు. ఈ నెల 29న శుక్రవారం తిరుపతి నుంచి,ఆదివారాల్లో అకోల నుంచి బయలుదేరే ఈ రైళ్లకు పూర్ణా,బస్మత్,హింగోలి, వశీం,గద్వాల,వనపర్తి,మహబూబ్ నగర్ రైల్వే స్టేషన్లలో హాల్టింగ్ కల్పించారు. ప్రతి సోమవారాల్లో పూర్ణ నుంచి తిరుపతికి బయలుదేరే నెంబర్ 07609ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబరు 30వరకు,ప్రతి మంగళవారం తిరుపతి నుంచి పూర్ణ వెళ్లే నెంబర్ 07610ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబరు 31వరకు,ప్రతి ఆదివారం తిరుపతి నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07481ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబరు 29వరకు ప్రతి సోమవారం సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07482ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబరు 30వరకు ప్రతి సోమ,బుధ,శుక్రవారాల్లో కాకినాడ టౌన్ నుంచి లింగంపల్లి వెళ్లే నెంబర్ 07445ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబరు 30వరకు ప్రతి మంగళ,గురు,శనివారాల్లో లింగంపల్లి నుంచి కాకినాడ టౌన్ వెళ్లే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబరు 31వరకు పొడిగించారన్నారు.

# సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా నిధి సేకరించాలి

**విజయవాడ,నవంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకొని, డిసెంబర్ 7, 2024న పాటించనున్న ఫ్లాగ్ డే నిధి సేకరణ కార్యక్రమం కోసం, ఆంధ్రప్రదేశ్ సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్, విజయవాడకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాల ప్రకారం, అన్ని శాఖల అధిపతులు మరియు జిల్లా కలెక్టర్లు తమ శాఖలకు చెందిన వాహనాలు, కిరాయి వాహనాలను విజయవాడలోని సైనిక్ వెల్ఫేర్ కార్యాలయం వద్ద ఉంచాలని ఆ ప్రకటనలో వారు కోరినట్లు హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వజిత్ తెలియజేశారు విజయవాడ లోని ఆంధ్రప్రదేశ్ సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ 2024 సంవత్సరానికి సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని డిసెంబర్ 7, 2024 న నిర్వహించనున్నట్లు తెలియజేశారు. దీనికి సంబంధించిన టోకెన్/స్టిక్కర్లు/కార్ ఫ్లాగ్ లు అందించేందుకు వీలైనన్ని ఎక్కువ వాహనాలను ఉంచడానికి సంబంధిత అధికారులందరికీ తగిన సూచనలను జారీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. విజయవాడ లోని ఆంధ్రప్రదేశ్ సైనిక్ వెల్ఫేర్ సంబంధిత జిల్లాల జిల్లా సైనిక్ వెల్ఫేర్ అధికారులు జెండా దినోత్సవం రోజున ఫ్లాగ్ డే కలెక్షన్ల పెంపు కొరకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆ ప్రకటనలో కుమార విశ్వజిత్ తెలియజేశారు.

# పది పడకల తల్లి, బిడ్డల ఆరోగ్య సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలి

## లోక్‌సభలో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

**సచివాలయం. నవంబర్ 28. ప్రభాతవార్త.** విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అదనంగా పది పడకల తల్లి,బిడ్డల ఆరోగ్య సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఆరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలు, శిశువులకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన వైద్య సిబ్బంది, ఇతర మౌళిక సౌకర్యాల పెంపు, వాటికి కావాల్సిన నిధులను నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా మంజూరు చేయాలని గురువారం లోక్‌సభలో ఈ అంశాన్ని ఎంపి చిన్ని లేవనెత్తారు. నవంబర్ 5వ తేదీ ఎన్టీఆర్ జిల్లాలో నిర్వహించిన దిశ సమావేశంలో వైద్య, ఆరోగ్యశాఖతో జరిపిన సమీక్షాలో ఈ విషయాలు గుర్తించినట్లు తెలిపారు. పార్లమెంట్ పరిధిలో గల ఆరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలాల పరిధిలోని మొత్తం జనాభా సంఖ్య 11,35,129 ఉండగా ఇందులో గర్భిణీ స్త్రీల సంఖ్య 17,624, శిశువుల నమోదు 15,247 గా ఉందన్నారు. ఈ ఆసుపత్రుల్లో ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీలు సురక్షితంగా, సమర్ధవంతంగా చేయాల్సిన అవసరం ఉందన్నారు. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు వంద శాతం మెరుగైన వైద్య సేవలను అందించడానికి ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా ఈ అంశాన్ని త్వరితగతిన ఆమోదించాలని ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) విజ్ఞప్తి చేశారు.

# 'వసీం బేగ్' ఆధ్వర్యంలో జియో ట్యాగింగ్ కార్యక్రమం

## - సేకరించిన వివరాలు అధికారులకందచేత

**విజయవాడ కార్పొరేషన్,నవంబరు 28,ప్రభాతవార్త** మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర ఆదేశాల ప్రకారం గురువారం స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా పట్టణ ప్రణాళికాధికారి,ప్రత్యేకాధికారి అయిన వసీం బేగ్ సచివాలయ సిబ్బందితో కలసి 12వ డివిజన్‌లో ఎన్‌పిసిఐ,ఇంటింటికి జియో ట్యాగింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటి సర్వే జియో ట్యాగింగ్ పురోగతికి సంబంధించి కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన ఎన్‌పిసిఐ నిష్క్రియాత్మక చర్యలు,సర్వే పనులు పూర్తి చేయక పోవడంతో సదరు పనులను రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్,జిల్లా మెజిస్ట్రేట్,కమీషనర్ నిర్వహించిన సమీక్షా సమావేశంలో టెలికాన్ఫరెన్స్ ద్వారా గృహాల సర్వే,ఎన్‌పిసిఐ ఇన్‌యాక్టివ్ అకౌంట్స్ యాక్షన్ తీసుకున్న సర్వేకు సంబంధించి జియో ట్యాగింగ్‌ను పూర్తి చేయాలని ఆదేశించారు. వార్డు సెక్రటేరియట్ లోని వార్డు స్పెషల్ ఆఫీసర్లు,కార్యనిర్వాహకులందరూ ఉదయం 6 గంటలకు ఫీల్డ్‌కు హాజరై క్షేత్రస్థాయిలో సర్వే పనుల పురోగతిని పరిశీలించి నివేదికను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు రె ండు రోజుల్లో అందచేయాలని నేడు,రేపటి లోగా ఈ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఆ ఆదేశాల మేరకు గురువారం స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా సచివాలయ సిబ్బందితో కలసి ప్రత్యేక అధికారి 12వ వార్డులో ఇంటింటికి జియో ట్యాగింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి సేకరించిన నివేదికను ఉన్నతాధికారులకు అందచేశారు.

# అడవిలో మేకల కాపరి దారుణ హత్య

**కొండాపురం, (నెల్లూరు) నవంబర్ 28, ప్రభాతవార్త :** మేకలు మేపుకోవడానికి అడవికి వెళ్లిన వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన కొండాపురం మండలం గానుగపెంట గ్రామంలో చోటుచేసుకుంది. మృతుని బార్య, పోలీసులు తెలిపిన కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గానుగపెంటకు చెందినబంకా తిరిపాలు (59)అనేవ్యక్తికి చెందిన మేకలను మేపుకోవడానికి రోజులాగానే బుదవారం మేకల తోలుకొని దగ్గరలోని అడవికి వెళ్లాడు. సాయంత్రమైనా మేకలు కానీ, యజమాని కానీ ఇంటికి తిరిగి రాకపోవడంతో మృతుడు తిరిపాలు బార్య ఆందోళన చెందింది. దీనితో ఇరుగు,పొరుగువారితో చెప్పి,వారిన తీసుకొని అడవిలో కొత దూరం వెతికినా ఫలితం దక్కలేదు. దీనితో అనుమానం వచ్చిన మృతుని బార్య కొండాపురం పోలీసులకు తన బర్త ,మేకలు రాలేదంటూ పిర్యాదు చేసింది. అయితే గురువారం ఉదయం ఓ వ్యక్తి మండలంలోని జంగాలపల్లెనుండి కొన్ని మేకలు తోలుకొని వెళ్తున్నట్లు గానుగపెంటకు సమాచారం అందజేశారు. అదేక్రమంలో అదేవ్యక్తి కలిగిరి మండలంలోని చిన్న అన్నలూరు పంచాయితీ,అగ్రహారంలో మేకపోతులను అతితక్కువ దరకు అమ్మకాలు సాగిస్తున్నట్లు చరవాణీద్వారా గానుగపెంట వాసులకు , బాదితురాలికి తెలియ జేశారు. అగ్రహారం పక్కనేఉన్న తొగురువారి పాళెంలో ఉన్న మృతుని బందువులు మేకలను అమ్మేవిషయం తెలిసి అక్కడకు వెళ్లగామేకలు అమ్మేవ్యక్తి మేకలను వదిలేసి పరారైనట్లు వారు తెలిపారు.దీనితో అనుమానం బలపడి గానుగపెంట అడవిలో గాలించిగా మృతుడు ఓచోట చనిపోయినట్లు గుర్తించారు. అంతేగాక ఎవరో మేకలకోసమే తమబర్త మెడకు వైరుతో లాగి చంపేసినట్లు మృతుని బార్య తెలిపింది. విషయం తెలుసుకున్న కొండాపురం యస్ఐవెంకట్రావు, కలిగిరి సిఐవెంకటరమణ సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించగా కావలి డియస్పీ పి.శ్రీదర్‌సంఘటనా స్తలానికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతదేహాన్ని వైద్యపరీక్షలనిమిత్తం కావలికి తరలించి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. మాకుటుంభం అతిపేదకుటుంభమని మేకలు కాసుకొని జీవనం సాగిస్తున్న నా బర్తను మేకలు దొంగిలించే క్రమంలో చంపేశారన్నారు.



# ధ్వజారోహణంతో ప్రారంభమైన అమ్మవారి బ్రహ్మోత్సవాలు

**తిరుచానూరు, నవంబర్ 28, ప్రభాతవార్త:** తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలకు గురువారం ఉదయం శాస్త్రోక్తంగా ధ్వజారోహణం నిర్వహించారు. ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవ, సహస్ర నామార్చన, నిత్య అర్చన జరిపారు. అనంతరం ఉదయం 6.30 గంటలకు నాలుగుమాడ వీధుల్లో తిరుచ్చి ఉత్సవం జరిపి, ధ్వజ స్థంభ తిరుమంజనం నిర్వహించారు.

ఉదయం 9 గంటలకు బ్రహ్మోత్సవాలకు సకల దేవతలను ఆహ్వానిస్తూ గజపటాన్ని ఆరోహణం చేశారు. తితిదే ఈవో జె. శ్యామల రావు దంపతులు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీధర్, డిప్యూటీ ఈవో గోవింద రాజన్, పాంచరాత్ర ఆగమ సలహాదారు మణికంఠ స్వామి, కంకణ భట్టార్ శ్రీనివాసాచార్యులు, అర్చకులు బాబు స్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సౌత్ వెస్ట్ జోన్ మహిళల వెయిట్ లిఫ్టింగ్ పోటీల విజేత శివాజీ యూనివర్సిటీ కొల్హాపూర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబర్ 28,ప్రభాతవార్త :** వర్సిటీలో ఈనెల 26నుంచి జరుగుతున్న సౌత్ వెస్ట్‌జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల మహిళల వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ఓవరాల్ టీమ్ చాంపియన్‌షిప్ ట్రోఫిని కొలా హ్పూర్ లోని శివాజీ యూనివర్సిటీ కైవశం చేసుకుంది.రన్నర్స్‌గా విశాఖలోని ఆం ధ్రయూనివర్సిటీ,కేరళలోని యూనివర్సిటీ ఆఫ్ కాలికట్ మూడో స్థానంతో సరిపెట్టుకుంది. పోటీల నిర్వహక కార్యదర్శి ఆచార్య పిపిఎస్ పాల్‌కుమార్ ఫలితాలను విడుదల చేశారు.బెస్ట్ లిఫ్టర్‌గా యూనివర్సిటీ ఆఫ్ ముంబైకి చెందిన క్రీడాకారిణి సౌమ్య దాల్వి కైవశం చేసుకున్నారు.ఆచార్య నాగార్జున యూనివర్సిటీకి చెందిన క్రీడాకారిణి టి.రేణుక స్ట్రాంగ్ ఉమెన్ కేటగిరి అవార్డును సొంతం చేసుకున్నారు.విజేతలకు ఆచార్యులు గంగాధరరావు,రత్నషీలా మణి,జి.సింహాచలం లు ట్రోఫీలను అందజేశారు.మూడురోజులు జరిగిన ఈ పోటీల్లో 365మంది మహిళా క్రీడాకారులు పాల్గొని పోటీలను విజయవంతం చేశారన్నారు.ఈ సందర్భంగా యూనివర్సిటీలో క్రీడల నిర్వహణకు తోడ్పాటు అందించిన




ఓవరాల్ చాంపియన్‌షిప్ ట్రోఫి శివాజీ యూనివర్సిటీకి అందజేస్తున్న ఏఎన్యూ విసి గంగాధరరావు

విసి, రెక్టార్ ,రిజిస్ట్రార్లకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర భంలో టెక్నికల్ కమిటీ ఛీఫ్‌గా వ్యవహరించిన వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బడేటి వెంకటరామయ్య,ఆంధ్రప్రదేశ్ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ సెక్రటరీ దిల్షాబాబు,డాక్టర్ డి . స ా ర్య నా రా య ణ , డా క్ట ర్ రామ్మోహనరావు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయంచే కార్తిక వనభోజనాలు: తరలి వచ్చిన భక్తులు

**శ్రీకాళహస్తి,నవంబర్ 28 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో గురువారం భరద్వాజతీర్థంలో వనభోజనాలను ఏర్పాటు చేసారు.శ్రీకాళహస్తీశ్వరాలయం ప్రతి ఏడాది కార్తీక మాసంలో మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా దీపాలు వెలిగించుకొనుటకు ప్రత్యేక మండపం ఏర్పాటు చేయటం జరుగుతుంది.ఈ ఏడాది ఇక్కడ స్వామి అమ్మవార్ల విగ్రహాలను కూడా ఏర్పాటు చేసారు.కాగా కార్తీక మాసంలో నిర్వహించే వనభోజనాలను భరద్వాజతీర్థంలో చెట్ల కింద ఏర్పాటు చేయటం ఆనవాయితి.ఈ ఏడాది ఫెంగల్ తుఫాను హెచ్చరికతో ముందు జాగ్రత్తగా గంగాసదన్‌లో ఏర్పాటు చేసారు.ఇక్కడ ప్రత్యేకంగా లాన్ ఏర్పాటు చేసారు.ఈ వనంలో 'వన భోజనం' ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా ఆలయ ఇఒ టి.బాపిరెడ్డి దంపతులు వనభోజనాలను ప్రారంభించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తున్నట్లు వనభోజనాలను ప్రారంభించేందుకు ముందు ఇఒ బాపిరెడ్డి వివరించారు. స్థానిక శాసనసభ్యుడు బబొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి కొత్త ప్రభుత్వంలో ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాల్లో కొత్తదనం ఉండాలని సూచించారన్నారు. ఈ మేరకు కార్తీక మాసం మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాటు చేసామన్నారు.అలాగే శనివారం రాత్రి జీవనది స్వర్ణముఖి నదిలో' నదీ హారతుల'ను నిర్వహించనున్నట్లు వివరించారు. ఇందుకు విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు వివరించారు. ఆలయంలో ధార్మిక కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.

అంతేకాక వచ్చిన ప్రతిభక్తునికి సుదర్శనం,సత్వర దర్శనం కోసం ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. కార్తీక మాసంలో వనభోజనంలో చెట్ల కింద కూర్చొని భోజనం చేయటం ఆనవాయితి అన్నారు. దీని వల్ల స్వచ్ఛమైన గాలి తో ఆరోగ్యం చేకూరుతుందన్నారు.అంతేకాక కలసి మెలసి ఉత్సాహంగా ఉల్లాసంగా సహపంక్తి భోజనాలతో



వనభోజనాల్లో భోజనం చేస్తున్న ఇఓ దంపతులు

ప్రేమానురాగాలు, అప్యాయతలు చేకూరుతాయన్నారు. ఇలాంటి వాతావరణం ఒక్క హిందూ సమాజంలోనే ఉంటుందన్నారు.ఈ కార్యక్రమాల్లో డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి,

ఎఇఒలు హేమామాలిని, లోకేష్‌రెడ్డి, సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్సెసెక్టర్లు హరియాదవ్, కళ్యాణి ఆలయ ఉద్యోగులు, అర్చకులు, వేదపండితులు హాజరయ్యారు. వచ్చిన అతిధులకు ఇఒ బాపిరెడ్డియే స్వతహాగా భోజనాలను వడ్డించారు.

# చంద్రబాబు మాటలకే పరిమితం!

## - వరి ధాన్యం కొనుగోలులో తీవ్ర నిర్లక్ష్యం

### - వైఎస్సార్సీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజం



**అనంతపురం, నవంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం మాటలకే పరిమితం అవుతుంది. కూటమి ప్రభుత్వం మెడలు వంచి హామీలను అమలు చేసేలా చేయాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉంద్ది అని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హామీలు ఇవ్వడం..అధికారంలోకి వచ్చాక కాలం వెళ్లదీయడం చంద్రబాబుకు అలవాటేనని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వానికి ఆరు నెలల హనీమూన్ పిరియడ్ ముగిసిందని, ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖరీఫ్‌లో పండిన అరకొర పంటలకు కూడా మద్దతు ధర లభించని పరిస్థితి ఉందని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. వరి, వేరుశనగను కల్లాల్లో వేసుకుని దిక్కుతోచని స్థితిలో రైతాంగం ఉందన్నారు. వాతావరణ పరిస్థితుల కారణంగా పంటకు మొలకలు కూడా వస్తున్నాయన్నారు. వ్యాపారులు, మిల్లర్లపై నియంత్రణ లేదని విమర్శించారు. ధరలను వ్యాపారులే నిర్ణయించే పరిస్థితి నెలకొందని తెలిపారు. పంటలకు మద్దతు ధర అని ఆర్భాటంగా ప్రకటించినా అందుకు తగ్గట్టు రైతుకు న్యాయం జరగడం లేదని చెప్పారు. వరి సాధారణ రకం క్వింటాల్ మద్దతు ధర రూ.2300, ఏ గ్రేడ్ రకం రూ.2320 అని ప్రకటించినా ఎక్కడా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదన్నారు. ఫలితంగా రూ.1950 నుంచి రూ.2050కే అమ్ముకుంటున్న పరిస్థితి ఉందన్నారు. మొక్కజొన్న మద్దతు ధర రూ.2225 అని ప్రకటించినా తక్కువకే అమ్ముకోవాల్సి వస్తోందన్నారు. అదే గత ఏడాది మొక్కజొన్న క్వింటాల్ ధర రూ.3 వేలు పలికిందని గుర్తు చేశారు. ఇక వేరుశనగ సాగు చేసిన రైతుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. క్వింటాల్‌కు మద్దతు ధర రూ.6783 ప్రకటించినా బస్తా కేవలం రూ.1800కే అమ్ముకుంటున్నారని తెలిపారు. వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 37 లక్షల మెట్రిక్ టన్నులు సేకరిస్తామని సాక్షాత్తూ సివిల్ సప్లయ్స్ శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారని, కానీ ఇప్పటి వరకు కేవలం 4.50 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సేకరించినట్లు అనంత తెలిపారు. పైగా రైతులు తమ సెల్‌ఫోన్ ద్వారా వాట్సాప్‌లో "హాయ్" అని చెబితే ధాన్యం కొంటామని గొప్పలు చెప్పుకున్నారని..క్షేత్రస్థాయిలో అలాంటి పరిస్థితి లేదన్నారు. రైతులు ధాన్యమంతా అమ్ముకున్నాక కొనుగోలు చేస్తారా? అంటూ ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం వ్యాపారస్తులకు మద్దతుగా ఉంటోందా? లేక రైతులకు మద్దతుగా ఉంటోందని అని అన్నారు. కేవలం ఆర్భాటాలు, ప్రచారానికి మాత్రమే మద్దతు ధరలు ఉన్నాయని మండిపడ్డారు. రైతులు కష్టాల్లో ఉంటే పట్టించుకునే ప్రజాప్రతినిధులు కరువయ్యారని అనంత మండిపడ్డారు. ఎంపీలు, ఎమ్మెల్యేలుగా గెలిచిన వాళ్లు వారి లోకంలో వాళ్లు ఉన్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, పురంధరేశ్వరి తదితర నాయకులంతా నిత్యం వైఎస్ జగన్‌ను దూషించడమే పనిగా పెట్టుకున్నారని తెలిపారు. ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అధిక ధరలకు విక్రయిస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర కన్నా అధికంగా అమ్ముతున్నా అడిగే వారే కరువయ్యారని తెలిపారు. చివరకు పిచికారీ మందులపై కూడా లీటర్‌పై రూ.100 నుంచి రూ.500 అధికంగా అమ్ముతున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాల్లో విత్తనాలు, ఎరువులు అందజేశామని, కానీ నేడు కూటమి ప్రభుత్వం జగన్‌పై ఉన్న అక్కసుతో ఆ కేంద్రాలను మూసివేసిందని మండిపడ్డారు. ధరల నియంత్రణ విషయంలో నిఘా పెట్టాల్సిన విజిలెన్స్, వ్యవసాయశాఖ అధికారులు అక్రమార్జనకు పాల్పడుతున్నారని విమర్శించారు. అందువల్లే వ్యాపారులు ఇష్టారాజ్యంగా అమ్మకాలు చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు.

# బ్యాంకుల ద్వారా ఉద్యోగులు, పెన్షనర్లకు బీమా!

విజయవాడ నవంబర్ 28 ప్రభాతవార్త ప్రతినిధి: ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా ఉద్యోగులు పెన్షనర్లు, ఇతర వర్గాలకు ఉద్యోగ ఆరోగ్య బీమా పథకాన్ని జాతీయ బ్యాంకులు , బీమా కంపెనీల ద్వారా అమలు చేసే దిశలో ఏపీ ప్రభుత్వం కార్యచరణ రూపొందిస్తోంది. ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా ఉద్యోగులు పెన్షనర్లు, ఇతర వర్గాలకు వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి. ఇప్పుడు ప్రభుత్వం వారికి ట్రస్టు ద్వారా కాకుండా ఎంపికచేసే కంపెనీల ద్వారా బీమా కల్పించే కొత్త ప్రతిపాదనపై ఆలోచన చేస్తోంది.. ఆరోగ్య బీమా కోసం ఉద్యోగులు, పెన్షనర్లు ప్రతినెలా చెల్లించే వాటాకు అదనంగా అంటే మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తోంది. బీమా సదుపాయం పొందేందుకు ఏడాదికి ఒక్కో ఉద్యోగి, పెన్షనర్ సుమారు రూ.7వేల వరకు చెల్లిస్తుంటారు. ఇదే సమంలో జాతీయ బ్యాంకుల్లో కొన్ని తమ వద్ద సేవింగ్ ఖాతాలు గల వారికి ప్రమాద, వైద్య బీమాలు అమలుచేస్తున్నాయి. ఉద్యోగుల పెన్షనర్ల వేతనాల చెల్లింపుల ఖాతాలను జాతీయ బ్యాంకుల్లోనే ఉండేలా చూస్తే బీమా ప్రీమియం తగ్గుతుందా? ప్రయోజనాలు ఎలా ఉంటాయన్నదానిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టిపెట్టింది. ఇప్పటికే రెండు బ్యాంకుల ప్రీమియం రూ.2500 మాత్రమే ఉన్నట్లు అధికారుల దృష్టికొచ్చింది. కేరళలో ఈ విధానం ఇప్పటికే అమల్లో ఉంది. ఈ విషయమై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ అధ్యక్షతన సచివాలయంలో బుధవారం ఉన్నతస్థాయి సమీక్ష జరిగింది. ప్రభుత్వ ఉద్దేశాలను బ్యాంకులు, బీమా కంపెనీల వారికి అధికారులు వివరించారు. బీమా కవరేజీ ఏ స్థాయిలో ఉండాలి? ప్రస్తుతం ఏ రాష్ట్రాల్లో ఈ విధానం అమల్లో ఉందన్న దానిపై ఈ సమావేశంలో చర్చించారు. త్వరలో మరోసారి సమావేశం కానున్నారు. తక్కువ ప్రమీయంతో మెరుగైన బీమా సౌకర్యాన్ని కల్పించే బ్యాంకుల్లో వేతనాలు జమ చేయడం ద్వారా వాటిలో నగదు లావాదేవీలు పెరుగుతాయి.

దీనికి అనుగుణంగా ఆర్థిక ప్రయోజనాలు పొందాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు పెన్షనర్లు కలిపి 8.50 లక్షల మంది ఉన్నారు. మెడికల్ రీయింబర్స్‌మెంట్, ట్రస్టు ద్వారా ఏడాదికి సుమారు రూ.600 కోట్ల వరకు చికిత్సల నిమిత్తం చెల్లిస్తున్నారు.

# రాష్ట్రంలో నేటి నుంచి ర్యాంప్ సర్వే

**విజయవాడ నవంబర్ 28 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల పనితీరును మెరుగుపరచడం వాటి అభివృద్ధిని వేగవంతం చేసే లక్ష్యంతో రైజింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ఎంఎస్ఎంఈ పెర్ఫార్మెన్స్ ఈ నెల 29 నుంచి సర్వే నిర్వహిస్తున్నట్లు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుదర్శనబాబు ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1 వరకు సర్వే చేస్తాం. ఈ ప్రక్రియను గ్రామ వార్డు సచివాలయాల సిబ్బంది నిర్వహిస్తారు. రాష్ట్రంలోని అన్ని ఇండస్ట్రియల్ పార్కులనూ సర్వే పరిధిలోకి తీసుకుంటామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని ఎంఎస్ఎంఈల డేటా బేస్‌ను అభివృద్ధి చేయడం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలపై వారికి అవగాహన కల్పించడం, మహిళలు, ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తల నైపుణ్యాలను ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా అభివృద్ధి చేయడం, ఉద్యమ్, ఉద్యమ్ అసిస్ట్ పోర్టల్‌లో నమోద కాని ఎంఎస్ఎంఈలకు శిబిరాలు నిర్వహించడం, రాష్ట్రంలో బిజినెస్ డెవలప్‌మెంట్ సర్వీస్ ప్రొవైడర్లను తయారు చేయడం, ప్రొక్యూర్‌మెంట్ అండ్ మార్కెటింగ్ సపోర్ట్ కార్యక్రమం, ట్రేడ్ రిసీవబుల్ అండ్ డిస్కౌంటింగ్ సిస్టం, రాష్ట్రలోని ఎస్‌హెచ్‌జీ ఉమెన్ ఎంటర్‌ప్రైజెస్ సర్వే చేసి వాటిని ఉద్యమ్ రిజిస్ట్రేషన్‌లోకి తీసుకురావడం. వాణిజ్య సేవా రంగంలోని అన్ని ఎంఎస్ఎంఈలను సర్వే చేసి డిజిటల్ ప్లాట్‌ఫాంలోకి తీసుకువచ్చి ఏపీ ఎంఎస్ఎంఈ వన్ పోర్టల్‌కు అనుసంధానిస్తామన్నారు. ఉద్యమ్, ఉద్యమ్ అసిస్ట్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకునేలా ఎంఎస్ఎంఈలకు అవగాహన కల్పిస్తాం. పరిశ్రమల శాఖ, ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లు సర్వేను పర్యవేక్షిస్తాయి. దీనికోసం ఎంఎస్ఎంఈ సర్వే అండ్ సపోర్ట్ పేరిట యాప్‌ను రూపొందించామన్నారు.

# 70 వేల కోట్ల నిధులతో రహదారుల రూపురేఖలు మారుస్తాం

### ఆర్ అండ్ బి మంత్రి టిడి జనార్ధన్ రెడ్డి

**రాజంపేట అర్బన్ ,నవంబర్ 28 ప్రభాతవార్త** కేంద్ర ,రాష్ట్ర ప్రాయోజిత కార్యక్రమాలతో కలిపి రాష్ట్రంలో రహదారులన్నింటికీ 70 వేల కోట్లతో మరమ్మత్తులు, అభివృద్ధి పనులు చేయనున్నట్లు రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు.గత జగన్ హయాంలో ఐదేళ్లలో కనీసం గుంతలు కూడా పూడ్చకుండా రాష్ట్రంలో వదిలివేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందని విమర్శించారు. గురువారం అన్నమయ్య, కడప జిల్లాల పరిధిలోని రాజంపేట, నందలూరు ,ఒంటిమిట్ట మండలాల్లో మంత్రి పర్యటించారు. గుంతలు పూడ్చే పనులకు మంత్రి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూపిపిపి మోడల్ లో రాష్ట్ర రహదారులు, జాతీయ రహదారుల అభివృద్ధి కోసం మూడు వేల కోట్లు వెచ్చించనున్నామని తెలిపారు. అలాగే భారత్ మాల కార్యక్రమంలో భాగంగా రూ 28 వేల కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. కేంద్ర ,రాష్ట్ర ప్రాయోజిత కార్యక్రమాలతో కలిపి రాష్ట్రంలో రహదారులన్నింటికీ 70 వేల కోట్లతో మరమ్మత్తులు, అభివృద్ధి పనులు చేయనున్నట్లు తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిటిని ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నారన్నారు.

ఆర్ అండ్ బి రహదారులను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 860 కోట్ల వ్యయంతో గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని చేపట్టినట్లు రెడ్డి తెలిపారు.

రాష్ట్ర వ్యాప్తంగా గోతులు పడిన రహదారులకు మరమ్మతులు చేపట్టి గుంతల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు.

అనంతరం రూ 4.9 లక్షలతో మల్లకాటి పల్లి నుండి బెస్తవారిపల్లి వరకు 11 కిలోమీటర్ల మేర చేపట్టిన రహదారుల మరమ్మతుల పనులను ప్రారంభించే ప్యాచ్ వర్క్ పనుల్లో మంత్రి పాల్గొన్నారు.

జరిగిందన్నారు. దశలవారీగా రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను ప్రజలందరికీ అందివ్వడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో టిడిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు ,ఇన్చార్జి ఆర్ అండ్ బి ఎస్ఇ సహదేవరెడ్డి,కడప ఆర్ అండ్ బి ఈ ఈ నాగేశ్వర రెడ్డి,కడప ఆర్ అండ్ బి ఈ ఈ మాధవి,ఆర్డీవో ఇన్చార్జి వేంకటపతి, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు,టీడీపి రాష్ట్ర అధికార ప్రతినిధి మేడ విజయ శేఖర్ రెడ్డి,రాష్ట్ర కల్లుగీత ఆర్థిక సహకార సంస్థ మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబరు 1కి వాయిదా

>> చేశారు. కోర్టు తిరస్కరించడంతో వారం రోజులు సమయం కావాలంటూ దర్యాప్తు అధికారికి వాట్సాప్ ద్వారా సందేశం పంపించారు ఆర్జీవీ. అనంతరం ఈ నెల 25వ తేదీన విచారణకు హాజరుకావాలంటూ పోలీసులు మరోసారి నోటీసులు పంపారు. అయితే దానికి కూడా హాజరు కాకపోగా అప్పటి నుంచి ఇప్పటి వరకూ పోలీసులకు కన్పించకుండా తప్పించుకుని తిరుగుతున్నారు. నేతల పోలికలతో ఉన్న నటులతో ఓ పార్టీకి అనుకూలంగా సినిమాలు తీయడమే కాకుండా వాటి ప్రమోషన్ కోసం అప్పటి విపక్ష నేతలైన చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్‌లపై ఆర్జీవీ అనుచిత వ్యాఖ్యలు చేసారు.

# రాజ్యాంగ ఉల్లంఘన

>> కోసం పని చేస్తున్నారు. కంటిన్యూగా నాపై నిందలు వేస్తున్నారు. నాపై దుష్ప్రచారం చేస్తున్నారు. నా ప్రతిష్టకు భంగం వాటిల్లేలా చేస్తున్నారు. వాస్తవాలు మరుగునపర్చి, పచ్చి అబద్ధాలు వండి వారుస్తున్నారు యూనిట్ పవర్ రూ.2.49కే కొనడం, ఐఎస్‌టీఎస్ మాఫీ.అవన్నీ దాచిపెట్టి, నాపై ఆరోపణలు చేస్తున్నారు.నా పేరు ప్రఖ్యాతలు నాశనం చేయాలని చూస్తున్నారు.అందుకే 48 గంటల సమయం ఇచ్చి, క్షమాపణ చెప్పాలని కోరుతాను. వారు ఆ పని చేయకపోతే, రూ.100 కోట్లకు పరువు నష్టం దావా వేస్తాను. విద్యా రంగంలో మార్పులు చేసి, చరిత్ర సృష్టించాం. మేము మంచి చేసాం,అది ప్రజలు గుర్తిస్తారన్నారు. ఈ సమావేశంలో తమ ప్రభుత్వం హయంలో జరిగిన అంశాలను జగన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చూపించారు.

**మహాత్మా జ్యోతిరావు పూలేకు మాజీ సీఎం జగన్ నివాళి**

మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా వైయస్ జగన్ నివాసంలో ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయ ఇంఛార్జ్, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్, మాజీ మంత్రులు జోగి రమేష్, విడదల రజిని, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అంకంరెడ్డి నారాయణమూర్తి పాల్గొన్నారు.

## టెన్త్ పరీక్ష ఫీజు గడువు డిసెంబరు 5 వరకు పొడిగింపు

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 10వ తరగతి పరీక్ష ఫీజును ఆన్‌లైన్‌లో చెల్లించడానికి అవకాశం కల్పించిన నేపథ్యంలో.. గడువును మరోసారి పెంచారు. మొదట ఈ నెల 18 వరకు ఉన్న గడువును కాస్త.. 28 వరకు పొడిగించగా.. మరోసారి డిసెంబర్ 5 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించి ప్రభుత్వ పరీక్షల సంచాలకులు ఏ కృష్ణారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకి 2025 మార్చిలో జరిగే వార్షిక పరీక్షలకి సంబంధించిన ఫీజును ఈ నెల 18 వరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా చెల్లించడానికి మొదట అవకాశం కల్పించారు.

# సంక్షోభ హాస్టళ్లుగా మారిన సంక్షేమ హాస్టళ్లు

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ఏలుబడిలో సంక్షేమ హాస్టళ్లన్నీ సంక్షోభ హాస్టళ్లుగా మారిపోయాయని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు మండిపడ్డారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. హోం, సోషల్ వెల్ఫేర్, ఎడ్యుకేషన్, మున్సిపల్ ఇలా ముఖ్యమైన మంత్రిత్వ శాఖలన్ని సిఎం రేవంత్‌రెడ్డి దగ్గరే ఉంచుకున్నారని అన్నారు. పరిపాలన గాలికొదిలేసి మహారాష్ట్ర, ఢిల్లీ పర్యటనలతో టైం వెల్లదీస్తున్నారంటూ మండిపడ్డారు. ఫుడ్ పాయిజన్ ఘటనలపై హైకోర్టు మొట్టికాయలు వేస్తే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ గురుకుల పాఠశాలల్లో 51 మంది విద్యార్థులు చనిపోయారని, 23 మంది అభశుభం తెలియని విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడ్డారన్నారు. 10 మంది అనుమానాస్పద స్థితిలో మరణించారని, నలుగురు విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో, 14 మంది అనారోగ్యంతో చనిపోయారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా 886 మంది విద్యార్థులు అస్వస్థతకు లోనయినట్లు తెలిపారు. రాష్ట్రంలో 38 గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదయ్యాయయన్నారు. సిఎం రేవంత్ రెడ్డికి సోనియా కుటుంబానికి ఊడిగం చేసుకోవడమే తప్పితే పేద ప్రజల గురించి ఆలోచించే సోయిలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం యేడాది పాలన పూర్తయింది. ఇప్పటివరకు ముఖ్యమైన మంత్రిత్వ శాఖలన్నీ రేవంత్ రెడ్డి దగ్గరే ఉంచుకున్నారు. సంక్షేమ హాస్టళ్లలో ప్రతిపక్షాలు కుట్రచేసి పిల్లల్ని చంపేస్తున్నరంటూ మంత్రి సీతక్క మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాల మీద నెపం నెట్టి రాజకీయ లబ్ధిపొందాలనుకోవడం సిగ్గుచేటు అన్నారు. పిల్లలు చనిపోయేంతవరకు వస్తుంటే ప్రభుత్వ ఇంటెలిజెన్స్ ఎక్కడికి పోయింద న్నారు. తెలంగాణ చరిత్రలో ఎన్నడు లేనంతగా సిఎం రేవంత్ సొంత జిల్లా నారాయణపేటలోని ఒక్క ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోనే మూడుసార్లు ఫుడ్ పాయిజన్ ఘటనలు జరిగాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేతిలో కమలం లేదు.

# మరో 14 పోస్టాఫీసుల్లో పాస్‌పోర్టు స్లాట్ల కేంద్రాలు

### ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి జొన్నలగడ్డ శైలజ

**హైదరాబాద్ నవంబరు 28, ప్రభాతవార్త:** పాస్‌పోర్టు సేవలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలోని 14 పోస్టాఫీస్ సేవా కేంద్రాలలో స్లాట్‌లను పెంచబోతున్నట్లు ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి జొన్నలగడ్డ శైలజ అన్నారు. గురువారం హైదరా బాద్‌లోని చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ కేంద్ర కార్యాల యంలో చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ డాక్టర్ పివిఎస్.రెడ్డి అధ్యక్షతన పోస్ట్‌ఆఫీస్ పాస్‌పోర్టు సేవా కేంద్రాలు, పోస్ ఆఫీస్ ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ కేంద్రాల వద్ద వినియోగ దారుల సేవలను మెరుగుపర్చడానికి తెలంగాణ ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి, చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ సంయుక్త సమావేశం జరిగింది. ఈ విషయంలో అవగాహన కలిగించడంతో పాటు పోస్ట్‌ఆఫీస్ పాస్‌పోర్టు సేవవా కేంద్రాల వద్ద సౌకర్యాలను అప్‌గ్రేడ్ చేయడానికి ప్రచార సామాగ్రిని ప్రదర్శిస్తామన్నారు.

డాక్టర్ పివిఎస్.రెడ్డి మాట్లా డుతూ ఆధార్ విషయంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 265 పోస్ట్ ఆఫీస్‌లలో ఆధార్ ఎన్‌రోల్‌వమెంట్ కేంద్రా లను పూర్తిస్థాయిలో పనిచేసేలా చేయడానికి యుఐడిఏఐ పేర్తి సహాయాన్ని అందిస్తుందని హామీ ఇచ్చారు. ఇందులో యుఐడిఏఐ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ పోస్ట్స్ ఆధ్వర్యంలో ఆపరేటర్ శిక్షణలో , గరిష్ట ఆపరేటర్ సర్టిఫికేట్‌కు భరోసా ఇవ్వడానికి సంసిద్ధత వ్యక్తం చేస్తున్నట్లు వివరించారు. 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు కేటగిరిలో పిల్లల నమోదు కోసం పెండింగ్‌లో ఉన్న ఆధార్ కవరేజ్‌ని, 5 నుంచి 7 సంవత్సరాలు, 15 నుంచి 17 సంవత్సరాల పిల్లలకు బయోమెట్రిక్ అప్‌డేట్‌లను హైలైట్ చేస్తూ, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక కేంద్రాలు, మాధ్యమిక పాఠశాలలు, జూనియర్ కళాశాలు పోస్టల్ క్యాంపులను నిర్వహించడంలో యుఐడిఏఐ సహాయం చేస్తుందన్నారు. రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్‌లు ఈ అప్‌డేట్‌లను వేగవంతం చేయడానికి విస్తృ తంగా ప్రచారం చేయాలని సూచించారు.



సమావేశంలో పాల్గొన్న ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి జొన్నలగడ్డ శైలజ, చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ డాక్టర్ పివిఎస్ రెడ్డి తదితరులు

# దేశంలో కులగణనను చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణ

### ఎఐసిసి రాష్ట్ర ఇన్‌చార్జి, సిడబ్ల్యుసి సభ్యురాలు దీపాదాస్‌మున్షి

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త :** దేశంలో కుల గణనను చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణ అని ఎఐసిసి రాష్ట్ర ఇన్‌చార్జి, సిడబ్ల్యుసి సభ్యురాలు దీపాదాస్‌మున్షి అన్నారు. రాజ్యసభ మాజీసభ్యుడు వి.హను మంతరావు ఆధ్వర్యంలో గురువారం అంబర్‌పేట్ అలీ కేఫ్ చౌరస్తాలోని మహాత్మాజ్యోతిరావుపూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దీపాదాస్‌మున్షి మాట్లాడుతూ కుల గణనతోనే అన్ని వర్గాలు అభివృద్ధి సాధ్యమన్నారు. మహాత్మా జ్యోతిరావుపూలే, సావిత్రీబాయిపూలే సామాజిక సంస్కరణలకు కృషి చేశారని గుర్తుచేశారు.

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలోని అన్నివర్గాల ప్రజల మధ్య వర్గవైష్యాలను రెచ్చగొడుతోందని విమర్శించారు. టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ గత పదేళ్లలో కెసిఆర్ ప్రభు త్వం చేయలేని ఉద్యోగాలు, ఉపాధికల్పన, రైతురుణ మాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం యేడాదిలోనే చేసి చూపించిందన్నారు. మాజీ ఎంపి వి.హను మంతరావు మాట్లాడుతూ తరావు మాట్లాడుతూ ప్రభు త్వం చేపట్టిన కులగణన దేశానికే ఆదర్శం గా నిలుస్తుందని తెలిపారు.

బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడు తూ ఐదెక రాలలో పూలే నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో అంబర్‌పేట్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి డాక్టర్ రోహిన్‌రెడ్డి, రాష్ట్ర ఫిషర్‌మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి, పిసిసి ప్రధాన కార్య దర్శి ఆర్.లక్ష్మణ్ యాదవ్, బొల్లు కిషన్, పిసిసి కార్యదర్శులు లక్‌పతి యాదగిరిగౌడ్, శంభుల శ్రీకాంత్‌గౌడ్, మాజీ కార్పొరేటర్లు పులి జగన్, పుల్ల నారాయణ స్వామి, దిండి రాంబాబు, గరిగంటి రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామ్మోహన్, షేక్ జమీస్, కోటం అనిల్‌రావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



మహాత్మా జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద ఆయనకు నివాళులర్పిస్తున్న దీపాదాస్ మున్షి, మహేష్‌కుమార్‌గౌడ్, వి.హనుమంతరావు తదితరులు

# నాచారంలో అతిపెద్ద హైపర్‌మార్ట్ వాల్యూజోన్

### లాంఛనంగా ప్రారంభించిన సినీనటుడు బాలకృష్ణ



నాచారంలో వాల్యూజోన్ హైపర్ మార్కెట్‌ను గురువారం జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న సినీనటుడు బాలకృష్ణ తదితరులు

**హైదరాబాద్ (నాచారం), నవంబరు 28, ప్రభాత వార్త:** పటాన్‌చెరులో విజయం సాధించిన హైపర్ మార్ట్.. వాల్యూజోన్ గురువారం నాచారంలో ప్రముఖ సినీనటుడు నందమూరి బాలకృష్ణ చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభమైంది. వాల్యూ జోన్ హైపర్‌మార్ట్ ఆలోచన పి.వెంకటే శ్వర్లు, ఎస్.రాజమౌళి, టి.ప్రసాదరావు, దివంగంత పి.సత్యనారాయణది. మారుతున్న రిటైల్ ఫార్మాట్‌ను రూపొం దించాలనే లక్ష్యంతో ఇక్కడ ప్రారంభమైంది. ఫ్యాషన్, కిరాణ సరుకులు, ఫుట్‌వేర్, లగేజీ, ఫర్నిషింగ్, స్టేషనరీ, సాధారణ సరుకుల తోపాటు ఇందులో ప్రపంచ, భారతీయ బ్రాండ్లను వినియో గదారులకు అందించే లక్ష్యంతో ఇక్కడ అతిపెద్ద హైపర్ మార్ట్.. వాల్యూ జోను ప్రారంభించారు. వాల్యూజోన్‌ను ప్రారం భించిన అనంతరం నటుడు, రాజకీయ నాయ కుడు బాలకృష్ణ మాట్లా డుతూ వాల్యూ జోన్ కచ్చితంగా గొప్ప రిటైల్ ఫ్మారట్ అన్నారు. దీని ఉత్పత్తుల శ్రేణి, షాపింగ్ అనుభవం సాటిలేని రీతిలో హైదరాబాద్‌కు గర్వకారణంగా మారుతుందన్నారు. నాచారంలో రోజువారీ అన్ని అవసరాలు, ప్రత్యేక సందర్భాల కోసం వన్‌స్టాప్ ఫ్యామిలీ షాప్, ఫ్యాషన్, నిత్యావసర సరు కుల, సాధారణ వస్తువులపై 365 రోజులు అద్భుతమైన ఆఫర్లను అందిస్తుందన్నారు. హైదరాబాద్ రిటైల్ ప్రపంచంలో ముందుం టుందన్నారు. వాల్యూజోన్ హైదరాబాద్‌లో బయట పలు ప్రాంతాలకు విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని చెప్పారు. సాంకేతికంగా తెలుగువాళ్లు అంతా ఒక్కటే అన్నారు. అన్ని దేశాల్లో తెలుగువారు రాణిస్తున్నారని చెప్పారు. ప్రతి ఒక్కరికి అవసరమైన ప్రతి వస్తువు ఇక్కడ దొరుకుతుందన్నారు. ఈ సందర్భంగా బాలకృష్ణను చూసేందుకు భారీగా అభిమానులు తరలివచ్చారు. ఎంబిబిఎస్ విద్యా ర్థులకు చేయూత నిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఈ సందర్భంగా బాలకృష్ణ అభినందించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్, బిఆర్ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్, ముత్యంరెడ్డి, భూపాల్‌రెడ్డితోపాటు పలువురు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ లెక్చరర్ల సెలెక్టెడ్ అభ్యర్థుల జాబితా

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టుల భర్తీ కోసం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన పరీక్షలకి సంబంధించి ఎంపికైన అభ్యర్థుల ఫలితాలను కమిషన్ గురువారం ప్రకటించింది. ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లోని లెక్చరర్ పోస్టుల భర్తీ కోసం కమిషన్ నోటిఫికేషన్ నంబర్ 20-2022ను డిసెంబర్ 7, 2022న జారీ చేసింది.

# మహిళల విద్య కోసం అవిశ్రాంతంగా పోరాడిన సంఘ సంస్కర్త

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వ హించారు. అందులో భాగంగా ఖైరతాబాద్‌లోని బీసీ కమిషన్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. బీసీ కమిషన్ చైర్మన్ జి నిరంజన్ పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటిం చారు. జి. నిరంజన్ మాట్లాడుతూ.. జ్యోతి రావు పూలే అని, అంట రాని తనం మరియు కులవివక్ష నిర్మూలన కి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు.

# 'సంక్రాంతికి వస్తున్నాం' ఫస్ట్ సింగిల్

విక్టరీ వెంకటేష్ ఎక్స్ కాప్‌గా నటిస్తున్న హైలీ యాంటిసిపేటెడ్ హోల్సమ్ ఎంటర్‌టైనర్ సంక్రాంతికి వస్తున్నాం. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రం సంక్రాంతికి విడుదలకు సిద్ధమవుతోంది. మేకర్స్ ఈ మూవీ ఫస్ట్ సింగిల్ గోదారి గట్టుకు సంబంధించిన అప్‌డేట్‌తో వచ్చారు. భీమ్స్ సిసిరోలియో ఈ చిత్రానికి మ్యూజిక్ అందించారు. రమణ గోగుల పాడిన ఈ పాట ఆయన కమ్ బ్యాక్‌ని సూచిస్తుంది. ఈ బ్రీజీ రొమాంటిక్ మెలోడీకి భాస్కరభట్ల రిరిక్స్ రాశారు. సాంగ్



పోస్టర్ వెంకటేష్, ఐశ్వర్య రాజేష్ మధ్య ఒక బ్యూటీఫుల్ మూమెంట్, వెన్నెల రాత్రి నేపథ్యంలో సెట్ చేయబడింది. పౌర్ణమి ఆకాశంలో అందంగా వుంది, అద్భుతమైన సెట్టింగ్స్ మధ్య రొమాంటిక్ మూమెంట్స్‌ని ఆస్వాదిస్తున్న జంట ఆకట్టుకుంది. హీరో వెంకటేష్, మరో హీరోయిన్ మీనాక్షిచౌదరితో కలసి ప్రస్తుతం డెహ్రాడూన్, ముస్సోరీ, రిషికేశ్‌లోని అద్భుతమైన ప్రదేశాలలో ఒకపాటను చిత్రీకరిస్తున్నారు. ఈ చిత్రానికి సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు. ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్ కాగా, తమ్మిరాజు ఎడిటర్. ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లేను ఎస్‌కృష్ణ, జి ఆదినారాయణ అందించగా, వి వెంకట్ యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ చేస్తున్నారు. సంక్రాంతికి వస్తున్నాం జనవరి 14న సంక్రాంతి కానుకగా విడుదల కానుంది. తారాగణం: వెంకటేష్, మీనాక్షిచౌదరి, ఐశ్వర్య రాజేష్, ఉపేంద్ర లిమాయే, రాజేంద్ర ప్రసాద్, సాయి కుమార్, నరేష్, జుగి గణేష్, మురళీధర్ గౌడ్, పమ్మి సాయి, సాయి శ్రీనివాస్, ఆనంద్ రాజ్, చైతన్య జొన్నలగడ్డ.

# తుది షెడ్యూల్‌లో 'హరి హర వీర మల్లు'

ప్రాంతీయ భాషా చిత్రాలతోనే జాతీయ స్థాయి గుర్తింపుపొందిన అతికొద్ది మంది కథానాయకులలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఒకరు. ఆయన తన సినీ ప్రయాణంలో తొలిసారిగా హరి హర వీర మల్లు పార్ట్1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్ అనే పీరియాడికల్ యాక్షన్ సినిమాలో నటిస్తున్నారు. ప్రేక్షకులకు ప్రత్యేకమైన మరియు మరపురాని థియేట్రికల్ అనుభవాన్ని అందించాలనే లక్ష్యంతో నిర్మాతలు భారీస్థాయిలో ఈచిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఇటీవల చిత్ర బృందం, హాలీవుడ్ దిగ్గజ యాక్షన్ దర్శకుడు నిక్ పావెల్ ఆధ్వర్యంలో భారీ యుద్ధ సన్నివేశాన్ని చిత్రీకరించింది. పవన్ కళ్యాణ్‌తో పాటు 400, 500 మంది పాల్గొన్న ఈ భారీ యుద్ధ సన్నివేశం కోసం యాక్షన్ దర్శకుడు నిక్ పావెల్‌ని ప్రత్యేకంగా నియమించారు. ఈ యుద్ధ సన్నివేశం అద్భుతంగా రావడంతో చిత్ర బృందం ఎంతో సంతోషంగా ఉంది. హరి హర వీర మల్లు పార్ట్1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్ చిత్రానికి సంబంధించి తాజాగా నిర్మాతలు కీలక విషయాన్ని పంచుకున్నారు. సినిమా చిత్రీకరణ తుది దశకు చేరుకుంది. ఈ వారాంతంలో విజయవాడలో ఆఖరి షెడ్యూల్ ప్రారంభం కానుంది. ఈ షెడ్యూల్‌లో అత్యంత కీలకమైన భారీ సన్నివేశాలను చిత్రీకరించబోతున్నారు. ఈ సన్నివేశాల చిత్రీకరణలో పవన్ కళ్యాణ్‌తో పాటు, 200 మంది ఆర్టిస్టులు



పాల్గొన బోతున్నా రు. ఈ షెడ్యూల్‌తో హరి హర వీర మల్లు చిత్రీకరణ మొత్తం పూర్తి కానుంది. ప్రముఖ బాలీవుడ్ నటుడు, యానిమల్ ఫేమ్ బాబీ డియోల్ ఈ చిత్రంలో కీలకపాత్ర పోషిస్తుండగా, నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తున్నారు. లెజెండరీ నటుడు అనుపమ్ ఖేర్, నాజర్, రఘుబాబు తదితరులు ఈ చిత్రంలో ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. పవన్ కళ్యాణ్ అభిమానుల అంచనాలను దృష్టిలో ఉంచుకుని, యువ దర్శకుడు జ్యోతి కృష్ణ ఈ భారీ యాక్షన్ ఎపిక్‌ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. అద్భుతమైన టీజర్‌ని అందించడంతో పాటు, పవన్ కళ్యాణ్ అభిమానులు ఆనందించేలా ఎప్పటికప్పుడు అప్‌డేట్‌లుఇస్తూ సినిమామీద భారీ అంచనాలు ఏర్పడటంలో జ్యోతి కృష్ణ కీలకపాత్ర పోషించారు. ప్రముఖ ఛాయాగ్రాహకుడు మనోజ్ పరమహంస కెమెరా బాధ్యతలు నిర్వహిస్తున్న ఈ సినిమాకి, లెజెండరీ కళా దర్శకుడు తోట తరణి అద్భుతమైన సెట్‌లను రూపొందించారు. ప్రముఖ వీఎఫ్ఎక్స్ సూపర్ వైజర్, బాహుబలి ఫేమ్ శ్రీనివాస్ మోహన్ ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి పని చేస్తున్నారు. ఆస్కార్‌అవార్డ్ గ్రహీతఎం.ఎం. కీరవాణి ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. పవన్ కళ్యాణ్ చారిత్రాత్మక యోధుడిగా నటిస్తున్న ఈ ఎపిక్ యాక్షన్ డ్రామా హరిహరవీర మల్లు పార్ట్1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్ చిత్రం 2025, మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, మలయాళం, హిందీ మరియు కన్నడ భాషల్లో విడుదల కానుంది.



# 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్' నుంచి టీజర్

వెన్నెల కిషోర్ టైటిల్ రోల్ పోషిస్తున్నమూవీ శ్రీకాకుళం షెర్లాక్‌హోమ్స్. ఈ క్రైమ్ థ్రిల్లర్‌కి రైటర్ మోహన్ రచన, దర్శకత్వం వహిస్తున్నారు. లాస్యారెడ్డి సమర్పణలో శ్రీ గణపతి సినిమాస్ బ్యానర్‌పై వెన్నపూస రమణారెడ్డి నిర్మించిన ఈ చిత్రాన్ని డిసెంబర్ 25న క్రిస్మస్ కానుకగా విడుదల చేయనున్నారు. ప్రమోషనల్ మెటీరియల్ ఇప్పటికే పాజిటివ్ రెస్పాన్స్ తెచ్చుకుంది. మేకర్స్ టీజర్ లాంచ్ చేశారు. టీజర్‌లాంచ్ ఈవెంట్‌లో దర్శకుడు యదు వంశీ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మూవీ టీమ్ అందరికీ కంగ్రాజు లేషన్స్. అందరికీ గుడ్ లక్ అన్నారు. నిర్మాత వంశీ నందిపాటి మాట్లాడుతూ, మీడియా మిత్రులకు ధన్యవాదాలు. రెండు నెలల క్రితం ఈ సినిమాని చూశాను. సినిమా చూస్తూ ఆద్యంతం మెస్మరైజ్ అయ్యాను అన్నారు. యాక్టర్ రవితేజ మహాదాస్యం మాట్లాడుతూ, ఈసినిమాని రిలీజ్ చేస్తున్న వంశీకి థాంక్యూ సో మచ్. ఈ సినిమా వంశి రిలీజ్ చేస్తున్నారని చెప్పినప్పుడు మా డైరెక్టర్ ప్రొడ్యూసర్ కళ్ళల్లో ఆనందం చూశాను అన్నారు. హీరోయిన్ అనన్య నాగళ్ల మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. వంశీ ఈ సినిమా తీసుకున్న తర్వాత మా టీమ్ అందరికీ ఒక కాన్ఫిడెన్స్ వచ్చింది అన్నారు. డైరెక్టర్ రైటర్ మోహన్ మాట్లాడుతూ, అందరికి నమస్కారం. వంశి ఈ సినిమా తీసుకోవడంతో మాకు చాలా ధైర్యం వచ్చింది. ఆయన కంటెంట్ ఉంటేనే తీసుకుంటారు అన్నారు. ఆర్ట్ డైరెక్టర్ సురేష్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. డైరెక్టర్ మోహన్‌కి, నిర్మాత రమణారెడ్డికి థాంక్యూ సో మచ్ అన్నారు.

# 'సూర్య45' గ్రాండ్ లాంచ్

హీరో సూర్య నెక్స్ట్ మెగా ఎంటర్‌టైనర్ సూర్య 45 పూజా కార్యక్రమంతో ఆనైమలైలోని అరుల్మిగు మాసాని అమ్మన్ ఆలయంలో గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది. జోకర్, అరువి, ధీరన్ అధిగారం ఒండ్రు, ఖైదీ, సుల్తాన్, ఒకే ఒక జీవి



తం, ఫర్హానా వంటి బ్లాక్‌బస్టర్‌లను రూపొందించిన ప్రముఖ నిర్మాణ సంస్థ డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పై ఎస్ఆర్ ప్రకాష్‌బాబు, ఎస్ఆర్ ప్రభు నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రొడక్షన్‌హౌస్ మోస్ట్‌ఎక్స్ పెన్సీవ్‌మూవీ. మల్టీ ట్యాలెంటెడ్ ఆర్జే బాలాజీ మెగాఎంటర్‌టైనర్‌కి దర్శకత్వం వహించనున్నారు. ఈ చిత్రం కోయం బత్తూర్‌లో ఫస్ట్‌షెడ్యూల్ షూటింగ్ జరగనుంది. సూర్య, ఇతర ప్రధాన నటులపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తారు. ఎస్ఆర్ ప్రకాష్ బాబు, ఎస్ఆర్ ప్రభు హై బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని 2025 సెకండ్ హాఫ్‌లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.



యాషిక ఆనంద్ నయా లుక్

# గ్రాండ్ వెల్‌కమ్ మరిచిపోలేను

పుష్ప 2 ది రూల్ ఇప్పుడు భారత దేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు ఎదురు చూస్తున్న చిత్రమిది. ఇండియాస్ బిగ్గెస్ట్ ఫిలింగా రూపొందిన ఈచిత్రంలో ఐకాన్ స్టార్ అల్లుఅర్జున్ నట విశ్వరూపం చూడబోతున్నారు. డిసెంబరు 5న చిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతుంది. కాగా ఈ చిత్ర ప్రమోషన్స్ ఊపందుకున్నాయి. ఇటీవల బీహార్‌లోని పాట్నాలో జరిగిన పుష్ప2 ట్రైలర్ లాంచ్ వేడుక ఇండియా మొత్తం హాట్‌టాపిక్‌గా నిలిచింది.చెన్నైలో జరిగిన వైల్డ్ ఫైర్ ఈవెంట్ గ్రాండ్ సక్సెస్‌గా నిలిచింది. ఐకాన్ స్టార్ ఎక్కడికి వెళితే అక్కడ ఆయన అభిమానులు గ్రాండ్ వెల్‌కమ్ పలుకుతున్నారు. తాజాగా ఈ చిత్రం మరోగ్రాండ్ ఈవెంట్ కేరళలోని కొచ్చిలో ఎంతో ఘనంగా జరిగింది. కేరళలో మల్లు అర్జున్‌గా అత్యధిక అభిమానులు ఉన్న తెలుగు హీరోగా పేరున్న అల్లు అర్జున్‌కు అక్కడ అశేష జనాదరణ లభించింది. ఈ వేడుకలో ఐకాన్ స్టార్ అభిమానులు ఎంతో సందడిగా కనిపించారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ మాట్లాడుతూ, థ్యాంక్యూ కేరళ. మీ అడెంప్టెడ్ సన్ మల్లు అర్జున్‌కు మీరిచ్చిన ఈ గ్రాండ్ వెలకమ్ మరిచిపోలేనిది. గత 20యేండ్ల నుంచి మీరు నాపై ప్రేమ చూపిస్తున్నారు. ఈ సినిమా కెరీర్‌లో చాలా ప్రత్యేకం. ఈ చిత్రంలో మలయాళ గొప్ప నటుడు ఫహద్ ఫాజిల్‌తో పనిచేయడం ఆనందంగా వుంది. ఈ సినిమాలో ఆయన నటన చూసి మీరంతా గర్వపడతారు. నా సినిమా కోసం మీరు మూడేళ్లుగా వెయిట్ చేస్తున్నందుకు కృతజ్ఞతలు. తప్పకుండా ఇక నుంచి తొందరగా సినిమాలు చేస్తాను. ఈ సినిమాలో రష్మిన తన నటనతో ఈ మెప్పిస్తుంది. రష్మికతో పనిచేయడం ఎంతో కంఫర్ట్‌గాఅనిపించింది. రష్మిక ప్రజెన్స్‌తో సినిమా చాలా బెటర్ అయ్యింది.



సుకుమార్ నా కెరీర్‌లో ఆర్యను ఇచ్చాడు. ఆర్య చిత్రంతోనే నా మార్కెట్ కేరళలో స్టార్ట్‌అయ్యింది. నా కెరీర్‌లో దేవి శ్రీప్రసాద్ ఎన్నో సూపర్‌హిట్ సాంగ్స్ ఇచ్చాడు. నా చిత్రానికి పని చేసిన మలయాళీ రైటర్స్ కూడా చాలా థ్యాంక్స్. మైత్రీ నవీన్, రవి, చెర్రీలకు వారి సపోర్ట్ వల్ల ఈ సినిమా సాధ్యమైంది. ఓ రోజు దేవిశ్రీప్రసాద్‌కు ఫోన్‌చేసి నా కేరళ ఆడియన్స్‌కు ప్రేమ చూపించాలి అన్నాను. ఈ సినిమాలో మలయాళ లిరిక్స్‌తో ఓ సాంగ్‌ను చేశాం. అన్నిభాషల్లో మలయాళం లిరిక్స్ ఉంటాయి. ఇది మలయాళ ప్రేక్షకులకు ఈ రూపంలో ప్రేమ చూపిస్తున్నాను. మలయాళీ ఫ్యాన్స్ ఆర్మీ అనే పదాన్ని స్టార్ట్ చేశారు. డిసెంబరు 5న పదకొండు వేలకు పైగా థియేటర్‌లో విడుదల వుతోంది. మలయాళంలో చేసిన ఈ పాటలో వింటేజ్ బన్నీని చూస్తారు. పుష్ప పాత్రలో పుష్ప1లో డ్యాన్సులు చేయడం కుదరలేదు. ఈ పాటలో నాడ్యాన్స్ వింటేజ్ బన్నీని చూస్తారు. ఆరు లాంగ్వేజ్‌ల్లో ఈ పాట మలయాళంలోనే హుక్ లైన్ ఉంటుంది.

# 'ఒసేయ్ అరుంధతి' టీజర్ లాంచ్

వెన్నెల కిషోర్, మోనికా చౌహాన్, కమల్ కామరాజు, చిత్రం శ్రీను ప్రధాన పాత్రల్లో రూపొందుతోన్న చిత్రం ఒసేయ్ అరుంధతి. విక్రాంత్ కుమార్ దర్శకత్వంలో పద్మ నారాయణ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ప్రణయ్ రెడ్డి గూడూరు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని ఈ సినిమా విడుదలకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో మేకర్స్ మూవీ టీజర్‌ను విడుదల చేశారు. టీజర్‌ను గమనిస్తే, పెళ్లైన హీరోయిన్ అనుకోని పరిస్థితుల్లో భర్తను హత్య చేస్తుంది. శవాన్ని దాచిపెట్టి పారిపోవటానికి ప్రయత్నిస్తుందని అర్థమవుతుంది. శవాన్ని వెతికే క్రమంలో పోలీసులు ఓ తాగుబోతు సహా అనుమానం ఉన్న కొందరిని అరెస్ట్ చేస్తారు. ఫ్యామిలీ కామెడీథ్రిల్లర్‌గా సినిమాను తెరకెక్కించారు. టీజర్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతుంది. కథ ఎలాంటి మలుపులు తీసుకుంది.. ఇంతకీ హీరోయిన్ తన భర్తను ఎందుకు చంపింది.. అనే విషయాలు తెలుసుకోవాలంటే మాత్రం సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్. ఈ సందర్భంగా, చిత్ర నిర్మాత ప్రణయ్ రెడ్డి గూడూరు మాట్లాడుతూ, కమల్ కామరాజు, వెన్నెల కిషోర్, మోనికలతో ఫ్యామిలీ కామెడీ థ్రిల్లర్‌గా ఒసేయ్ అరుంధతి సినిమాను నిర్మిస్తుండటం ఆనందంగా ఉంది. సినిమా షూటింగ్.. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమైంది. త్వరలోనే సినిమా రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేస్తాం అన్నారు. చిత్ర దర్శకుడు విక్రాంత్ కుమార్ మాట్లాడుతూ, హైదరాబాద్‌లోని మధ్యతరగతి కుటుంబానికి చెందిన ఇల్లాలు అరుంధతి పిల్లాడితో పాటు ఇంటి బాధ్యతలను చూసుకుంటూ ఉంటుంది. ఓసారి సత్య నారాయణ స్వామి వ్రతం చేయాలని అనుకుం టుంది. అయితే అనుకోకుండా అరుంధతికి ఓ సమస్య వస్తుంది. ఆ సమస్య నుంచి తనని తాను కాపాడుకుంటూ ఇంటి పరువును ఎలా కాపాడు కుంటుందనేదే ఒసేయ్ అరుంధతి సినిమా. థ్రిల్లింగ్‌ఎలిమెంట్స్‌తో పాటు కామెడీ ప్రధానంగా సాగే చిత్రమిది. కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రం. త్వరలోనే ఆడియెన్స్ ముందుకు సినిమాను తీసుకొస్తాం అన్నారు.



# 'ముఫాసా' కొత్త వీడియో రిలీజ్

రాజు మళ్లీ రంగంలోకి దిగాడు, అలాగే షారుఖ్ ఖాన్ తన ప్రయాణాన్ని కూడా ప్రేక్షకులకు కనిపించేలా చేయబోతున్నారు! ఈ ఏడాది అతిపెద్దదైన, ఎంతగానో ఎదురుచూస్తున్న వినోదాత్మక, కుటుంబ కథా చిత్రం ముఫాసా: ది లయన్ కింగ్.. హిందీ, తెలుగు, తమిళ భాషల్లో తన అద్భుతమైన వాయిస్ కాస్ట్‌తో అభిమానులను అలరించనుంది. అడవి రాజుగా ముఫాసా ఎదుగుతున్న స్ఫూర్తిదాయక ప్రయాణాన్ని వివరిస్తూ, హిందీ వెర్షన్ లో ముఫాసా కోసం గళం విప్పుతున్న షారుఖ్ ఖాన్ ఈ ఐకానిక్ పాత్రతో తనకున్న గాఢమైన అనుబంధాన్ని ప్రత్యేకంగా పంచుకున్నారు. తాజాగా విడుదల చేసిన వీడియోలో, షారుఖ్ ఖాన్ ముఫాసా కథను వివరించారు, ఇది కష్టం, పట్టుదల, విజయం యొక్క కథ, భారతదేశంలో అత్యంత ప్రియమైన సూపర్ స్టార్లలో ఒకరిగా మారడానికి షారూక్ చేసిన స్ఫూర్తిదాయక ప్రయాణాన్ని ఇది ప్రతిధ్వనిస్తుంది. ముఫాసా సవాళ్లను అధిగమించి నాయకుడిగా తన సముచిత స్థానాన్ని సంపాదించుకున్నట్లే, షారుఖ్ ఖాన్ కృషి మరియు సంకల్పం భారతీయ సినిమా యొక్క నిజమైన బాద్ షాగా అతని వారసత్వాన్ని సుస్థిరం చేసింది. షారుఖ్ ఖాన్ ఐకానిక్ గొంతు ద్వారా



జీవం పోసుకున్న లెజెండరీ కింగ్ విజయాన్ని మీ కుటుంబంతో సహా అనుభవించడానికి సిద్ధంగా ఉండండి! ముఫాసా: దిలయన్‌కింగ్ కథలో ప్రైడ్ లాండ్స్ యొక్క ప్రియమైన రాజు అనూ హ్యంగా ఎలా రాజుగా ఎదిగాడో చెబుతుంది. రఫికి, ఈ కథను పునరావృతం చేస్తూ, అనాథ శిశువైన ముఫాసాను, రాజకుటుంబ వారసుడైన సానుభూతి గల సింహం టాకాను పరిచయం చేస్తాడు. ఈ ఇద్దరితో పాటు భిన్నమైన మరియు అద్భుతమైన మిత్ర గుంపుతో వారి విశాలమైన ప్రయాణాన్ని చూపిస్తుంది. ఈ కొత్త చిత్రానికి బారీ జెంకిన్స్ దర్శకత్వం వహిస్తున్నారు. డిస్నీవారి ముఫాసా: ది లయన్ కింగ్ 2024 డిసెంబర్ 20న ఇంగ్లీష్, హిందీ, తమిళ, తెలుగు భాషల్లో భారతీయ థియేటర్లలో విడుదల కానుంది.

# 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' లేలేలేలే సాంగ్


పాపులర్ యాంకర్ టర్న్డ్ హీరో ప్రదీప్ మాచి రాజు తన సెకండ్ మూవీ అక్కడఅమ్మాయిఇక్కడ అబ్బాయితో అలరించబోతున్నారు. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను యంగ్ ట్యాలంటెండ్ డైరెక్టర్స్ డుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. దీపికా పిల్లి ప్రదీప్ సరసన హీరోయిన్‌గా నటిస్తున్నారు. మాంక్స్ మంకీస్ నిర్మించిన ఈ చిత్రం ఫస్ట్ లుక్ మోషన్ వీడియోకు మంచి స్పందన వచ్చింది. మేకర్స్ ఫస్ట్ సింగిల్ లే లే లే లే లే విడుదల చేసి మ్యూజికల్ ప్రమోషన్లను ప్రారంభించారు. రధన్ స్కోర్ చేసిన ఈ మెస్మరైజింగ్ నంబర్‌ను సూపర్ స్టార్ మహేష్ బాబు లాంచ్ చేశారు. ప్రదీప్ ఫస్ట్ సినిమా 30 రోజుల్లో ప్రేమించడం ఎలాలోని నీలి నీలి ఆకాశం సాంగ్ ఎంత పెద్ద హిట్ అయ్యిందో తెలిసిందే. అదేవిధంగా, లే లే లే లే కూడా వైరల్ సంచలనంగా మారడానికి అన్ని ఎలిమెంట్స్ ని కలిగి ఉంది. రధన్ కంపోజ్ చేసిన అద్భుతమైన మెలోడీ, ఆర్కెస్ట్రేషన్ ఆకట్టుకుంది, పాటకు డెప్త్ జోడించింది. కొంత గ్యాప్ తర్వాత ఉదిత్ నారాయణ్ తన మెస్మరైజ్ చేసే వాయిస్‌ని తెలుగు ట్రాక్‌కి అందించారు, ఇది పాటకు అదనపు ఆకర్షణను తీసుకువచ్చింది. లీడ్ పెయిర్ మధ్య కెమిస్ట్రీని అందంగా ప్రజెంట్ చేసే రొమాంటిక్ నంబర్‌కు శ్రీధర్ ఆవునూరి లిరిక్స్ అందించారు. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ మరింత ఆకర్షణ తీసుకొచ్చింది. ప్రదీప్, దీపికా పిల్లి బ్యూటీఫుల్ డ్యాన్సింగ్ మూవ్స్‌తో మెస్మరైజ్ చేశారు. బ్లైండ్‌ఫోల్డ్ గేమ్ ద్వారా చిత్రీకరించబడిన ప్రేమకథ ఒక యూనిక్, క్రియేటివ్ కాన్సెప్ట్. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి, అద్భుతమైన గ్రామీణ నేపథ్యంలో అందంగా షూట్ చేసిన ఈ సాంగ్ రొమాంటిక్ చార్మ్‌ని మరింతగా పెంచింది. ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, సత్య, గెటప్ శ్రీను కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఎంఎన్ బాలరెడ్డి కెమెరా మ్యాన్‌గా పని చేస్తున్నారు, కోదాటి పవనకల్యాణ్ ఎడిటర్. సందీప్ బొల్లా కథ, డైలాగ్స్ అందించగా, ఆశిస్తేజ పులాల ప్రొడక్షన్ డిజైనర్. తారాగణం: ప్రదీప్ మాచిరాజు, దీపికా పిల్లి, వెన్నెల కిషోర్, సత్య, గెటప్ శ్రీను, మురళీధర్ గౌడ్, జీఎం సుందర్, జాన్ విజయ్, రోహిణి, ఝాన్సీ, తదితరులు. సాంకేతిక సిబ్బంది: ప్రొడక్షన్ బ్యానర్: మాంక్స్ మంకీస్, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: నితిన్ – భరత్, సంగీతం: రధన్ డిఓపి: ఎంఎన్ బాలరెడ్డి, ఎడిటర్: కోదాటి పవనకల్యాణ్ ప్రొడక్షన్ డిజైనర్: ఆశిస్తేజ పులాల కథ, మాటలు: సందీప్ బొల్లా కోడైరెక్టర్: సంఘమిత్ర గడ్డం కాస్ట్యూమ్ డిజైనర్: మానస నున్న విశ్వ రఘు, యష్, రామ్ సాహిత్యం: చంద్రబోస్, రాకేందు మౌళి, శ్రీధర్‌ఆవునూరి, విఎఫ్ఎక్స్: దక్కన్ డ్రీమ్స్, విఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్: అరుణ్ పవార్, డి అండ్ ఎస్ఎఫ్ఎక్స్ అండ్ మిక్సింగ్: అన్నపూర్ణ స్టూడియోస్, డైరెక్షన్ టీం: కొలను కార్తీక్ దబ్బెట, బొక్క గౌతమి రెడ్డి, హిమవంత్, వీజే మద్దాల అసోసియేట్ ఎడిటర్: లిఖిత్ లీ, ప్రొడక్షన్ మేనేజర్: ఏరోళ్ల ప్రమోద్ కుమార్ మేకప్ చీఫ్: ప్రవీణ్ (పాండు), పీఆర్వో: వంశీ శేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో.



29- 11pg 9 Cheli:29- 11pg 9 Cheli.qxd 11/28/2024 4:55 PM Page 1



# బుగ్గలకు 'సహజ' మెరుపు !



**చాలా మంది మేకప్ వేసుకునేటప్పుడు చెక్కిళ్లు/బుగ్గలకు అధిక ప్రాధాన్యత ఇస్తారు. అయితే మేకప్ కాకుండా సహజసిద్ధంగా కూడా చెక్కిళ్ల అందాన్ని ద్విగుణీకృతం చేసుకోవచ్చంటున్నారు నిపుణులు.** అదెలాగంటే.!

**బీట్‌రూట్‌తో..** బీట్‌రూట్ రసంలో కొద్దిగా గ్లిజరిన్ కలిపి ఈ మిశ్రమాన్ని ముఖం, మెడ, చెక్కిళ్లకు అప్లై చేసుకోవాలి. తర్వాత మృదువుగా మర్దన చేసుకుంటూ ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల చర్మం ప్రకాశవంతంగా మారడమే కాదు.. చెక్కిళ్లు కూడా గులాబీ రంగులో మెరిసి పోతాయి.



**అరటితో..** బాగా పండిన అరటిపండు తీసుకుని మెత్తగా చేసుకోవాలి. దీన్ని ముఖానికి రాసుకుని పూర్తిగా ఆరనివ్వాలి. తర్వాత కాస్త గోరువెచ్చగా ఉన్న నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. అరటిపండు.. చర్మానికి సహజసిద్ధమైన మెరుపును అందిస్తుంది. బుగ్గల్ని ప్రకాశవంతంగా, మృదువుగా మార్చుతుంది.

**నిమ్మ, కీరాదోస రసంతో..** నిమ్మరసం, కీరాదోస రసం కొద్ది మోతాదులో తీసుకొని బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమంలో కొద్దిగా తేనె, పాలు కూడా కలిపి ముఖానికి అప్లై చేసుకోవాలి. కాసేపు ఆరనిచ్చి శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల చెక్కిళ్లకు కొత్త కళ వస్తుంది.

సాధారణంగా ఫేషియల్ చేసుకున్నప్పుడే కాదు.. స్కిన్ మెరుపు కోసం రకరకాల ఫేస్‌ప్యాక్‌లు కూడా చేసుకుంటారు. చాలామంది. అయితే దీని కోసం ఉపయోగించే ఫ్రూట్యన్స్‌లో ఎరుపు రంగులో ఉన్న పండ్లను ఎక్కువగా ఉపయోగిస్తే చెక్కి సహజసిద్ధమైన ఎరుపుదనాన్ని తీసుకురావచ్చంటున్నారు. నిపుణులు. రెండు టొమాటోలు తీసుకుని గుజ్జులా చేసి తీసుకోవాలి. ఇందులో కొద్దిగా నీళ్లు, తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకొని మృదువుగా మర్దన చేసుకోవాలి. తర్వాత గోరువెచ్చని నీటితో, ముఖం శుభ్రం చేసుకుంటే ఆశించిన ఫలితాలు పొందవచ్చు.

# ఈ పిల్లలు 'డిజిటల్ పిడుగులు'



**పరిమితం కావట్లేదు ఈ కాలపు పిల్లలు. తమ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో మరో అడుగు ముందుకేసి.. తమ అభిరుచులు, నైపుణ్యాలకు పదును పెడుతున్నారు. లక్షల్లో ఫ్యాన్ ఫాలోయింగ్‌నూ సొంతం చేసుకుంటూ 'డిజిటల్ స్టార్స్'గా పేరు సంపాదించుకుంటున్నారు. నెట్టింట్లో దుసుకుపోతున్న అలాంటి కొందరు చిన్నారుల గురించి.. తెలుసుకుందాం..**

**'లిటిల్ మోడల్' జరా !** పిల్లల క్యూట్ స్మైల్, స్వీట్ వాయిస్ ముందు ఏదైనా దిగదుడుపే! అలాంటి బ్యూటిఫుల్ స్మైల్‌తోనే నెటిజన్లను కట్టిపడేస్తోంది చెన్నైకి చెందిన జరా జ్యానా. ఆరేళ్ల ఈ పాప ఇప్పుడు ఫ్యాషన్ ఇన్‌ఫ్లుయెన్సర్. అది ట్రెడిషనల్ అయినా, మోడ్రన్ అయినా.. ఇలా ఏ డ్రస్ వేసిన తన చిన్నారి క్యూట్నెస్ని చూసి మురిసిపోయిన జరా తల్లి.. నాలుగేళ్ల వయసు నుంచే తన పాప ఫ్యాషనబుల్గా ముస్తాబైన ఫొటోల్ని ఇన్‌స్టాలో పోస్ట్ చేయడం ప్రారంభించింది. అలా ప్రస్తుతం వివిధ క్లాతింగ్ బ్రాండ్ల దుస్తులను ప్రదర్శించే స్థాయికి ఎదిగిన చిన్నారి. విభిన్న దుస్తులు ధరిస్తూ ఫొటోలకు పోజిచ్చే జరా.. లిటిల్ మోడల్‌గా పేరు తెచ్చుకుంది. అంతేకాదు.. తన చిట్టి చెల్లెలు జివాతో కలిసి సరదా వీడియోలను రూపొందించింది జరా.. తన పేరెంట్స్ ప్రోత్సాహంతో ఫ్యాషన్, లైఫ్ స్టైల్ ఇన్‌ఫుయెన్సర్‌గా గుర్తింపు సంపాదించుకున్న ఈ లిటిల్ స్టార్‌కు ప్రస్తుతం ఇన్‌స్టాలో 11 లక్షల మందికి పైగా పాలోవర్లయ్యారు. అంతేకాదు. "Naane Varuven", "Maaran" చిత్రాల్లోనూ నటించింది క్యూట్ గర్ల్.

**'ప్రిన్సెస్' అమ్రీన్!** లేకుండానే తన ప్రతిభాపాటవాలతో అటు బుల్లితెరపై, ఇటు సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టిస్తోంది లిటిల్ ఏంజెల్ అమ్రీన్ మల్హోత్రా. ఎనిమిదేళ్ల ఈ చిన్నారి ఇప్పటికే ఎన్నో ప్రముఖ బ్రాండ్‌లకు అంబాసిడర్‌గా వ్యవహరించింది. ఫ్యాషన్ మోడల్‌గానూ రాణించింది. ముద్దుగా, బొద్దుగా ఉంటే అమ్రీన్‌కి మూడేళ్లున్నప్పుడు తన తల్లి ఓ వీడియోని చిత్రీకరించింది. ఇందులో 'హలో ఫ్రెండ్ ఛాయ్ పీలో' అంటూ క్యూట్‌గా మాట్లాడింది చిన్నారి. ఈ వీడియో ఇన్‌స్టాలో పోస్ట్ చేయాలంటే లక్షల్లో లైకులొచ్చాయి. ఇక అప్పట్నుంచి అమ్రీన్



పెరిగి పెద్దయ్యే మాటలు ఆమె ముద్దుముద్దు, క్యూట్ ఎక్స్ ప్రెషన్స్ని వీడియోల్లో బంధిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో మంచి గుర్తింపొచ్చింది. ఇదే తనకు 'రాధా క్యూ గోరీ మెయిన్ క్యోన్ కాలా' అనే చిత్రంలో నటించే అవకాశాన్నీ తెచ్చిపెట్టింది. ప్రస్తుతం 'అగర్ తుమ్ నా హోతే' అనే టీవీ సిరీస్‌లో నటిస్తూనే.. మరోవైపు సోషల్ ఇన్‌ఫ్లుయెన్సర్ గానూ రాణిస్తోన్న ఈ బబ్లీ కిడ్ని చాలామంది 'ప్రిన్సెస్ అమ్రీన్' అంటూ ముద్దుగా పిలుచుకుంటారు! ప్రస్తుతం ఈమె ఇన్ అకౌంట్‌కు 4.8 లక్షల మంది ఫాలోవర్లయ్యారు.

**డిజిటల్ స్టార్' సాయేషా!** వయసు చిన్నదే అయినా బహుముఖ ప్రజ్ఞ కనబరుస్తుంటారు కొందరు చిన్నారులు. తొమ్మిదేళ్ల ఫ్లాయే సాయేషా సింగ్ కూడా దీనికి మినహాయింపు కాదు. ప్రస్తుతం మోడల్గా, నటిగా, పియానిస్టా కిడ్నీ రాణిస్తోన్న ఆమె.. డిజిటల్ స్టార్గానూ పేరు తెచ్చుకుంది. వివిధ ఫ్యాషన్ బ్రాండ్‌లు రూపొందించిన "అంటూ విభిన్నమైన అవుట్‌ఫిట్స్ ధరించి ఫొటోలకు పోజిచ్చే ఈ



చిన్నారి.. తెరపై నవరసాలు పలికించడంలో దిట్ట! నిజ జీవితంలో జరిగే కొన్ని సంఘటనలను ఆధారంగా చేసుకొని ఫన్నీ వీడియోలు రూపొందించబడతాయి సాయేషా. ఈ విధంగానే 'రివెంజ్ టేకెన్', 'రాత్ కా ఖానా', 'సూపర్ పవర్ పవర్ ఆఫ్ ఇండియన్ మామ్స్', 'స్టూడెంట్ లైఫ్'., వంటి టైటిల్స్, తన క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ ఈ చిన్నారిపై చిత్రీకరించిన పలు వీడియోలు నెట్టింట్లో వైరల్‌గా మారాయి.. తన ముద్దుముద్దు మాటలతో పండగల నేపథ్యాన్ని చాటేలా ఈ చిన్నారిపై చిత్రీకరించిన వీడియోలు పిల్లల్లో స్ఫూర్తి నింపుతున్నాయి.

**అనోట్ 'చాటర్‌బాక్స్' మిహిరా!** కొంతమంది పిల్లలు ఎడతెరపి లేకుండా మాట్లాడుతుంటారు. . వాళ్ల ముద్దుముద్దు మాటలు వింటున్న కొద్దీ ఇంకా వినాలనిపిస్తుంది. బెంగళూరుకు చెందిన బేబీ మిహిరా గుహ కూడా ఇలా తన మాటలతో అందరినీ కట్టిపడేస్తోంది. అందుకే ఈ చిన్నారిని చాలామంది బుద్ధు 'చాటర్‌బాక్స్' అని పిలుస్తుంటారు. ఇన్‌స్టా వేదికపై ఫ్యాషన్ మోడల్‌గా పేరుగాంచిన మిహిరాకు ఈ బొమ్మలేయడమంటే మరీ ఇష్టం. ఇలా బొమ్మలేస్తూ బోలెడన్ని విషయాలు పంచుకుంటుందీ "స్మా చిన్నారి. తాను ఆడుకునే బొమ్మలు, చదువుకొనే కథల పుస్తకాల గురించి పంచుకుంటూ తోటి పిల్లల్లోనూ పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుతోంది. మరో వైపు మీకు నచ్చిందే చేయమంటూ, 'భయాల్ని అధిగమించాల'టూ.. ఈ లిటిల్ బ్యూటీ ఇన్‌స్టాలో 'మియా'గానే ఎక్కువ మందికి సుపరిచితం! ప్రస్తుతం ఈ చిన్నారిని ఇన్‌స్టాలో 3.07 లక్షల మంది ఫాలో అవుతున్నారు.



**లిటిల్ ట్విన్స్! ..** కవల పిల్లలుంటే ఆ ఇంట్లో సందడే వేరు. అదే నెట్టింట్లో అయితే నెటిజన్లకు పండగే తమ క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్, బ్యూటిఫుల్ స్మైల్తో నెటిజన్లకు బోలెడంత సరదాల్ని పంచుతున్నారు లిటిల్ ట్విన్ సిస్టర్స్ సియా, అర్న. దాదాపు పోలికలు కలిగిన ఈ అమ్మాయిలిద్దరిపై లైఫ్‌స్టైల్, పేరెంటింగ్, ట్రావెలింగ్‌కి సంబంధించిన వీడియోలు రూపొందించి ఇన్‌స్టాలో పోస్ట్ చేస్తున్నారు ఈ కవలల తల్లి



వంశీక దుస్తులు ధరించి వీళ్లిచ్చే పోజులు, చేసే అల్లరి, అప్పుడే గొడవపడుతూ మళ్లీ కలిసిపోతూ ఈ అక్కచెల్లెల్లిద్దరూ ఒకరిపై ఒకరు చూపించే ప్రేమానురాగాలు.. ఇలా అందరూ నెటిజన్లను కట్టి ఉంటారు. అంతేకాదు.. తమ హెల్దీ లంచ్ బాక్స్ ఫొటోల్నీ ఇన్‌స్టాలో పోస్ట్ చేస్తూ ఈతరం చిన్నారుల్లో స్ఫూర్తి నింపుతున్నారీక్యూట్ కిడ్స్, ఓ ప్రముఖ సంస్థ నుంచి బెస్ట్ చైల్డ్ ఫ్లూయెన్సర్యూ అవార్డు అందుకున్న ఈ ట్విన్ సిస్టర్‌కు ఇన్‌స్టాలో సుమారు 43 వేల మంది ఫాలోవర్లయ్యారు.

# కాకర చక్కెరకు చెక్ పెడుతుందా?

డయాబెటిస్ ఉన్నవారు తరచూ కాకరకాయ కూర తింటుంటే చక్కెర అదుపులో ఉంటుందన్న అభిప్రాయం కొందరిలో ఉంది, ఇది కేవలం ఒక అపోహ మాత్రమే. అయితే ఇందులో



కాస్తంత పాక్షిక సత్యమూ లేకపోలేదు. కాకరలో, 'కరాటిన్', మయోర్డిసిస్ అనే పోషకాలు ప్రదానంగా ఉంటాయి. వాటికి కొంతవరకు చక్కెరను నియంత్రించే సామర్థ్యం ఉంది. ఇక కాకర గింజల్లోనూ పాలీపెప్టైడన-పి అనే ఇన్సులిన్‌ను పోలిన ఫైటోకెమికల్ ఉంటుండి. దీనికి కూడా కొంతవరకు ఇన్సులిన్‌లాగా పనిచేసే గుణం ఉండటంతో అది కొంతవరకు చక్కెరను అదుపు చేస్తుంది. కానీ కాకరకాయతో చేసే వంటలతోనే చక్కెర పూర్తిగా అదుపులో ఉండటమన్నది అసాధ్యం. వాళ్లు డాక్టర్లు సూచించిన మందులు వాడాల్సిందే.

**ఉపయోగపడే పోషకాలెన్నెన్నో...** అయితే ఆరోగ్యానికి ఉపయోపడే పోషకాలు కాకరలో ఎన్నెన్నో ఉన్నాయి. ఉదాహరణకు కాకరలో విటమిన్ బి1, బి2, బి3. సిలతోపాటు మెగ్నీసియమ్, ఫోలేట్, జింక్, ఫాస్పరస్, మాంగనీస్, ఐరన్ క్యాల్షియం, పొటాషియం ఉంటాయి. 'సి' విటమిన్ చాలా శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ కావడంతో అది దేహంలోని ఫ్రీ రాడికల్స్‌ను తొలగిస్తుంది.

# చల్లని దిండుతో మనసు నిండు

**కాదేదీ కళకు అనర్హం...** అన్నట్లు కాదేదీ ప్రశాంతతకు అనర్హం. ఆస్వాదించాలే కానీ చిన్న చిన్న ఆనందాలు ఎన్నో. అలాంటి వాటిలో ఒకటే చల్లని దిండు మీద నిద్రించడం కూడా. చిన్నప్పుడు అమ్మ తిడితేనో, అక్క కొడితేనో ఠక్కున మంచమెక్కి దిండుమీద తలవాల్చి పడుకోవడం చాలామంది అమ్మాయిలకు అలవాటే మరి కొందరికైతే ఒకటికి రెండు, మూడు తలగడలు వేసుకుని నిద్రించడమూ ఇష్టమే. మన బాధ, సంతోషం... భావోద్వేగాలన్నీ దానిపైనే చూపిస్తాయి. ఆ చల్లని దిండుని దగ్గరికి తీసుకుని ముఖాన్ని దానిపై ఆనించి పడుకుంటే చాలు... హాయిగా అనిపిస్తుంది. తెల్లని మబ్బుల్ని కొంచెం తురుముకుని తలగడలా



పెట్టుకున్నామా! అన్నంత మెత్తగా ఉంటుంది. చల్లని ఆ స్పర్శ వేడిని పారదోలి గాఢనిద్రనూ అందిస్తుంది. అమ్మ ఒడిలో తల పెట్టుకున్నంత భద్రతాభావమూ కలుగుతుంది. ఏంటి? ఈ ఆనంద అనుభూతి మీర కావాలనిపిస్తుంది... అయితే, మార్కెట్లో అనేక రకాల 'కూల్ పిల్లో'లు ఉన్నాయి. ప్రయత్నించి చూడండి..

# సంపూర్ణ ఆరోగ్యానికి పది సూత్రాలు..

**ఆరోగ్యంగా ఉంటేనే ఏ పనైనా మనసు పెట్టి చేయ గలుగుతాం. మరి, అలాంటి సంపూర్ణ ఆరోగ్యం మన సొంతం కావాలంటే చక్కటి పోషకాహారం తీసుకోవడమే కాదు.. తినే పద్ధతీ ముఖ్య మంటున్నారు పోషకాహార నిపుణులు. అలాగే ఆహారంతో పాటు వ్యాయామానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలంటున్నారు. ఈ సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవాలంటేపాటించాల్సిన కొన్ని ప్రాథమిక సూత్రాల గురించి తెలుసుకుందాం ..**

**అందరికీ ఇవి అవసరం!**
చక్కటి ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ ఈ పది సూత్రాలు తప్పక పాటించాలి.



1. తినడానికీ ఓ పద్ధతితుంది. కూర్చొనే తినాలి. అది కూడా స్పూన్స్తో కాకుండా చేతులతో తినడం అలవాటు చేసుకోవాలి. అలాగే గబగబా భోజనం చేసేయడం కాకుండా.. బాగా నమిలి మనసు పెట్టి తినడం వల్ల ఒంటికి పడుతుంది.
2. తినేటప్పుడు గ్యాడ్జెట్స్ చూడడం, ఇతర విష యాలపై పరధ్యానం పనికిరాదు.
3. రోజువారీ ఆహారంలో భాగంగా గుప్పెడు నట్స్ తీసుకోవడం మంచిది. ఉదాహరణ ఒక పూట బాదం పప్పులు/ వాల్నట్స్, మధ్యాహ్నం వేరుశెనగ/ జీడిపప్పులు నిషేధించబడుట
4. ఆయా సీజన్లలో లభించే ఆకుపచ్చ కాయ గూరలు, ఆకుకూరలు ఆరోగ్యానికి మంచివి
5. రాగులు, జొన్నలు.. వంటి చిరుధాన్యాలు కూడా రోజువారీ ఆహారంలో భాగం చేశాఇవి రోగనిరోధక శక్తిని పెంచడంతో పాటు బరువును అదుపులో ఉంచుతాయి.
6. ఇంట్లో తోడేసిన తాజా పెరుగునే తీసుకోండి.. దీన్ని మజ్జిగ చేసుకొని తీసుకుంటే మంచిది.
7. అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనంలో కచ్చితంగా టీస్పూన్ నెయ్యి మాత్రం మరవద్దు.
8. రోజూ అరగంట వ్యాయామం మనల్ని ఆ రోజంతా ఉత్సాహంగా ఉండేలా ఉదయం పూట చిన్న చిన్న వర్కవుట్స్ చేసేలా ప్లాన్ చేసుకోండి.
9. ఎప్పుడు పడితే అప్పుడు పడుకోవడం, నిద్ర లేవడం కాకుండా.. దానికంటూ ఒక సమయం పెట్టుకొని రోజూ అదే ఫాలో అవ్వండి.
10. తినేటప్పుడు మొబైల్‌తో కాలక్షేపం, టీవీ చూడడం.. తగ్గిస్తే మంచిది. ఎందుకంటే దీనివల్ల ఎంత తింటున్నామో, ఏం తింటున్నామో కూడా తెలియదని ఆహారం లాగించేస్తాము! ఫలితంగా ఆహారం రుచిని ఆస్వాదించకపోగా, బరుగు పెరుగుతూ ఉంటుంది!

# కార్తిక ఫలస్తుతి

కార్తీక మాసము ఉత్తమమైనదని, అధికఫలదాయకమని, హరిహరాదులకు ప్రతికరమైనదని, కార్తీకమాస వ్రతము వలన ఎంతో మేలు కలుగుతుందని కార్తీక పురాణం చెబుతుంది. "ఈ మాసములో ధాన్యము, ఫలము, బంగారము, గృహము, కన్యా దానములు చేస్తే ఎంతో పుణ్యములభిస్తుంది. ఈ నెల రోజులు ధనవంతుడైనా బీదవాడైనా సదాహరినామస్మిస్తూ, పురాణాలు వింటూ, పుణ్యతీర్థములను సేవిస్తూ, ధర్మాలు చేసిన యెడల, వారికి పుణ్యలోకమబ్బును పుట 100 మంచి పురాణాలలో ఉన్నాను. మాసమంతా 30 రోజులు ధనం, ధాన్యం, ఫలం ఎవరైతే చేతనైతే దాన్ని పేదలకు దానం చేయాలని ఉంది. ఏ ఇంట్లోనైనా వివాహం కావలసిన యువతులుంటే ఇంటి పెద్దలకు వారి వివాహా విషయమై జాగ్రత్తపడి ఈ మాసంలో వారి వివాహం జరిపిస్తే మంచి జరుగుతుందని ప్రోత్సహిస్తుంది, సూచిస్తుంది. పేదలు, ధనికులు అందరూ ఈ మాసమంతా హరి నామస్మరణ చేశారు. దీని వల్ల మనసులోని లౌకిక వ్యవహారాల గందరగోళం సమసిపోయి మానసిక శాంతి కల్గుతుందని వేరేచెపాల్సిన పనేముంది? పుణ్య తీర్థాల దర్శనము ఎంత



ప్రయోజకరమో శ్రీ రామకృష్ణ పరమహంస చెప్పాడు కదా. వీటన్నిటివల్ల పుణ్యం వస్తుందని ఉంది. వేరే లోకాలున్నాయో లేదో గాని అవన్నీ పాటిస్తే ఈ లోకమే స్వర్గంగా మారదా? పురాణ ఉద్దేశం మనుషులు మారాలన్నదే.

**- రాచమడుగు శ్రీనివాసులు.**

ఆధ్యాత్మికం

# నవరత్న కుర్మా



**కావాల్సిన పదార్థాలు**
సొరకాయ ముక్కలు: ఒక కప్పు
ఆలుగడ్డ ముక్కలు (ఉడికించినవి): ఒక కప్పు
టమాటా ముక్కలు: ఒక కప్పు
దోసకాయ, పన్నీర్ ముక్కలు: అర కప్పు చొప్పునక్యాప్సికం ముక్కలు, స్వీట్‌కార్న్: పావు కప్పు చొప్పునక్యారెట్ తురుము: పావు కప్పు కాబూల్ శనగలు(ఉడికించినవి): పావు కప్పుఉల్లిపాయ ముక్కలు: పావు కప్పునూనె: నాలుగు టేబుల్ స్పూన్లుపచ్చి శనగపప్పు, ఆవాలు,జీలకర్ర, మినప్పప్పు: కొద్దిగా జీడిపప్పులు: 10పసుపు, ఇంగువ: చిటికెడు చొప్పునఎండుమిర్చి: రెండు,కొత్తిమీర: కొద్దిగా కరివేపాకు: రెండు రెమ్మలుగరం మసాలా: చిట్టికెడుకారం, ఉప్పు: తగినంత

**తయారీ:** ఓ పాత్రలో నూనెపోసి కాగిన తర్వాత ఎండుమిర్చి, ఉల్లిపాయలు, జీలకర్ర, ఆవాలు, పప్పులు, జీడిపప్పు, కరివేపాకు, ఇంగువ వేసి వేయించాలి. వేగిన తర్వాత సొరకాయ ముక్కల్ని వేయాలి. ఈ ముక్కలు కూడా కాస్త వేగిన తర్వాత ఆలుగడ్డ ముక్కలతోపాటు మిగతా కూరగాయల ముక్కలన్నీ వేయాలి. ఇవన్నీ వేగిన తర్వాత ఒక కప్పు నీళ్ల పోసి ఉడికించాలి. కూర కాస్త దగ్గరకి అవుతున్నప్పుడు ఉప్పు, కారం, గరం మసాలా, పసుపు, కొత్తిమీర వేసి బాగా కలిపి ఓ ఐదు నిమిషాలతర్వాత దించేయాలి. అంతే ఘుమ ఘుమలాడే నవరత్న కుర్మా రెడీ. ఇది చపాతీల్లోకి చాలా బాగుంటుంది. అన్నంలోకీ కలుపుకోవచ్చు.

# మిమ్మల్ని సీక్రెట్‌గా గమనిస్తారట !


**చెవులతో విన్న దాని కంటే కళ్లతో చూసిందే ఎక్కువగా నమ్ముతారు పిల్లలు. ఏ విషయం అంటే త్వరగా గ్రహించగలుగుతారు కూడా! ఇక వాళ్లు నేర్చుకునే ప్రతి విషయానికీ ఆద్యు వాళ్ల తల్లిదండ్రులే. అది ప్రవర్తనైనా, అలవాటైనా.. పేరెంట్స్ ఎలా చేస్తే అలా సైలెంట్‌గా ఫాలో అయిపోతారు. అందుకే చిన్నారులను 'సీక్రెట్ అబ్జర్వర్స్' అంటారు. ఇలా పిల్లలు నేర్చుకున్న విషయాలు వాళ్ల భవిష్యత్తును ప్రభావితం చేస్తాయి. కాబట్టే తల్లిదండ్రులు తమ అలవాట్లు, ప్రవర్తన, నడవడిక.. వంటివన్నీ చక్కగా ఉండేలా జాగ్రత్తపడాలి. నిపుణులు. మరి, ఇంతకే పిల్లలు తమ తల్లిదండ్రుల వద్ద నుంచి సీక్రెట్‌గా గ్రహించే విషయాలేంటి? అవి వారి భవిష్యత్తుకు ఎలా ఉపయోగపడతాయి? తెలుసుకోండి.**



**ఒత్తిడి మంత్రం!...** ప్రస్తుతం ప్రతి ఒక్కరూ ఒత్తిడితో జీవించాల్సిన రోజులొచ్చాయి. అలాగని ఈ ఒత్తిడికి కారణమై అంశాల్లోనే తలచుకుంటూ కూర్చుంటే మానసిక ప్రశాంతత కోల్పోవడం తప్ప మరే ప్రయోజనం ఉండదు. అందుకే ఒత్తిడిని జయించే మార్గాలను అన్వేషిస్తున్నారు. ఈ అవసరమైన వ్యాయామాలు చేయడం, మీకు నచ్చిన పనులు చేయడం, పుస్తకాలు చదవడం, బొమ్మలు వేయడం.. ఇలా ఎవరి అభిరుచులకు తగినట్లుగా వాళ్లు ఆయా అలవాట్లను పాటిస్తారు. నిజానికి ఇవి మిమ్మల్ని పాజిటివిటీ వైపు నడిపించడమే కాదు.. మీ పిల్లల్ని ప్రభావితం చేస్తాయంటున్నారు నిపుణులు. అదెలాగంటే.. ఒత్తిడి నుంచి బయటపడితే మీరు పారొటీన్ని పిల్లలు గమనిస్తుంటారు. దాంతో మానసిక సమస్యలను ఎలా అధిగమించాలో వాళ్లకు అర్థమవుతుంది. పెద్దయ్యాక వాళ్లలో సమస్యల్ని సొంతంగా పరిష్కరించుకునే నేర్పు అలవడుతుంది. ఇదే వాళ్లను మానసికంగా దృఢం చేస్తుంది.

**బ్యాలన్స్ చేస్తున్నారా ? ...** ఇటు ఇంటిని, అటు కెరీర్ని బ్యాలన్స్ చేసుకోలేక సతమతమవుతంటారు చాలామంది మహిళలు. ఈ ఒత్తిడితో కుటుంబ సభ్యులు, పిల్లలకు తగిన సమయం కేటాయించలేకపోతారు. దీనివల్ల మీరు పిల్లల్ని, పిల్లలు మిమ్మల్ని మిస్సయిన భావన కలుగుతుంది. ఇది వారి చిన్ని మనసులపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. అయితే మీరు ఎంత కలిసి ఉన్నా.. రాత్రి భోజనం అందరూ చేయడం, వారాంతంలో పిల్లల్ని తీసుకుని సరదాగా అలా బయటికి వెళ్లడం, సెలవులొచ్చినప్పుడు వెకేషన్‌కి ప్లాన్ చేయడం.. అంతేకాదు.. తమ వాళ్ల కోసం తగిన సమయం కేటాయించడం ఎంత ముఖ్యమో కూడా పిల్లలు తెలుసుకోగలుగుతారు. సంబంధిత బంధవ్యాల విలువేంటో వారికి అర్థమవుతుంది.

**మీకోసం.. కాసేపు!** ఇంట్లో అన్ని పనులు చక్కగా పూర్తిచేస్తాం.. ఆఫీస్‌లోనూ 'గుడ్ జాబ్' అంటూ మన్ననలందుకుంటాం. కానీ మన కోసం కాస్త సమయం కేటాయించుకోలేకపోతాం. దీనివల్ల ఒకానొక సమయంలో జీవితంపై అసహనం ఏర్పడుతుంది. ఇలా మీ హడావిడిని దగ్గర్నుంచి గమనించిన పిల్లల మనసు పైనా ప్రతికూల ప్రభావం పడుతుంది. ఎంత మంది ఉన్నా తమ కోసం ప్రత్యేకంగా కాస్త తల్లిదండ్రులు కేటాయించుకోవాలంటున్నారు నిపుణులు. అందాన్ని సంరక్షించడం, వ్యాయామాలతో ఫిట్‌గా ఉండటం, తమ అభిరుచులపై దృష్టి పెట్టడం.. ఇలాంటివన్నీ ఎవరైతే పాటిస్తారో వాళ్ల పిల్లలూ వీటిని గమనిస్తూ స్వీయ ప్రేమ ప్రాధాన్యాన్ని అర్థం చేసుకోగలుగుతారని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు.. భవిష్యత్తులో తమ ఆరోగ్యానికి, మంచి అలవాట్లను కొనసాగించడానికే మొగ్గు చూపుతారంటున్నారు.



**మాటల్లో గౌరవం!** ఇంట్లో దంపతులిద్దరూ మెలిగే విధానం కూడా పిల్లలపై ప్రభావం చూపుతుంది. ఓ కోపంగా మాట్లాడుకోవడం, తరచూ గొడవలు పడడం.. నిలదీస్తే వాళ్లూ మా ఉన్నారు. అదే ప్రేమగా మాట్లాడుకోవడం, గౌరవం ఇచ్చిపుచ్చుకోవడం, ఒకరు శ్రద్ధగా వినడం, సమస్యల్ని సామరస్యంగా పరిష్కరించుకోవడం.. వంటివన్నీ దంపతులు ప్రేమగా దగ్గరయ్యేలా చేస్తాయంటున్నారు నిపుణులు, ఇలా వాళ్ళు హ్యాపీగా ఉంటే సంతోషంగా ఉండగలుగుతారు. . ఇవి వారి భవిష్యత్తుపై సానుకూల ప్రభావం చూపుతాయి. ఆ జీవితంలోకొచ్చే భాగస్వామికి ఎంత విలువివ్వాలో కూడా వారికి అవగతమవుతుండగా అనుబంధాన్ని దృఢంగా చేస్తుంది.

**కలుపుగోలుగా!** ఈ రోజుల్లో కెరీర్‌లో చలించాలన్నా, వ్యక్తిగతంగా రాణి తమను తాము నిరూపించుకోవాలన్నా కలుపుగోలుగా ఉండటం అవసరం. వాళ్ల స్నేహ పరిధిని పెంచుతుంది. అయితే ఈ విషయాన్నీ పిల్లలు తమ తల్లిదండ్రుల నుంచే నేర్చుకోగలరంటున్నారు నిపుణులు. అందరు తమ స్నేహితులు, బంధువులతో కలుపుగోలుగా మెలగడం ముఖ్యమంటున్నారు. ఈ క్రమంలో ఒకరి ఇంటికి మరొకరు లంచ్/డిన్నర్కి వెళ్లడం, అప్పుడప్పుడూ గెట్ ఏర్పాటు చేసుకోవడం, అవసరాల్లో ఒకరినొకరు ఆదుకోవడం.. వంటివన్నీ పిల్లలపై సాను ప్రభావం చూపుతుంది. ఇవే వారి సామాజిక పరిధిని విస్తరించడంతో పాటు అనుబంధాల విలువను తెలిసేలా చేస్తుంది.



## వరల్డ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో..
# భారత్ గ్రాండ్ మాస్టర్ గుకేశ్ చరిత్ర

**ఢిల్లీ:** ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ ఆటగాడు 18 ఏళ్ల గ్రాండ్‌మాస్టర్ డి.గుకేశ్ చరిత్ర సృష్టించాడు. ట్రోఫీ గెలుచుకునే లక్ష్యం దిశగా కీలక ముందడుగు వేశాడు. మూడో రౌండ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ డింగ్ లిరెన్‌ను ఓడించాడు. చైనా ఆటగాడు డింగ్ లిరెన్‌పై గుకేశ్ తొలిసారి విజయం సాధించాడు. ఈ గెలుపుతో కీలక మైలురాయి అందుకున్నాడు. ఛాంపియన్‌షిప్‌లో మూడు గేమ్‌ల తర్వాత ఇద్దరి స్కోరు 1.5 పాయింట్లతో సమయం అయింది. తొలి గేమ్‌లో ఓడిపోయిన తర్వాత, గుకేశ్ అద్భుతంగా పుంజుకున్నాడు. మ్యాచ్‌లో 120 నిమిషాల్లో 40 ఎత్తులు వేయాల్సి ఉంటుంది. ప్రారంభంలోనే డింగ్ చాలా సమయం తీసుకున్నాడు. దీంతో క్లిష్టమైన మిడిల్‌గేమ్ పొజిషన్‌లో తీవ్ర ఒత్తిడికి లోనయ్యాడు. గుకేశ్ వేగంగా, కచ్చితమైన ఎత్తులు వేస్తూ తన ప్రత్యర్థిపై మరింత ఒత్తిడి పెంచాడు. చివరికి డింగ్ కేవలం రెండు నిమిషాల్లో తొమ్మిది ఎత్తులు వేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఆ సమయంలో గుకేశ్ మరింత వ్యూహాత్మక ఎత్తులతో ఇబ్బందులు సృష్టించాడు. డింగ్ తన 37వ ఎత్తులో సమయం మించిపోయాడు. దీంతో భారత గ్రాండ్‌మాస్టర్ విజయం అందుకున్నాడు.

## అండర్-19 మహిళల ముక్కోణపు టి20
# భారత్ ఎ, బి జట్లు ఖరారు



**ఢిల్లీ:** భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) అధ్వర్యంలో జరిగే అండర్-19 మహిళల ముక్కోణపు టీ20 సిరీస్‌లో పాల్గొనే భారత్ ఎ, బి జట్లు ఖరారయ్యాయి. దక్షిణాఫ్రికాతో పాటు, భారత్ ఎ, బి జట్లు ఈ టోర్నీలో పాల్గొంటున్నాయి. పుణేలోని మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో మ్యాచ్‌లు జరుగనున్నాయి. ఇక ఈ టోర్నీ డిసెంబరు 3 నుండి 12వ తేదీ వరకూ జరుగుతాయి. కాగా హైదరాబాద్‌క్ చెందిన గొంగడి త్రిష భారత్ ఎ మహళల జట్టుకు వైస్ కెప్టెన్‌గా ఎంపికైంది. ఈ మేరకు వీటి వివరాలను బిసిసిఐ ప్రకటించింది. త్రిషతో పాటు, హైదరాబాద్‌కే చెందిన గగులత్ కావ్యశ్రీకి భారత్ ఎ జట్టులో, కేసరి ధృతికి భారత్ బి జట్టులో చోటు లభించింది. అంధ్ర బౌలర్ షబ్నమ్‌ను భారత్ ఎ జట్టులోకి తీసుకున్నారు. 18 ఏళ్ల త్రిష గత ఏడాది జరిగిన అండర్-19 ప్రపంచ టీ20 టర్నీలో విజేతగా నిలిచిన భాతర జట్టులో సభ్యురాలిగా ఉంది. కాగా భారత్ ఎ జట్టులో సనిక చాల్కె (కెప్టెన్), గొంగడి త్రిష (వైస్ కెప్టెన్), గగులోత్ కావ్యశ్రీ, భవిక అహిరె, జోషిత, హర్లీ గాలా, సప్తి మండల్, సిద్ధి శర్మ, సోనమ్ యాదవ్, గాయత్రి సుర్వసె, ఛాందినీ శర్మ, హ్యాపీ కుమారి, షమ్నమ్, బిదిషా డే, ప్రాప్తి రావల్ ఉన్నారు. అలాగే భారత్ బి జట్టులో నికీ ప్రసాద్ (కెప్టెన్), కమలిని (వైస్ కెప్టెన్), మహంతి శ్రీ, ఇషావరి అవసారె, మిధిలా వినోద్, అయుశి శుక్లా, కేసరి ధృతి, వరుణిక సిసోడియా, వైష్ణవి శర్మ, పార్శని చోప్రా, నందన, అనాది తాగ్డె, అనందిత, సుప్రియా అరెల, భారతి ఉపాధ్యాయ్ ఉన్నారు.



# టీమ్స్‌కు కొత్త కెప్టెన్లు

## ఫ్రాంచైజీల కసరత్తు.. ఐపిఎల్ టైటిల్ వేటపై దృష్టి

**ఢిల్లీ:** ఐపీఎల్-2025 సీజన్‌లో చాలా మార్పులు జరగబోతున్నాయి. ప్రధానంగా జట్లకు కీలకమైన కొత్త కెప్టెన్లు కూడా వస్తున్నారు. కొన్ని ఫ్రాంఛైజీలకు పాత కెప్టెన్లు కొనసాగనుండగా, మెజార్టీ జట్లుకు కొత్త కెప్టెన్లు కూడా కనిపించనున్నారు. ఈ కెప్టెన్లే వచ్చే ఐపీఎల్‌లో తమ జట్లకు నాయత్వ బాధ్యతలు నిర్వర్తించడంతో పాటు, టైటిల్‌ను కైవసం చేసుకునే పట్టుదలతో ఉన్నారు. చెన్నై సూపర్ కింగ్స్‌ను గత ఏడాది రుతురాజ్ గైక్వాడ్ నడిపించాడు. ఈసారి అతడిని రూ.18 కోట్ల కు రిటైన్ చేసుకుంది. అతడికే కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించింది. ముంబాయి ఇండియన్స్ రోహిత్ శర్మను కాదని హార్దిక్ పాండ్యాను గత ఐపీఎల్ సీజన్ కోసం ముంబాయి కెప్టెన్‌ను చేసింది.

ఆ ఎడిషన్‌లో ముంబాయి ప్రదర్శన ఘోరంగా ఉంది. దీంతో అతడిని తప్పించి సూర్యకుమార్ యాదవ్‌కు ఛాన్స్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. అలాగే గత ఏడాది సన్ రైజర్స్ హైదరాబాద్‌ను ఫైనల్‌కు చేర్చిన కెప్టెన్ పాట్ కమిన్స్ పాయింట్ల పట్టికలో అట్టడుగున ఉండే జట్టుకు ఊపిరి పోశాడు. అతడిని రిటైన్ చేసుకున్న హైదరాబాద్ సారధిగా కొనసాగిస్తోంది. ఇక రాజస్థాన్‌కు కెప్టెన్సీ సమస్యే లేదు. గత కొన్ని సీజన్లుగా ఆ జట్టును నడిపిస్తున్న సంజు శాంసన్‌కే సారధ్యం అప్పగించింది. గత ఏడాది శుభ్‌మన్ గిల్ సారధిగా నియమించిన గుజరాత్ టైటాన్స్ అయితే అతడు మెరుగైన ప్రదర్శన చేయ లేదు. కానీ గిల్‌పై నమ్మకంతో మరోసారి సారధ్య బాధ్యతలను అప్పగించింది. ఏదైనా చివరి నిముషంలో మార్పు ఉంటేనే తప్ప గిల్‌కు కెప్టెన్సీ ఖాయం. ఇక ఫాఫ్ డుప్లెసిస్‌ను వదిలేసిని బెంగుళూరుకు కెప్టెన్సీ సమస్య ఎదురైంది. ఆ జట్టు అట్టిపెట్టుకున్న, వేలంలో ఇప్పటి వరకూ దక్కించుకున్న క్రికెటర్లలో సారధి స్థాయి విరాట్ కోహ్లీకే ఉంది. దీంతో కోహ్లీకి కెప్టెన్సీని అప్పగిస్తారని ప్రచారం. కాగా బెంగుళూరు కంటే కోల్‌కత్తా నైట్ రైడర్స్ పరిస్థితి విభిన్నం. గత సీజన్‌లో విజేతగా నిలిపిన శ్రేయస్ అయ్యర్‌ను కోల్‌కత్తా వదిలిపెట్టడమే కాకుండా, వేలంలోనూ తీసుకోలేదు. రిషబ్ పంత్ లేదా కేఎల్ రాహుల్‌ను తీసుకుంటారని ఊహిస్తే అలానూ దక్కించుకోలేదు. అనూహ్యంగా యువ క్రికెటర్ వెంకటేశ్ అయ్యర్‌ను రూ.23.75 కోట్లతో సొంతం చేసుకుంది. ఇక లక్నో సూపర్ జెయింట్స్ నుండి బయటకు వచ్చేసిన కేఎల్ రాహుల్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ రూ.14 కోట్లకు దక్కించుకుంది. అతడికే కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇతనితో పాటు సారధ్య రేసులో అక్షర్ పటేల్ కూడా ఉన్నాడు. ఇతడిని ఢిల్లీ రూ.16.50 కోట్లకు రిటైన్ చేసుకుంది. గత సీజనులో అత్యంత వివాదాస్పదమైన ఫ్రాంఛైజీ లక్నో సూపర్ జెయింట్స్. కెప్టెన్, మేనేజ్‌మెంట్ మధ్య సంభాషణే దీనికి కారణం. దీంతో కేఎల్ రాహుల్ బయటికి వెళ్లిపోయాడు. వేలంలో రిషబ్ పంత్‌ను రూ.27 కోట్లు వెచ్చించి మరీ సొంతం చేసుకుంది. సారధ్య అనుభం కలిగిన అతడికే ఈసారి జుట్టు పగ్గాలు అప్పగిండం ఖాయంగానే ఉంది. కాగా దాదాపు జట్టు మొత్తాన్ని పునర్ నిర్మిస్తునన ఏకైక ఫ్రాంఛైజీ పంజాబ్ కింగ్స్. గత ఐపీఎల్‌లో కోల్‌కత్తా నైట్ రైడర్స్‌ను విజేతగా నిలిపిన శ్రేయస్‌ను రూ.26.75 కోట్లకు దక్కించుకుంది. దీంతో అతడికే కెప్టెన్సీ అప్పగించడం ఖాయం కానుంది.



## ఆట
## వరల్డ్ టూర్‌లో భారత్ శుభారంభం

**ఢిల్లీ:** సయ్యద్ మోడీ ఇండర్నేషనల్ వరల్డ్ టూర్ సూపర్-300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో వివిధ విభాగాల్లో భారత్ స్టార్‌లు శుభారంభం చేశారు. ఇందులో భాగంగా స్టార్ పివీ సింధు ఫైనల్‌కు చేరింది. మహిళల సింగిల్‌న తొలి రౌండ్‌లో టాప్ సీడ్ సింధు 21-17, 21-15తో భారత్ రైజింగ్ స్టార్ అన్‌మోల్‌ను ఓడించి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. భారత్‌కే చెందిన వలిశెట్టి శ్రేయాన్షి, మాళవిక బన్సోద్, రక్షిత శ్రీ, అనుపమ ఉపాధ్యాయ్, తస్నిమ్ మీర్, ఉన్నత హుడా, దేవిక సిహాగ్, ఐరా శర్మ కూడా తొలి రౌండ్‌లో గెలిచి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించారు. ఇక పురుషుల సింగిల్స్‌లో భారత్ క్రీడాకారులు, టాప్ సీడ్ లక్ష్యసేన్, రెండో సీడ్ ప్రియాన్షు రజావత్ ప్రిక్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టారు. తొలి రౌండ్‌లో లక్ష్యసేన్ 21-12, 21-12 తో మలేషియాకు చెందిన అదిల్‌పై, ప్రయాన్షు 21-13, 21-12తో కార్తికేయపైన గెలిచారు. భారత్‌కే చెందిన మైస్నం మెరాబా, కిరణ్ జార్జి, అయుశ్ శెట్టి, రిత్విక్ కూడా తొలి రౌండ్‌లో తమ ప్రత్యర్థులపై విజయం సాధించి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించారు.

# శ్రీలంక, దక్షిణాఫ్రికా మ్యాచ్‌కు వర్షం అడ్డంకి



**ఢిల్లీ:** శ్రీలంక, దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్కుఉ వర్షం అడ్డంకిగా మారింది. తొలి రోజు ఆటలోకేవలం 20.4ఓవర్లు మాత్రమే సాధ్య పడ్డాయి. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా టాస్ ఓడి శ్రీలంక అహ్వానంమేరకు తొలుతబ్యాటింగ్‌కు దిగింది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి దక్షినాఫ్రికా స్కోరు4 వికెట్లు నష్టానికి 80 పరుగులుగా ఉంది. ఎయిడెన్ మార్క్రమ్ 9 పరుగులు, టోనీ డి జోర్జి 4 పరుగులు, ట్రేస్టన్ స్టబ్స్ 16 పరుగు లు, డేవిడ్ బెడింగ్హామ్ 4 పరుగులతో ఔట్ కాగా, బెంబా బవుమా 28 పరుగులు, కైల్ వెర్రిన్ 9 పరులతో క్రీజులో ఉన్నారు. లంక బౌలర్లలో లహీరు కుమార 2 వికెట్లు పడగొట్టగా, అశిత ఫెర్నాండో, విశ్వ పెర్నాండో తలో వికెట్ తీశారు. కాగా రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ కోసం శ్రీలంక దక్షిణాఫ్రికాలో పర్యటిస్తోంది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో భాగంగా ఇరు జట్లకు ఈ సిరీస్ చాలా కీలకంగా ఉంది.. ఈ సిరీస్‌లో గెలిస్తేనే జట్టుకు వరల్డ్ టెస్టు ఛాంపయన్‌షిప్ ఫైనల్స్‌కు చేరే అవకాశాలు మెరుగవుతాయి. ఈ సిరీస్‌కు ముందు లంక స్వదేశంలో న్యూజిలాండ్‌ను టెస్టు, వన్డే సిరీస్‌లల్లో ఓడించింది.

# హైదరాబాద్‌కు రెండో పరాజయం

## రాజస్థాన్ చేతిలో 24 పరుగుల తేడాతో ఓటమి

**ఢిల్లీ:** బ్యాటర్ల వైఫల్యంతో దేశవాళీ టి20 క్రికెట్ టోర్నమెంట్ ముస్తాక్ అలీ ట్రోఫీలో హైదరాబాద్ జట్టు వరుసగా రెండో పరాజయం మూడగట్టుకుంది. గ్రూప్ ఎలో భాగంగా జరిగిన ఈ మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టు 24 పరుగుల తేడాతో రాజస్థాన్ చేతిలో ఓటమి పాలైంది. మొదట బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 187 పరుగులు చేసింది. కార్తీక్ శర్మ 27 బంతుల్లో 58 పరుగులు, 4 ఫోర్లు, 5 సిక్సర్లు చేసి మెరుపు అర్థ శతకంతో ఆకట్టుకోగా, దీపక్ హుడా 46 పరుగులు, 3ఫోర్లు, 3 సికర్లతో ధాటిగా ఆడాడు. ఈ ఇద్దరూ 3వ వికెట్‌కు 97 పరుగులు జోడించడంతో రాజస్థాన్ జట్టు మంచ స్కోరు చేయగలిగింది. హైదరాబద్ బౌలర్లలో రవితేజ 2 వికెట్లు, అనికేత్‌రెడ్డి 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం లక్ష్య చేధనలో హైదరాబాద్ జట్టు 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి,163 పరుగులకే పరిమితమైంది. ఈ టోర్నీలో ఆడిన రెండు మ్యాచ్‌ల్లో ఒక సెంచరీ, ఒక హాఫ్‌సెంచరీతో విజృంభించిన హైదరాబాద్ కెప్టెన్ తిలక్ వర్మ ఈసారి 13 పరుగులు మాత్రే చేసి విఫలం కాగా, తన్మయ్ అగర్వాల్33 పరుగులు, 2 ఫోర్లు, 2 సిక్సర్లు, తనయ్ త్యాగరాజన్ 32 పరుగులు, 3 ఫోర్లతో నటౌట్‌గా పోరాడినా ఫలితం లేకుండా పోయింది. రాజస్థాన్ బలర్లలో మానవ్ సుతార్ 2 వికెట్లు, నికేత్ 2 వికెట్లు దక్కించుకున్నారు. తాజా టోర్నీలో ఆడిన మూడు మ్యాచ్‌ల్లో ఒక విజయం, 2 పరాజయాలు ఖాతాలో వేసుకున్న హైదరాబాద్ జట్టు 4 పాయింట్లతో 5వ స్థానంల ఉంది.


# హెల్త్ ఇన్సూరెన్స్‌లోకి ఎల్ఐసి!

**ముంబై, నవంబరు 28:** ప్రభుత్వ రంగానికి చెందిన జీవిత బీమా సంస్థ ఎల్ఐసి ఆరోగ్య బీమా రంగం లోకి అడుగుపెట్టేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా మణిపాల్‌సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలో 50శాతం వాటా కొనుగోలుకు చర్చలు జరుపుతుంది. తద్వారా ప్రస్తుతం జీవితబీమాకే పరిమితమైన ఎల్ఐసి, తన పోర్ట్‌ఫోలియోను విస్తరించడంలో ఈ కొనుగోలు సాయపడుతుంది. మణిపాల్‌సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్ అనేది మణిపాల్ ఎడ్యుకేషన్, మెడికల్ గ్రూప్, అమెరికాకు చెందిన సిగ్నా కార్పొరేషన్‌కు చెందిన జాయింట్ వెంచర్, ఇందులో మణిపాల్ గ్రూపునకు 51శాతం, సిగ్నాకు 49శాతం చొప్పున వాటా ఉంది. ఈ జెవిలో 50శాతం వాటా కొనుగోలుకు ఎల్ఐసి చర్చలు జరుపుతోంది. ఆ మేరకు ఆ రెండు సంస్థలు సమానంగా తమ వాటాను తగ్గించుకోనున్నాయి. ప్రస్తుతం ఈ చర్చలు ప్రాథమిక దశలోనే ఉన్నాయని సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ ఒక కథనంలో పేర్కొంది. ఆరోగ్య బీమాలోకి ప్రవేశించాలనుకుంటున్న విషయాన్ని ఎల్ఐసి చైర్మన్ సిద్ధార్థ్ మొహంతి ఎప్పుడో బయటపెట్టారు. ఇందుకోసం ఇప్పటికే ఈ రంగంలో సేవలందిస్తున్న కంపెనీలో వాటాలు కొనుగోలు మార్గాన్ని అనుసరించనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన గ్రౌండ్ వర్క్ జరుగుతోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మణిపాల్ సిగ్నాలో వాటా కొనుగోలు అంశం తెరపైకి వచ్చింది. రూ.4వేల కోట్ల విలువ వద్ద ఎల్ఐసి రూ.1750 నుంచి రూ.2వేల కోట్లు ఇందులో పెట్టుబడి పెట్టే అవకాశముంది.




# భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 28:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. ఉదయం స్వల్ప లాభాల్లో ప్రారంభమైన సూచీలు, ఐటీ స్టాక్‌లో అమ్మకాల ఒత్తిడితో భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ అనుసరించనున్న విధానాలు, వాణిజ్య యుద్ధ భయాలు రేపుతుండగా, అమెరికా ఫెడ్ వడ్డీ రేట్ల కోటపై నెలకొన్న అనిశ్చితి మార్కెట్ పతనానికి కారణమైంది. సెన్సెక్స్ 1200 పాయింట్లకు పైగా నష్టపోగా, నిఫ్టీ మళ్లీ 24 వేల పాయింట్ల దిగువకు చేరింది. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ 2 లక్షల కోట్ల మేర క్షీణించి రూ.443 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 80281,64 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ట్రేడయిన సూచి, ఇంట్రాడేలో భారీ నష్టాల్లో జారుకుంది. ఆ తర్వాత ఏ దశలోనూ కోలుకోలేదు. ఇంట్రాడేలో 78,918.92 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 1190.34 పాయింట్ల నష్టంతో 79,043,74 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం



360.75 పాయింట్ల నష్టంతో 23,914.15 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 9 పైసలు క్షీణించి 84.49గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఒక్క ఎస్బీఐ మినహా అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, అదానీ పోర్ట్స్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 73 డాలర్ల స్థాయి షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 73 స్థాయి వద్ద కొనసాగగా, బంగారం ఔన్స్ 2645 డాలర్లవద్ద ట్రేడయింది. అమెరికాలో అక్టోబర్ నెల ఖర్చుకు సంబంధించి విడుదలైన ఫెడ్ వడ్డీ రేట్ల కోతపై ఆందోళన. మార్కెట్ అంచనాలు 0.3 శాతంగా ఉండగా, 0.4 శాతంగా నమోదు కావడంతో వడ్డీ రేట్ల కోత

# అప్పుల్లో టెలికం కంపెనీలు



**ముంబై, నవంబరు 28:** 2024 ఆర్థిక సంవత్సరంలో దేశంలోని నాలుగు ప్రధాన టెలికం ఆపరేటర్ల మొత్తం అప్పు రూ.4,09,905 కోట్లుగా ఉంది. ఈ విషయాన్ని లోక్‌సభలో సమాచార ప్రసారాల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ వెల్లడించారు. ప్రభుత్వ యాజమాన్యంలోని బిఎస్ఎన్ఎల్ అప్పు, ఇతర ఆపరేటర్లతో పోలిస్తే తక్కువని తెలుస్తోంది. మార్చి 31 నాటికి వొడాఫోన్ ఐడియా రూ.2.07 లక్షల కోట్లు, భారతీ ఎయిర్‌టెల్ రూ.1.25 లక్షల కోట్లు, జియో రూ.52,740 కోట్ల రుణాలుగా తీసుకున్నట్లు తెలిసింది. బిఎస్ఎన్ఎల్ అప్పు రూ.40,400 కోట్లు. అయితే కేంద్ర ప్రభుత్వం పలు మార్లు ప్రకటించిన పునరుద్ధరణ ప్యాకేజీతో సంస్థ లోన్ రూ.28,092 కోట్లకు తగ్గిందని పెమ్మసాని చంద్ర శేఖర్ పేర్కొన్నారు. అంతేకాకుండా రూ.89వేల కోట్లతో బిఎస్ఎన్ఎల్‌కు 4జి/5జి స్పెక్ట్రమ్ కేటాయింపునకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని మంత్రి తెలిపారు.

# రిలయన్స్ ఇన్‌ఫ్రా షేర్ల ర్యాలీ

**ముంబై, నవంబరు 28:** అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ కంపెనీ తాజాగా కంపెనీ అనుబంధ సంస్థ జెఆర్ టోల్ రోడ్ ప్రైవేట్ లిమిటెడ్ (జెఆర్‌టిఆర్) రూ.271.18 కోట్ల రుణాలను తిరిగి చెల్లించడానికి ఎస్ బ్యాంక్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు వెల్లడించింది. దీనికింద రుణాన్ని తిరిగి చెల్లించటానికి మార్గం సుగమం అయ్యింది. ఈ ఒప్పందం రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను రుణ విముక్తులను చేయనుందని వెల్లడైంది. ఎందుకంటే ఈ రుణాల వ్యవహారంలో రిలయన్స్ ఇన్‌ఫ్రా కార్పొరేట్ గ్యారెంటర్‌గా ఉంది. అలాగే ఇకపై రిలయన్స్ ఇన్‌ఫ్రా రుణానికి గ్యారెంటర్‌గా బాధ్యత వహించదు. రుణాల చెల్లింపు ప్రకటన రావటంతో బుధవారం ఇంట్రాడేలో కంపెనీ షేర్లపై బుల్స్ కన్నుపడింది. దీంతో స్టాక్‌పై బెట్టింగ్ వేసేందుకు ఇన్వెస్టర్లు ముందుకు రావటంతో స్వల్పలాభాల్లో ముగింపును చూసింది. అయితే గురువారం ఇంట్రాడేలో ఎన్ఎస్ఈలో ఒక్కో షేరు ధర రూ.274.30 వద్ద కొనసాగింది. అలాగే ప్రస్తుతం కంపెనీ తన కొత్త ప్రాజెక్టులను సైతం ప్రకటించింది. మహారాష్ట్రలోని రత్నగిరిలో పేలుడు పదార్థాలు, మందు గుండు సామగ్రి, చిన్న ఆయుధాల తయారీ కోసం అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ సదుపాయాన్ని నెలకొల్ప డానికి రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ తన ప్రణాళికను ప్రకటించింది. అనుబంధ సంస్థ రిలయన్స్ డిఫెన్స్ లిమిటెడ్ నేతృత్వంలోని ఈ ప్రాజెక్ట్ వాటాడ్ ఇండస్ట్రియల్ ఏరియాలోని 1000 ఎకరాల ధీరూభాయ్ అంబానీ డిఫెన్స్ సిటీ(డిఎడిసి)లో భాగంగా కొనసాగుతోంది. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసిక ఫలితాలను పరిశీలిస్తే, నికర అమ్మకాలు ఏడాది ప్రాతిపధికన 67 శాతం పెరిగి రూ.359.7 కోట్లుగా నమోదయ్యాయి. ఇదే క్రమంలో నికర లాభం సైతం 100 శాతానికి పైగా పెరిగి రూ.69.8 కోట్లకు చేరుకుంది. ప్రస్తుతం కంపెనీ మార్కెట్ విలువ దాదాపు రూ.10,000 కోట్లకు పైగా ఉంది. కంపెనీలో ప్రమోటర్ల వాటా 16.5 శాతం వద్ద ఉండగా, ఎఫ్ఐఐలు 8.38 శాతం, డీఐఐలు 1.40 శాతం, ప్రభుత్వం 0.02 శాతం హోల్డ్ చేస్తున్నారు. అయితే అత్యధిక వాటాను పబ్లిక్ వద్ద అత్యధికంగా 73.70 శాతం వద్ద కొనసాగుతోంది.



# హైదరాబాద్ నుంచి విస్తారా విమానాలు!

**ముంబై, నవంబరు 28:** ఎయిర్ ఇండియాలో విలీనమైనప్పటికీ, విస్తారా ఎయిర్‌వేస్‌కు చెందిన ఏ320 విమానాల సేవలు కొనసాగుతున్నాయి. వీటిని దేశంలోని ఐదు కీలకమైన మెట్రో టు మెట్రో రూట్లలో నడపనున్నట్లు ఎయిర్ ఇండియా తెలిపింది. హైదరాబాద్ నుంచి ఢిల్లీకి, ముంబైకి ఈ విమానాలు నడుస్తాయి. ఢిల్లీ-ముంబై, ఢిల్లీ-బెంగళూరు, ఢిల్లీ-హైదరాబాద్, ముంబై-బెంగళూరు, ముంబై-హైదరాబాద్ మార్గాల్లో ఏ320 విమానాల సేవలు ఉంటాయని, బిజినెస్, ప్రీమియం ఎకానమీ, ఎకానమీ క్లాస్‌లలో ప్రయాణం చేయొచ్చని ఎయిర్ ఇండియా ఒక ప్రకటనలో వివరించింది. ఈ విమాన సర్వీసులు ఏ12 కోడ్‌తో ప్రారంభమవుతాయని, టిక్కెట్ల బుకింగ్ సమయంలో గమనించాలని సూచించింది. టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఎయిర్ ఇండియాలో విస్తారా విలీన ప్రక్రియ ఈ నెల ప్రారంభంలోనే పూర్తయింది. ప్రస్తుతం ఎయిర్ ఇండియాలో 208 విమానాలు ఉన్నాయి. వీటిలో దాదాపు 67 వైడ్ బాడీ విమానాలు ఉన్నాయి.



# వాణిజ్యం

## హ్యుండాయ్, మహీంద్రా సహా 8 కంపెనీలకు ఝలక్!

**ముంబై, నవంబరు 28:** ప్రముఖ ఆటోమొబైల్ తయారీ సంస్థలు హ్యుండాయ్, మహీంద్రా అండ్ మహీంద్రా, కియా సహా 8 కంపెనీలకు కేంద్రం గట్టి షాకివ్వనున్నట్లు తెలిసింది. వీటిపై దాదాపు రూ.7,300 కోట్ల పెనాల్టీ పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఈ కంపెనీలకు చెందిన వాహనాల్లో ఉద్గారాల స్థాయి ఎక్కువగా ఉండడమే దీనికి కారణమని తెలుస్తోంది. ఈ మేరకు ఒక నివేదిక వెల్లడించింది. కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖకు చెందిన ఎనర్జీ ఎఫీషియెన్సీ విభాగం 2022-23 ఆర్థిక సంవత్సరం ఆరంభంలో కార్పొరేట్ సగటు ఇంధన సామర్థ్య నిబంధనలు కఠినతరం చేసింది. దానిప్రకారం, కార్ల కంపెనీలు తాము విక్రయించే అన్ని యూనిట్లలో 100 కిలోమీటర్లకు ఇంధన వినియోగం 4.78 లీటర్లకు మించకూడదు. అలాగే కర్బన ఉద్గారాలు కిలోమీటరుకు 113 గ్రాముల కంటే ఎక్కువ



ఉండకూడదు. అయితే ఆ ఆర్థిక సంవత్సరంలో 8 ఆటోమొబైల్ కంపెనీలు సిఎఎఫ్ఇ నిబంధనలను ఉల్లంఘించినట్లు కేంద్రం గుర్తించింది. ఆ కంపెనీల కార్లలో ఉద్గారాల స్థాయి పరిమితిని మించి ఉండడంతో వాటికి పెనాల్టీ విధించాలని భావిస్తున్నట్లు కూడా తెలిపింది. ప్రభుత్వ అంచనాల ప్రకారం, ఆ ఎనిమితి సంస్థలకు రూ.7,290.8 కోట్ల మేర జరిమానా పడే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఇందులో అత్యధికంగా హ్యుండాయ్‌కి రూ.2,837.8 కోట్లు, ఆ తర్వాత మహీంద్రాకు రూ.1,788.4 కోట్లు, కియాకు రూ.1,346.2 కోట్లు పెనాల్టీ విధించనున్నట్లు తెలిసింది. హోండా రూ.457.7 కోట్లు, రెనాల్ట్‌కు రూ.438.3 కోట్లు, స్కోడాకు రూ.2,48.3 కోట్లు, నిస్సాన్‌కు రూ.172.3 కోట్లు, ఫోర్స్ మోటార్‌కు రూ.1.8కోట్ల జరిమానా పడే అవకాశం ఉంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.